ఆంధ్రా సేవ కంపెనీ
విజయవాడ
బ్రాంచీలు
పటూరు రోడ్ — విజయవాడ-2
మెయిన్ రోడ్ • చీరాల.
ఇనుప పెట్టెలు, ఉక్కుతీరువాలు, ఆఫీసు ఫర్నిచరు, మొదలగునవి... అనేక సంవత్సరములఅనుభవంతో తయారు చేసి ఇవ్వబడును.
నేడే సంప్రదించండి!

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 23

శుక్రవారం 24-4-1964 ★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 నయాపైసలు

కె. వీరాస్వామి గారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

ప్రణాళికాసంఘవ్యవస్థలో త్వరలో పెద్దమార్పులు

కార్యనిర్వహణాధికారాలు తగ్గించి సలహాసంఘంగా మార్చివేసే ఆలోచన

కొన్ని విభాగాలు మంత్రిత్వశాఖలకు బదిలీ?

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 :

ప్రణాళికాసంఘం వ్యవస్థలో త్వరలోనే పెద్దఎత్తున మార్పులు జరుగనున్నట్లు తెలియవస్తున్నది. ఈ జరిగే మార్పులను అనుసరించి ఈ సంఘానికివున్న కార్యనిర్వహణాధికారాలు పూర్తిగా తగ్గించబడి, ఈ సంఘం సలహాలు ఇచ్చేందుకు మాత్రమే వున్నదన్న విషయం స్పష్టం కాగలదని అభిజ్ఞులు అంటున్నారు. ఈ మార్పుల వివరాలనుగూర్చి ప్రభుత్వం ఇంకా ఆలోచనలో వున్నట్లు తెలియవస్తున్నది.

కొంతకాలంగా ప్రణాళికాసంఘం వ్యవస్థనూ, దాన్ని గురించి, విధి విధానాన్ని గురించి దేశంలో తీవ్రమైన విమర్శ జరుగుతూవుంది. పెద్దలే ఈ విమర్శ చేస్తున్నారు. ఈ ప్రణాళికాసంఘంఅంటూ ఎందుకు ఏర్పడిందో, అపని ఆసంఘం చెయ్యడంమానీ, పరిపాలనా సంబంధమైన పనులను ఎక్కువగా చేస్తున్నట్లు విమర్శ జరుగుతున్నది.

అందువల్ల ఇప్పుడు ఈసంఘం వ్యవహారం విషయంలో జరిగే మార్పులవల్ల, ఈ సంఘం నిర్వహిస్తున్న పరిపాలనా సంబంధమైన పనులు అయా మంత్రిత్వశాఖలకు బదిలీ చేయబడగలవని భావించబడుతున్నది.

ఇటీవల చాలామంది ప్రణాళికాసంఘాన్ని "అదిమంత్రిమండలి" అని వర్ణించడం జరుగుతున్నది. ఇట్టి ఈసంఘంలో వేరువేరు ఏభాగాలు, వాటికి వేరువేరు సచివాలయాలు వున్నాయి. ఇందువల్ల ఫైళ్లకు సంబంధించిన పనులు చాలా తబ్బిలు అవుతున్నాయి. ఒక ఫైలు వున్నదంటే అది ఒక అంశానికు సంబంధించిన మంత్రిత్వశాఖ వద్దకు, అక్కడినుంచి తిరిగి ప్రణాళికా సంఘంవద్దకు పోవలసివస్తున్నది. ముఖ్యమైన నిర్ణయం ఏది జరగాలన్నా ఈ ద్రావిడ ప్రాణాయామం తప్పదంటేలేదు.

ఇందువల్ల పనులు ఆలస్యం అవుతున్నాయి. అవసరమైన సమస్యలు నిర్వచిడుతున్నాయి. ప్రణాళికాసంఘం చేయవలసినపని గాలికిపోయి, ఆ సంఘం శక్తి వృధాఅయిపోతున్నది.

కొంతకాలం క్రిందట శ్రీ నెహ్రూయే, ప్రణాళికాసంఘం ఇంకా ప్రభుత్వకార్యాలయం క్రింద తయారై పోయిందనీ, మామూలుగుడు పని జరుగుతూంటే పడిపోయి నిర్ణయాల సంస్థగా వుండలేకపోతున్నదని అని వున్నారు.

ఇప్పుడు ఈ సంఘం నిర్మాణంవిషయంలో తలపెట్టిన నిర్ణయాలు అమలు జరిగినప్పుడు, ప్రణాళికా సంఘంక్రింద పనిచేస్తున్న విభాగాలను కొన్నింటిని అయా మంత్రిత్వశాఖలకు బదలీచేస్తారని, అప్పుడు ప్రణాళికాసంఘం పరిమాణం తగ్గడమేగాక, అది సాంకేతికసంఘంగాను, సలహా సంఘంగాను రూపు దాల్చుతుందని భావించబడుతున్నది.

అశోక మెహతాకు కేంద్రంలో మంత్రిపదవి

ఇది ఇట్లావుండగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోక మెహతాకు కేంద్ర మంత్రి మండలిలో క్యాబినెట్ హోదాతో మంత్రిపదవి లభించవచ్చునన్న వార్తలు వస్తున్నాయి. త్వరలో ఈ నియామకం జరుగుతుందని, వారం పదిరోజుల్లో ఈ విషయమై అధికార ప్రకటన వెలువడవచ్చునని గూడా తెలియవస్తున్నది.

శ్రీ మెహతాకు కేంద్రంలో ప్రణాళికాశాఖ అప్పగించబడవచ్చునని, ఆ శాఖతో పాటు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షపదవినిగూడా ఆయనకు అప్పగించవచ్చునని వార్తలు వస్తున్నాయి. ఇటీవల ఈ నియామకం జరగవచ్చునని వదంతులు వస్తున్నాయి.

ఇండొనీషియా రాయబారి శ్రీ సుస్కా మొన్న 21.వ తేదీన ప్రధానమంత్రి శ్రీ నెహ్రూను కలుసుకున్నారు.

ప్రాథమిక విద్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 : సార్వత్రికము, ఉచితమునయిన ప్రాథమిక విద్యావ్యాప్తి విషయంలో మద్రాసు కేరళ రాష్ట్రాలు ముందంజవేస్తున్నట్లు ఇక్కడికి చేరిన అధికార నివేదికలనుబట్టి తెలుస్తున్నది.

పాఠ్యసవ్రణాళికనాటికిగాని ఉచిత ప్రాథమిక విద్యాలక్ష్యం సాధించడంకాదని అనుకుంటూవున్న సందర్భంలో కేరళలో అప్పుడే 6-11 సంవత్సరాలమధ్య వయస్సుగల పిల్లలకందరికి బాధ్యతగా ఉచిత ప్రాథమికవిద్య సమకూర్చాలనే లక్ష్యం సాధింపబడింది.

మద్రాసులో కార్యక్రమం 1960-61 లో ప్రారంభం చేయబడింది. ఇది 1965-66 నాటికి లక్ష్యసాధనచే చరితార్థం కాగలదని భావించబడుతున్నది.

ఈ ప్రణాళికాకాలంలో సంజాలు 85 శాతం పిల్లలందరినీ, సాధించవచ్చునని తెలుస్తున్నది.

ఉత్కళ రాష్ట్రంలో ఈ కార్యక్రమం పాఠ్యసవ్రణాళిక అంతానికిగాని పూర్తికాదను కుంటున్నారు.

జిల్లాపరిషత్తుల ద్వారా ప్రాంతీయ అభివృద్ధి

4-వ పంచవర్షప్రణాళికలో రు 125 కోట్లు కేటాయించదలచినట్లు డా॥ చెన్నారెడ్డి వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 23 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ప్రాంతీయాభివృద్ధికిగాను రాష్ట్రీ 4 వ పంచవర్ష ప్రణాళికలో రు 125 కోట్లు కేటాయించదలచిందని ప్రణాళికల మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి నేడిక్కడ చెప్పారు.

'ఆంధ్రపత్రిక' ప్రతినిధికిచ్చిన ఇంటర్వ్యూలో మంత్రి డా॥ చెన్నారెడ్డి ఇంకా ఇలా చెప్పారు : "ఈ కేటాయించే రు 125 కోట్ల మొత్తము వివిధ జిల్లాపరిషత్తులకు పంచబడుతుంది. జిల్లాపరిషత్తులు ప్రాంతీయ అభివృద్ధి పథకాలను రూపొందించుకొని అమలు జరుపుతాయి.

సంవాయతీ సమితి బ్లాకుల పునర్విభజన (డిలిమిటేషన్)ను ఖరారు చేసే నిమిత్తము నేడు హైదరాబాద్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రతినిధి, కేంద్ర సమాజాభివృద్ధి శాఖ ప్రతినిధి సమావేశమయ్యారు. బ్లాకుల పునర్విభజనవల్ల కేంద్రం కోరినట్లు ఏమీ కాదు.

రైలురోడ్డు పంచెన నిర్మాణము

"రాజమండ్రి జిల్లా గోదావరి రైలురోడ్డు పంచెన నిర్మాణాన్ని రైల్వే మంత్రిత్వశాఖ ఈ నెలాఖరులోగా నిర్మాణము తీసుకోవచ్చు. ఈ రైలురోడ్డు పంచెన నిర్మాణం ప్రతిపాదనను కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ అంగీకరిస్తుందని ఆశిస్తున్నాము. ఈ పంచెన నిర్మాణంలో సహా ఇతర మధ్యతరహా నీటిపారుదల పథకాలు అమలు జరిపేందుకు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ ఆలోచిస్తున్నారు."

"రాష్ట్ర పరిస్థితి పరిశీలన ప్రధాన విషయం. ఈ విషయమై 7 వర్కింగ్ గ్రూపులు నివేదిస్తున్నవి. వీటిలో కొన్ని 'వర్కింగ్ గ్రూపులు' తమ నివేదికలను సమర్పించడమైనది. మొత్తం 7 వర్కింగ్ గ్రూపుల నివేదికలు అందినతరువాత ఈ పంచవర్ష ప్రణాళికకు తుదిరూపు నివ్వబడుతుంది. ఇంగేషన్‌కుగాను రు 9 కోటులు కేటాయించాలనుకున్నప్పటికీ ఏ ఆయకట్టు కేంద్రదయోక్క పెట్టుబడి ఆధారంగా వుంటుంది. నాగార్జున సాగర్ ప్రాజెక్టు కేంద్రదయోక్క పెట్టుబడి ఆధారంగా వుంటుంది. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు కేంద్రదయ తీసుకుంటే, వివిధ సాంకేతిక సహకార కార్యక్రమాలకుగాను రు 70 కోట్లమొత్తాన్ని మళ్లించడము రాష్ట్రప్రభుత్వానికి సాధ్యమవుతుంది."

సమితి బ్లాకుల పునర్విభజనపై నిన్న హైదరాబాద్‌లో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధుల సమావేశం జరిగింది. ఆ సమావేశంలో డా॥ చెన్నారెడ్డి పాల్గొన్నారు. నేడిక్కడికి వచ్చారు. నిన్నటి సమావేశంలో శ్రీ ఎస్. కె. డే. తదితరులతో సంప్రతింపులు సామరస్య పూర్వకంగా జరిగినందుకు డా॥ చెన్నారెడ్డి తమహర్షాన్ని వెల్లడించారు.

చిన్నపొదుపు మొత్తాల సేకరణ

1963-64 వసూళ్ల వివరాలు

నాగపూర్, ఏప్రిల్ 23: చిన్న పొదుపు మొత్తాల ఉద్యమం ద్వారా 1963-64 లో 126.27 కోట్ల వసూళ్లైనట్లు ఆ పొదుపు మొత్తాల కమిషనర్ శ్రీ ఎస్. వి. నాయుడు నేడు ఇక్కడ విడుదల చేశారు.

నేడు శ్రీ నాయుడు ఏప్రిల్ నివేదికలో మాట్లాడుతూ ఇంకా ఇట్లా చెప్పారు:

"నేడు రు. 75.94 కోట్లు మాత్రమే ఇట్లా వసూళ్లైంది. 1960-61 లో 105.32 కోట్లు వసూళ్లైంది. 1963-64 లో అదనపు చెప్పబడిన విషయం ఒకటి వుంది. పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకులో పొదుపు చేయబడుతున్న మొత్తం రు. 39.28 కోట్లు చేరింది.

"1964 మార్చి నాటికి పొదుపు క్రింద చేరిన మొత్తం రు 732 కోట్లుగా వుంది. ఇందులో రు. 510 కోట్లు పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకులో చేరిన మొత్తాలు.

'మార్కెటింగ్ రెక్కల ప్రచారం భారత ప్రభుత్వం ప్రచార బృందపు పుస్తకమొత్తం రు. 6808 కోట్లుగా వుంది. ఇందులో పోస్టాఫీసు మొత్తం ఇందులో అయిన అప్పు 1269 కోట్లు అంటే 18.2 శాతం.

ఫ్రెంచి సైనిక విమానానికి ప్రమాదం

18 మంది మరణం

బాంకాక్, ఏప్రిల్ 23. ఫ్రెంచి సైనిక విమానం బాంకాక్ లో అదేపేరు ప్రమాదం సంభవించి మరణించినట్లు ఇందులో ప్రయాణం చేస్తున్నవారిలో 18 మంది మరణించారు. మరో 19 మంది క్షతగాత్రులైనారు.

స్వర్ణకారుల బిడ్డలకు ఉచితంగా కాలేజీవిద్య

సాంకేతిక కళాశాలల్లో 3% స్థానాలు కేటాయింపు : పరిశ్రమలమంత్రి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 23 : స్వర్ణకారుల బిడ్డలకు కళాశాల స్థాయివరకు ఉచితముగా విద్య ఇవ్వాలని, సాంకేతిక కళాశాలలో 3% స్థానాలు రిజర్వుచేయాలని ప్రభుత్వము నిశ్చయించినట్లు నిన్న సాయంత్రం కేంద్ర సహకార యూనియన్ హాల్లో నిర్వాసులైన స్వర్ణకారులకు అప్పు మొత్తాలను అందజేస్తూ పరిశ్రమల మంత్రి డాక్టర్ యం. యస్. లక్ష్మీనరసయ్య చెప్పారు.

హైదరాబాద్ నగరములోని 36 మంది స్వర్ణకారులకు ఒక్కొక్కరికి రు 1000 లు చొప్పున పంపిణీచేశారు.

భారత ప్రభుత్వమువారు 40 లక్షలు ఇచ్చి వున్నారని మరో 60 లక్షలు స్వర్ణకారులకు సహాయం సమకూర్చుటకు ఇవ్వవచ్చని పరిశ్రమల మంత్రి తెలియజేశారు. జిల్లాల్లోని స్వర్ణకారులకు అప్పులు ఇచ్చి జిల్లాకు 50 చొప్పున కుట్టు యంత్రాలను ఇచ్చి సహాయం చేస్తున్నట్లు చెప్పారు. ఋణ మొత్తాలను సద్వినియోగము చేయవలసిందిగా స్వర్ణకారులను కోరారు.

స్వర్ణకారుల సహాయం కోసము ఉద్దేశించిన పథకాల అమలులో తను సంపూర్ణ సహకారం వుండగలదని పరిశ్రమల డైరెక్టరు శ్రీ బి. ప్రతాపరెడ్డి హామీ ఇచ్చారు. రాష్ట్ర స్వర్ణనియంత్రణ ఉద్యోగి శ్రీ దన్నగిరి బుగేష్ కూడా మాట్లాడారు.

ప్రారంభంలో బంగారము, వెండి వనివారల సంఘం అధ్యక్షుడు శ్రీ వై. ఎస్. రావు స్వాగతము చెప్పారు. కార్యదర్శి శ్రీ తుల్జారాం వందన సమర్పణ చేశారు.

విమాన నిర్మాణ కర్మాగారాలు

సమీకరణకు కేంద్రం నిర్ణయం

కాన్పూర్, ఏప్రిల్ 22: దేశంలో వస్తుతంవున్న అన్ని విమాన నిర్మాణ కర్మాగారాలను కలిపి ఒక్క సంస్థగా రూపొందించడానికి సూత్రతః నిర్ణయం జరిగినట్లు కేంద్రరక్షణ ఉత్పత్తి మంత్రి శ్రీ రఘురామయ్య నేడు ప్రకటించారు.

ఈ నిర్ణయం ప్రకారం హిందూస్తాన్ విమాన నిర్మాణ కర్మాగారం, విమానాల నిర్మాణపు డిపో, ఏరో నాటిక్ ఇండియా లిమిటెడ్ కలిసి వేయబడి, ఒకే కార్పొరేషన్‌గా రూపొందించ బడతాయి.

ఇది ఇట్లా జరగడంవల్ల కార్మికులకు, దేశానికి గూడా లాభం చేకూరుతుందని శ్రీ రఘురామయ్య అన్నారు.

కాశ్మీర్ చేరికపై పునరాలోచన

దేశంఆస్తిత్వానికేఅపాయకరం

పాకిస్తాన్‌తో కాన్ఫెడరేషన్, సమష్టిరక్షణ 'ఉచ్చుల'వంటివని కృష్ణమీనన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:

భారత్‌లో కాశ్మీర్ చేరిన గురించి తిరుగదోడితే దేశం అస్తిత్వానికే అపాయం కలుగుతుందని శ్రీ వి. కె. కృష్ణ మీనన్ హెచ్చరించారు.

పాకిస్తాన్ భారత్‌ల మధ్య కాన్ఫెడరేషన్, లేదా సమష్టి రక్షణ ఏర్పాటు అనేది ఒక ఉచ్చువంటిదనీ, అందులో మనం చిక్కుకోరాదనీ కూడా ఆయన అన్నారు.

ఇక్కడ జరిగిన ఒక పెద్ద బహిరంగసభలో ఉపన్యసిస్తూ శ్రీ కృష్ణమీనన్ ఇంకా ఇట్లా అన్నారు: కాశ్మీర్ తనకు చెందాలనే పాకిస్తాన్ వాదానికి ఆధారం లేదు. ఆ విధంగా అయితే దేశంలోని 6 కోట్ల ముస్లిములకు పరిష్కారమే నిర్వసిపాదం అవుతుంది. అటువంటిదానికి మనం ఎన్నటికీ సమ్మతించజాలం. కాశ్మీర్ న్యాయతః, రాజ్యాంగరీత్యా భారత్‌లో చేరిపోయింది. ఈ చేరిక అనేది ఏకపక్షపు మార్పుకే. విడిపోవటానికి మన రాజ్యాంగం ఒప్పదు. ఒకరాష్ట్రం ఒకసారి సమాఖ్యలో భాగంఅయితే ఇక అది బయటికి పోవటానికి వీలులేదు.

షేక్‌అబ్దుల్లా భారతదేశ పౌరుడు. భారతీయుడుగా ఆయన భారత రాజ్యాంగానికి బద్ధుడు అని పాటించాలి. ఆయన భారతీయుడు కాకపోతే దాని పర్యవసానాలు వేరేవుంటాయి.

కాశ్మీర్ చేరికను తిరగదోడే అభిప్రాయాన్ని భారతదేశం తన యూనిట్టులో ప్రతిఘటించుతుంది. సెర్వాన్ రిపబ్లిక్కు పెడరేషన్ నుంచి విడిపోవడానికి అమెరికా చేసినపని అదే. తన సమైక్యతనూ, సార్వభౌమత్వాన్ని నిలుపుకోగోరే ఏప్రభుత్వమైనా చేయదగునని అదే.

స్వయంనిర్ణయం అనేది 'స్వయాభి'కోసం. 'స్వయం'లో భాగానికికాదు. దేశాలకోసం కాని నాటిలో అంతర్భాగాలకు వర్తించదు. కేరళ రాష్ట్రంగానీ, పంజాబుగానీ భారత సమాఖ్య నుంచి వెడరిపోదలచినా దేశం నిరోధిస్తుంది.

దేశంలో ఒకభాగం విడిపోవటం అనేది ఒక వ్యక్తిగానీ, కొందరు వ్యక్తులుగానీ నిర్ణయించేదికాదు. దేశంలో ఏ వ్యక్తిగానీ ఇచ్చి చేసిపుక్కు పార్లమెంటుకుకూడా లేదు.

ఇప్పుడుమనముందుఉన్నసమస్యకాశ్మీర్‌కాదు. మనదేశపు ఐక్యత, సమగ్రత, స్వాతంత్ర్యం కనుక కొన్ని ఉపన్యాసాలు, లేదా మరికొన్ని ప్రసంగాలవల్ల పరిస్థితి మారిపోదు.

జరగనంలేని పాకిస్తాన్ తాను ఆక్రమించిన కాశ్మీర్‌నుంచి నిష్క్రమించటమే. పాకిస్తాన్ మనతో సమాధానానికి రాకుండా, ఎప్పుడూ పిడికిలిముసి బెదిరిస్తూ వుండటానికి కారణం దానికి పాశ్చాత్య దేశాల స్నేహక, నైతికమద్దతు ఉండటమే.

ఆ దేశమూ మనదేశమూ కాన్ఫెడరేషన్‌గా ఏర్పడాలనీ, రెండింటికీ సమష్టిరక్షణ ఏర్పాటు వుండాలనీ అనేది ఒక ఉచ్చులాంటిది. అందులో మనం చిక్కుకోరాదు, మనం ప్రశాస్త్రమికం. పాకిస్తాన్లో వున్నది స్వైచ్ఛిక నియంత్రృత్వం.

కాన్ఫెడరేషన్ గురించి మాట్లాడే పెద్దపుంగవులు, రాజకీయనాయకులు నివేదికలో మనం హాస్యాస్పదకరం వుండాలి. కాన్ఫెడరేషన్ అనేది భ్రమయేగాక చాలా ప్రమాదభరితమైనది.

మున్సిపల్ కౌన్సిల్‌కు విచిత్రపు ఎన్నిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: 1948 లో పాకిస్తాన్‌నుంచే తాత్కాలికపు వర్మిట్‌పై భారతదేశం చేరుకుని, అజ్మీర్‌లో వుండిపోయిన ఒకవ్యక్తి అజ్మీర్ మునిసిపాలిటీకి సభ్యుడుగా ఎన్నికఅయిన ఉదంతం నేడు లోక్‌సభలో ప్రస్తావనకు వచ్చింది.

ఆ వ్యక్తిపేరు శ్రీగులాం హుస్సేన్‌ఖురేషీ. అతనిపేరు ఓటర్ల జాబితాలో చేరింది. ఆ ప్రాతిపదికనే ఈ ఎన్నిక జరిగింది.

నేడు లోక్‌సభలో శ్రీ పి. ఎన్. బరువాలీ ఈ విషయమై ప్రశ్నించారు. దేశీయాంగ శాఖ ఉపమంత్రి శ్రీ పాథీ ఇది అట్లా జరిగిన మాట నిజమేనని ధృవపరిచారు.

అతని ఎన్నిక పై ఎన్నికల దరఖాస్తు చేయబడింది. భారతపౌరుడు కానివాని ఎన్నిక చెల్లదని ఈ దరఖాస్తులో పేర్కొనబడింది. ఈ దరఖాస్తు ఇప్పుడు అజ్మీర్ జిల్లా జడ్జీ కోర్టులో విచారణలోవుంది.

ఈ దరఖాస్తు సరియు దాఖలుచేయబడింది.

పట్టభద్రుల గైర్‌హాజర్

యుడేశ్వర్, ఏప్రిల్ 23 : ఒరిస్సా సాంకేతిక, వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిష్ఠ స్థాపకోత్సవానికి నిన్న వెటర్నరీ పట్టభద్రులు గైర్‌హాజరయ్యారు. కేంద్ర ఆహారశాఖ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ స్థానికోపన్యాసమిచ్చారు. (స్వ వి)

ప్రపంచంలో శాంతి నెలకొనే శుభఘడియ

ఆసన్నమవుతున్నదని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ జోస్యం

న్యూయార్క్, ఏప్రిల్ 22: ప్రపంచంలో శాంతినెలకొనటం సాధ్యమనేకాక, ఆ శుభఘడియ సమీపిస్తున్నదని కూడా తాము ఘంటాపథంగా చెప్పగలరని అధ్యక్షుడుజాన్సన్ అన్నారు.

'అవగాహనద్వారా శాంతిసాధన' ధ్యేయంగా ఇక్కడ ఏర్పాటు చేయబడిన ప్రపంచ సంతను ప్రారంభిస్తూ శ్రీ జాన్సన్ ఇంకా ఇట్లా అన్నారు: ఈ ధ్యేయాన్ని చేరుకోవటం సాధ్యమే. మానవులు విజ్ఞానశాస్త్రంపై విజయం సాధించినట్లే సంఘర్షణపై కూడా విజయాన్ని సాధించేందుకు తమ వివేకాన్ని, కౌశలాన్ని వినియోగించకపోతే ఈనాడు మనం పెట్టుకొన్న ఆశలన్నీ అడియాసలవుతాయి. నేను చెప్పినట్లు జరిగితే మళ్ళీ ఇటువంటి సంత జరిగేనాటికి అమెరికా ఈనాటితో పోలిక లేనంతగా మారిపోగలదు. 1939 నాటికీ, ఈనాటికీ అమెరికాలో ఎంత మార్పు కనిపిస్తుందో అంత మార్పువస్తుంది. దేశంలో 'నిరుపేద'అనేవారు వుండరు. శరీర వర్ణంగాని, విశ్వాసాలుగాని, మతంగానీ, వంశంగానీ వ్యక్తి ఆభ్యున్నతికి ఆటంకం కాజాలవు.

నేడుకలతో వైభవంగా జరిగిన ఈ ప్రారంభోత్సవంలో సంతలో పాల్గొనే పరదేశాల ప్రతినిధిగా శ్రీమతి ఇందిరాగాంధి కూడా ప్రసంగించారు. ఆధునిక ప్రపంచంలో వివిధ దేశాలూ, వాటి ఆర్థికవ్యవస్థలూ పరస్పరాశ్రితాలై వుంటున్నవన్న సంగతిని ఆమె వక్కాణించారు. ఈ 'వ్యోమయానయుగపు' సమస్యలను సంబాళించుకొనటానికి మానవులలో నూతన భావాలు రేకెత్తాలన్నారు.

ఈ సంతలో ప్రదర్శించబడుతున్న సంపద, విజ్ఞానం, యాంత్రిక సౌలభ్యాలు ఇవన్నీ కూడా మానవాళికపు దారిద్ర్యాన్ని బాపలేకపోతే నిష్ప్రయోజనాలని, వివిధ దేశాల మధ్య పరస్పర అవగాహన, సహకారం, గౌరవాల వల్లనే దారిద్ర్య నిర్మూలన జరగగలదనీ కూడా ఆమె అన్నారు.

సంత జరుగుతున్న ఆవరణలోపలా వెలుపలా కూడా, ప్రారంభోత్సవ సమయంలో నీగ్రోల పౌరస్వత్వాలలో సమానత్వం కోరుతూ ప్రదర్శనలు జరిపారు. ఒక వందా పైచిలుకు మంది అరెస్టుచేయబడినారు.

మునిసిపల్ కౌన్సిల్‌కు విచిత్రపు ఎన్నిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: 1948 లో పాకిస్తాన్‌నుంచే తాత్కాలికపు వర్మిట్‌పై భారతదేశం చేరుకుని, అజ్మీర్‌లో వుండిపోయిన ఒకవ్యక్తి అజ్మీర్ మునిసిపాలిటీకి సభ్యుడుగా ఎన్నికఅయిన ఉదంతం నేడు లోక్‌సభలో ప్రస్తావనకు వచ్చింది.

ఆ వ్యక్తిపేరు శ్రీగులాం హుస్సేన్‌ఖురేషీ. అతనిపేరు ఓటర్ల జాబితాలో చేరింది. ఆ ప్రాతిపదికనే ఈ ఎన్నిక జరిగింది.

నేడు లోక్‌సభలో శ్రీ పి. ఎన్. బరువాలీ ఈ విషయమై ప్రశ్నించారు. దేశీయాంగ శాఖ ఉపమంత్రి శ్రీ పాథీ ఇది అట్లా జరిగిన మాట నిజమేనని ధృవపరిచారు.

అతని ఎన్నిక పై ఎన్నికల దరఖాస్తు చేయబడింది. భారతపౌరుడు కానివాని ఎన్నిక చెల్లదని ఈ దరఖాస్తులో పేర్కొనబడింది. ఈ దరఖాస్తు ఇప్పుడు అజ్మీర్ జిల్లా జడ్జీ కోర్టులో విచారణలోవుంది.

ఈ దరఖాస్తు సరియు దాఖలుచేయబడింది.

చేనేతవారికి ప్రత్యేక బ్యాంకు

భారతప్రభుత్వ పరిశీలనా బృందానికి సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 23 : చేనేత సంఘాలకు ప్రత్యేకంగా ఆర్థిక సహాయం సమకూర్చే నిమిత్తము ఒక కేంద్ర సహకార బ్యాంకును ఏర్పాటు అవసరమని నిన్న ఆంధ్ర చేనేత ప్రతినిధులుచే ముగ్గాలకు సంబంధించిన కార్యాచరణ బృందముతో చర్చలలో గట్టిగా చెప్పారు.

కేంద్ర ప్రభుత్వము నియమించిన ఈ బృందానికి పరిశ్రమలశాఖ జాయింటు కార్యదర్శి శ్రీ వెంకటేశ్వరన్ నాయకుడుగా వున్నారు.

చేనేతవారి తరఫున శ్రీయుతులు ప్రగడ కోటయ్య, బి. వీరభద్రరావు ఆర్. జగన్నాథరావు, డి. రమాకాంతరావు, విఠల్ పవార్, అక్కల కోటయ్యగారలు 'లేక్ వ్యూ' అతిథి గృహములో జరిగిన చర్చలలో పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో చేనేతకు తృతీయ ప్రణాళికలో కేటాయించిన మొత్తము సూర్తిగా వినియోగముకాలేదని చేనేత ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. వాటాలు తీసుకొనుట ద్వారా ప్రాథమిక నేత సహకార సంఘాలను పటిష్టము చేయాలని, విరాళాలు ఇచ్చి వస్త్రాలను భర్తీచేసి స్వతంత్రముగాను, బలీయమైనవిగావున్న సంఘాలను పురస్కరించాలని, గృహ నిర్మాణ సంఘాలకు ఇచ్చిన ఋణాలపై వడ్డీని నలిపివేయాలని, ఆపెక్స్ సంఘాలు, నూలు మిల్లులు లలో ప్రభుత్వ సహాయం ఎక్కువచేయాలని, నూలుధరలను చేనుగ్గాలు వాడేనూలు రంగులు రసాయనాలు అర్టుసిల్కులపై ఎక్సయిజు సుంకాన్ని తగ్గించాలని సూచించారు.

చేనేతవారి విన్నపమును పురస్కరించుకొని శ్రీ ప్రగడ కోటయ్యను సభ్యుడుగా చేర్చుకొనుటకు కార్యాచరణ బృందము నాయకుడు అంగీకరించినట్లు తెలుస్తున్నది.

తృతీయ ప్రణాళికలో చేనేతకు రు 5.4 కోట్లు కేటాయించగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఇంతవరకు రు 197 లక్షలు మాత్రము ఖర్చుచేసింది. చేనేతకు ఉద్దేశించిన మొత్తాలుఇతర పథకాలకు మళ్లించబడుతున్నాయని చేనేతప్రతినిధులు ఫిర్యాదు చేశారు. చేనేతకుచేసే కేటాయింపులు ఖర్చు, ఇతరగ్రామ పరిశ్రమలమధ్యనే చేయబడగునని అనేది. తన సమైక్యతనూ, సార్వభౌమత్వాన్ని నిలుపుకోగోరే ఏప్రభుత్వమైనా చేయదగునని అదే.

స్వయంనిర్ణయం అనేది 'స్వయాభి'కోసం. 'స్వయం'లో భాగానికికాదు. దేశాలకోసం కాని నాటిలో అంతర్భాగాలకు వర్తించదు. కేరళ రాష్ట్రంగానీ, పంజాబుగానీ భారత సమాఖ్య నుంచి వెడరిపోదలచినా దేశం నిరోధిస్తుంది.

దేశంలో ఒకభాగం విడిపోవటం అనేది ఒక వ్యక్తిగానీ, కొందరు వ్యక్తులుగానీ నిర్ణయించేదికాదు. దేశంలో ఏ వ్యక్తిగానీ ఇచ్చి చేసిపుక్కు పార్లమెంటుకుకూడా లేదు.

ఇప్పుడుమనముందుఉన్నసమస్యకాశ్మీర్‌కాదు. మనదేశపు ఐక్యత, సమగ్రత, స్వాతంత్ర్యం కనుక కొన్ని ఉపన్యాసాలు, లేదా మరికొన్ని

లావోస్ తిరుగుబాటుపై రాజువద్దనఖండన

సయింతియేన్, ఏప్రిల్ 23 :

దక్షిణపక్షపు సేనానులు తిరుగుబాటుద్వారా గతవారం అధికారాన్ని హస్తగతం చేసుకోవటం రాజ్యాంగ విరుద్ధమని లావోస్ రాజు సనాంగ్ వద్దన ప్రకటించినట్లు తెలిసింది.

సువన్న ఫౌమా రాకుమారుని అధ్వర్యాన్నిగల జాతీయ సంకీర్ణ ప్రభుత్వాన్నే తాము సమర్థిస్తున్నామనికూడా రాజు అన్నట్లు దౌత్యవర్గాలవారు చెప్పారు.

భర్తను రక్షించేందుకు భార్య తెగింపు

సిమ్లా, ఏప్రిల్ 23:

హిమాచల ప్రదేశ్‌లో సిర్మూర్ జిల్లాలోని పున్నార్ గ్రామ వాస్తవ్యురాలైన ఒక హరిజన స్త్రీ, కొడవలితో చిరుతపులిని ఎదుర్కొని దానిని హతమార్చిన ఉదంతం నేడు ఇక్కడికి వచ్చిచేరింది.

ఈ చిరుతపులి గొడ్డసావిళ్లో ప్రవేశించి దూడను వేసుకుపోతున్నదట. అప్పుడు ఆ స్త్రీ భర్త ఆ దూడను ఆ మృగం వాత నుండి రక్షిద్దామని యత్నించాడట. కాని ఆ చిరుత అప్పుడు అతని మీద పడింది. అతను సహాయంకోసం అరిచాడు. అప్పుడు అతని భార్య వచ్చింది. కొడవలితో చిరుతపులిని ఎదుర్కొని దానిని హతమార్చింది. భర్తను రక్షించుకున్నది.

ఆమెకు, ఆమె భర్తకుగూడా ఈ పోరాటంలో గాయాలైనాయి. ఇద్దరిని ఆస్పత్రిలో చేర్చారు. ఇద్దరు కోలుకుంటున్నారు.

ఈ సంఘటన మొన్న (ఏప్రిల్ 21 న) జరిగింది.

ముఖ్యమంత్రి 'బక్రీద్' సందేశం

హైదరాబాద్, ఏప్రిల్ 23 : 'బక్రీద్' పండుగ సందర్భమున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఈ క్రింది సందేశమిచ్చినారు:

"మనదేశములో పండుగలు ఏదో ఒక మతానికో, ఒక మతానికే పరిమితమై వుండక అందరునూ ఆచరిస్తుంటారు. వాటి అంతరార్థము ఒక కులానికి, మతానికి చెందివుండనపోవడమే దీనికి హేతువు. ఈ సంప్రదాయం ఆంధ్రప్రదేశ్‌లో అనాదిగా వుంటున్నది. తరతరాలనుండి శ్రద్ధగా పాటించబడుతున్నది. జాతీయ స్రాముఖ్యత కలిగిన పర్వాలటివానికల లౌకికభావము, జాతీయ సమైక్యత బలపడగలదు.

ఇదే విధంగా ముస్లిం సోదరులు 'బక్రీద్' పండుగ జరుపుకుంటున్నారు. త్యాగమునకు, సద్భావమునకు చిహ్నము 'బక్రీద్'. ఈ సందర్భమున వారికి శుభాకాంక్షలు అందజేస్తున్నాను.

* వర్గప్రకటనలు *

కావలెను

ఈ క్రింది ఊళ్ళలోఆంధ్రపత్రిక,ఆంధ్ర పవిత్ర వారపత్రిక, బాలరుచులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకొరకు మన్నాన్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
ఎంపంచో	నెల్లూరుపట్టణం
అరుగొండ	చిత్తూరు

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

ప్రకటన

ఆత్మకూరు (నెల్లూరుజిల్లా) లో ఆంధ్రపత్రిక, పవిత్ర వారపత్రిక, బాలరుచులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకొనుటకు శ్రీ ఎ. రామయ్య స్థానే శ్రీ పి. పానకయ్య 24-4-64 నుండి మా మన్నాన్ వెండరుగా నియమించబడినారు.

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

ట్రాన్‌సిస్టర్ రు.68/- మాత్రమే. అన్నియు జపాన్‌లో తయారైన ట్రాన్సిస్టర్లు. నదు న్నా సంగీతంనినండి. ఇదొక రేడియోవాలె ధ్వనించగలదు. ఉచితవస్తాలకొరకు వ్రాయండి: Post Box 1222 (A. M.) Delhi-6.

ది యెమ్మిగనూరు స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్,

రిజిస్టర్డు ఆఫీసు: నెం. 326/1, యెమ్మిగనూరు (పోస్టు) కర్నూలుజిల్లా. 1956, కంపెనీల చట్టముయొక్క సెక్షను 412(2) క్రింద వాటాదారులకు నోటీసు

ఇందుమూలముగా కంపెనీ మెంబర్లందరికి నోటీసు యివ్వడమేమనగా, 1956 కంపెనీల చట్టము, సెక్షను 268 క్రింద, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషను లిమిటెడ్; ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవెలప్‌మెంటు కార్పొరేషను లిమిటెడ్, హైదరాబాదులచే నాన్-రోషనల్ డైరక్టర్ల నియామకమునకు కంపెనీ ఆర్టికల్ ఆసోసియేషన్ నవరణకు కేంద్ర ప్రభుత్వము బన్నాలకు దరఖాస్తును చేయబడినన్నది.

బై ఆర్డర్ ఆఫ్ ది బోర్డు,
ఫర్ ది ఎమ్మిగనూరుస్పిన్నింగ్‌మిల్స్ లి॥
సర్ ప్రా ఎం. జి. ఏజెన్సీస్,
సం. ఎం. రామన్న,
మేనేజింగ్ పార్ట్నర్, మేనేజింగ్ ఏజెంట్స్,
ఎమ్మిగనూరు, 20-4-1964.

అమ్మకము

18 జి సెమి హార్డు అల్యూమినియంషీట్లను మాలో సంప్రదించండి. అరవింద్ ఇంజనీరింగు కార్పొరేషను, 69, సెంబురాయ్ ఎవ, మద్రాసు-1, ఫోను: 22969.

ఇంజనీరింగు విద్య

వెలు 120 రూ॥ నుండి 220 రూ. వరకుగల టెలిఫోను ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, సిగ్నలర్లుగను, అసిస్టెంటుస్టేషనుమాస్టర్లుగను, P.U.C. S.S.L.C; H.S.C: and Matric Pass or failed (boys&girls) శిక్షణ పొందుటకు కావలెను. 50 N.P.,లు M.O పంపిన ప్రాస్పెక్టస్ పంపబడును. Principal. B. T. & T. T. College, 6/17 Line, Brodipet, Guntur-2.

టెండరు నోటీసు

పంచాయతీ సమితి కార్యాలయం, రుద్రవరం

ఆళ్ళగడ్డ తాలూకా, కర్నూలు జిల్లా

పేటవేసిన టెండర్లు యీ దిగువ పేర్కొనబడిన వనికి 6-5-1964 లేదీన సాయింత్రం 4 గంటలవరకు రుద్రవరం పంచాయతీ సమితి కార్యాలయంలో బ్లాక్ డెవెలప్‌మెంట్ ఆఫీసర్‌గారిచే తీసికొనబడి, ఆ రోజునే 5 గంటలకు తెరువబడును.

వని పేరు: 1. రుద్రవరం నుంచి కర్నూల్ కడపరోడ్డును కలియు రోడ్డులో యెర్రగుడి దిన్నెదగ్గర బక్కిలేరుకు కాజ్ వే (Cause Way) కట్టుట

ధరావతు: రూ. 1650/-.

టెండరు ఖరీదు: రూ. 10-20 న.పై

పనిపూర్తి చేయుకాలపరిమితి 31-3-65

కంట్రాక్టు విధానము: LS (రేటెడ్)

టెండర్‌షెడ్యూల్ ఫారములు తి 1-5-64 వ తేదీ నుండి 5-5-1964 వరకు ఆఫీస్ పనిచేయుకాలములో రుద్రవరం పంచాయతీ సమితి కార్యాలయములో పొందవచ్చును. టెండరుతోపాటు ధరావతు సొమ్మును "రుద్రవరం పంచాయతీ సమితి నిధికి" ఆళ్ళగడ్డ నేషనలైజ్‌డ్ బ్యాంకులో కట్టి సదరు చలానాను జతపరచి పంపవలెను:

టెండర్‌దార్లు రుద్రవరం పంచాయతీ సమితిలో రిజిస్టర్డు కంట్రాక్టర్‌గా చేరి టెండర్ పెట్టవలెను.

ఇన్‌కంటాక్సు, మరియు సేల్సుటాక్సు బాకీ లేనట్లు సర్టిఫికేట్ టెండర్‌తోపాటు జత పరచవలెను.

మిగతా విషయములు అన్నియు పంచాయతీ సమితి రుద్రవరం కార్యాలయములో విచారించవచ్చును. (సం) యం. శివయ్య,
బ్లాక్ డెవెలప్‌మెంట్ ఆఫీసర్, రుద్రవరం.

క్రీడారంగం

రైల్వే క్రీడాకారులకు బోర్డుచే సన్మానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: భారత రైల్వేలలో పనిచేస్తూ క్రీడారంగంలో గణనీయమైన కృషి సల్పిన 133 మంది క్రీడాకారులను, క్రీడాకారులను మే నాల్గవతేదీన సత్కరించేందుకు రైల్వే స్పోర్ట్స్‌లు సెంట్రోలుబోర్డు నిర్ణయించింది.

వారికి సర్టిఫికేట్లు, బ్యాడ్జీలు బహూకరిస్తారు:

క్రీడించారు జాతీయ పోటీలలో నాణ్యత గడించినవారు:

నార్థర్న్: శ్రీ పి. దేవుడు, ఎడ్వర్డ్ సెక్రిటియా (సెంట్రల్), పి. రామ్‌భిక్షర్, రవిమణి (దక్షిణ రైల్వే), ఎస్. ఫెర్రా వో (పశ్చిమ రైల్వే), టి.ఆర్. జోషి (ఉత్తర రైల్వే.)

టేబుల్ టెన్నిస్: పి. పి. హాల్డాంకర్ (పశ్చిమ రైల్వే), టి. బి. తిరుమలై స్వామి (దక్షిణ రైల్వే.).

కుస్తీ: బి. ఖిం బర్ లాల్ (డి. ఎల్. దబ్బు య్.)

ముష్టి యుద్ధం: బుడ్డి డి స్వేజ (సెంట్రల్), ఎస్. మెక్ మార్కిస్ (ఆగ్నేయ రైల్వే).

వటర్ బాడ్మింటన్: సురేష్ గాయెల్ (జాసెల్ లోకో మోటివ్ వర్క్‌షాప్.)

ఈత: సంధ చంద్ర, ఎస్. కర్మార్కర్ (తూర్పు రైల్వే.)

భారత్, దక్షిణ వియత్‌నామ్ పోటీ 'డ్రా'

యువజన ఫుట్‌బాల్

సైగాన్, ఏప్రిల్ 22: నేడిక్కడ ఆసియా యువజన ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో భారత్-దక్షిణ వియత్‌నామ్ మ్యాచి "డ్రా" అయినది.

ఎటూ ఒక్కగోలాలేదు.

మనిలాలో భారత డేవిస్‌కప్ జట్టు

మిశ్రాకు స్థానం

మనిలా, ఏప్రిల్ 22: ఫిలిప్పీన్స్‌తో తూర్పు మండలం ఫైనలులోపోటీచేసే నిమిత్తం భారత డేవిస్‌కప్‌జట్టు సైగాన్‌నుంచి నిన్న నిక్కడకు వచ్చింది.

ఈ జట్టులో శ్రీయుతులు ప్రేమ్‌జిత్ లాల్, జయదీప్ ముఖర్జీ, ఎస్. పి. మిశ్రాలు (హైదరాబాద్) కలరు.

నిరుడు తూర్పుమండలం ఫైనలులో భారత్ జపాన్‌ను ఓడించింది. అప్పటి భారత జట్టులో ఆర్. కృష్ణన్ కలరు.

రాజధానిలో బాలికలకు వాలీబాల్‌లో శిక్షణ

హైదరాబాద్, ఏప్రిల్ 22: ఫతేమైదానం స్టేడియమ్‌లో మే 27 వ తేదీనుంచి 30 వ తేదీ వరకు జరిగే జాతీయ వాలీబాల్ దక్షిణమండలం ఛాంపియన్‌షిప్ పోటీలకు బాలికల టీమును ఎన్నుకొనే సందర్భంలో హైదరాబాద్ సెంట్రల్ వాలీబాల్ అసోసియేషన్‌వారు శిక్షణ కేంద్రం నిర్వహించబోతున్నారు.

శిక్షణ పొందగోరువారు శ్రీ ఎల్. వెంకట్రామరెడ్డి, 3-5-760 నారాయణ గూడ హైదరాబాద్ అన్న చిరునామాకు ఉత్తరప్రత్యుత్తరాలు జరుపవచ్చు.

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: స్టీల్‌స్ట్రీట్ హౌస్, 4 వ అంతస్తు, దిస్‌షావాచార్డ్, బాంబే-1.
మద్రాసు/పోర్టుబ్లయర్

m. v. 'అండమాన్'

పై నౌక పోర్టు బ్లయర్‌కు 26-4-64 తేదీన బయలుదేరును. నౌక ఎక్కు నిమిత్తము వెస్టు క్వే నం. 1 నందు ఉ॥ 9 గం॥లకు ప్రారంభమగును. ఉ॥ 11 గంటలకు నౌక వేసి వదలును. ఇతర వివరాలకు వ్రాయండి:

ఏజెంట్లు:
కే.పి.పి. షేక్ మహమ్మద్ రౌథర్ & కో
41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.
ఫోన్:22761 తంతి:'SHIPINDIA'

ఓడియన్-(ఏర్‌కండిషన్డ్)మద్రాస్
రోజు మ॥3-30;సా॥6-30; రా॥9-30
(అందరికి మాదిరిగా)



పశ్చిమ రైల్వేపై డీసెల్‌లోకో గెలుపు

అంతరరైల్వే బాడ్మింటన్

వారణాసి, ఏప్రిల్ 22: అంతర రైల్వే బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిన్న యిక్కడ ప్రారంభమై నప్పుడు పశ్చిమ రైల్వేకు చెందిన డీసెల్‌లో కోవర్క్స్ వారు పశ్చిమరైల్వే 4-0 ఆధిక్యత సంపాదించారు. లోకో అలగిన్ సింగిల్ ఎబుల్స్ మ్యాచులు తెంబామలుగా గెల్చుకున్నారు.

తొలి సింగిల్స్ పోటీలో రామన్ ఘోష్ అమృత్‌లాల్ దివాన్‌ను 18-14, 15-7 గేములలో ఓడించారు. ఇతర సింగిల్స్‌పోటీలలో జాతీయ ఛాంపియన్ మరేష్ గోయల్ పశ్చిమ రైల్వేకు చెందిన విల్‌కార్‌ను 15-1 15-3 గేములలో నిముషాల్లో ఓడించారు.

రెండు విదేశీ వాలీబాల్ జట్ల పర్యటన

లక్నో ఏప్రిల్ 22: కొద్దిమాసాల్లో రెండు వాలీబాల్ జట్లు భారత పర్యటనకు రానున్నట్లు తెలుస్తున్నది.

ఈ దేశాన్ని దర్శించి అంతర్జాతీయ తదితర మ్యాచీలు ఆడబానికి, రష్యా, సీలోన్ జట్లనుంచి భారత వాలీబాల్ సమాఖ్యకు వర్తమానం అందింది.

విజ్డెన్‌మేటి క్రికెటీర్లు

బొంబాయి, ఏప్రిల్ 22: క్రికెట్ క్రీడ సాహిత్యంలో ప్రపంచ ప్రామాణిక గ్రంథం విజ్డెన్ క్రిందటేడు క్రింద వారు మేటి క్రికెట్ ఆటగాళ్ళుగా ఎన్నుకొన్నది.

ఫ్రాన్స్ (గ్రిఫీ, కార్డ్‌హాంటు, లోపస్ కాన్స్టాన్ గర్డిల్, సాబర్స్(వీరందరూ సౌత్ ఇండియన్‌వారు)

బ్రియన్ క్లోజ్ (యార్క్‌షైర్).

బ్యాంకు ఆఫ్ చైనా వ్యవహారాల్లో దర్యాప్తు

పూర్తికాలేదని భగత్ రాజ్యసభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: బ్యాంకు ఆఫ్ చైనా వ్యవహారాలలో దర్యాప్తు లింకా పూర్తి కాలేదని నేడు రాజ్యసభలో ఆర్థికమంత్రిత్వ శాఖలోని సహాయమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ వెల్లడి చేశారు.

దర్యాప్తు అధికారి నివేదిక అందిన తర్వాత ఎటువంటి చర్య తీసుకోవాలో ఆలోచిస్తామని ఆయన శ్రీ దయాభాయ్ పటేల్ ప్రశ్నకు జవాబిచ్చారు.

శత్రుదేశానికి చెందిన బ్యాంకు వ్యవహారాల విషయంలో, ముఖ్యంగా అత్యవసర పరిస్థితి సమయంలో, దర్యాప్తు చేయటానికి ప్రభుత్వం ఇంత వ్యవధి వెందుకు తీసుకుంటున్నదని శ్రీ పటేల్ ప్రశ్నించారు. దర్యాప్తుల్లో జాప్యానికి కారణమేమని, ఇంచుమించు ఎప్పటికి దర్యాప్తు పూర్తవుతుందని సభ్యులు ప్రశ్నించారు.

కొన్ని అంశాలవల్ల దర్యాప్తు ఆలస్యమవుతున్నదని, బ్యాంకు వ్యవహారాలకు సంబంధించిన అనేక డాక్యుమెంట్లు చైనాభాషలో వ్రాయబడి ఉన్నందున వాటిని చదవటం నేర్చుకోవలసి వున్నదని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి తెల్పారు. మొదట పోలీసులు దర్యాప్తు జరిపారని, తర్వాత డాక్యుమెంట్లను పరిశీలించటానికి రిజర్వుబ్యాంక్ అధికారిని నియమించటం జరిగిందని తర్వాత వారికి ఆడిటర్ అవసరమై నందున ప్రభుత్వం ఆడిటర్‌ను కూడా సమకూర్చి పెట్టిందని ఆయన చెప్పారు.

దర్యాప్తు తాలూకు తుది నివేదిక ఇంచుమించు ఎప్పటికి రాగలదో చెప్పటం సాధ్యం కాదని ఆయన వెల్లడిచేశారు.

హిందీ విద్వాన్ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, ఏప్రిల్ 19: హిందీ ప్రచారసభ హైదరాబాద్‌వారు 1964 మార్చిలో నిర్వహించిన హిందీ విద్వాన్ పరీక్షలో ఈ క్రింది నంబర్లగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

ప్రథమశ్రేణి: 175 76 79 80 84 295.

ద్వితీయశ్రేణి: 13 56 (120) 126 64 66 77 78 81 82 85 210 11 17 29 30 54 55 57 74 94 304 06.

తృతీయశ్రేణి: 5 6 8 9 12 15 16 (19) 24 26 37 43 52 54 58 59 (60) 61 65 68 (75) 89 90 94 96 99 (100) 102 03 06 (109) (118) (125) 27 28 31 32 33 35 40 41 (148) 58 60 72 (173) 83 86 90 96 99 201 05 06 07 09 12 14 22 23 24 31 32 41 59 63 65 69 75 76 79 96 307.

పాసైన పరీక్షలో: 305 నంబరు అభ్యర్థి ఉత్తీర్ణులైనారు.

ఇవి: ప్రాంతీయలోని నంబరుగల అభ్యర్థులు పాసైనపరీక్షకు మాత్రం పేజీలు నావలసి వుంది. ప్రతిభావంతుల జాబితా దరిమిలా ప్రకటించబడుతుంది.

ఐదువేల జనాభాకల ప్రతి గ్రామానికిగ్రంథాలయం

గుంటూరుజిల్లా/గంథాలయములసదస్సు తీర్మానాలు

(స్వకీయ వార్తకరి)

తెనాలి, ఏప్రిల్ 22: జిల్లాలో ఐదువేల, అంతకుమించిన జనాభాకల గ్రామములలో పెనుకబడిన ప్రాంతాలలో, జన సంఖ్యతో నిమిత్తం లేకుండా, ఈ పనులుగల గ్రామములలో ఆదరణను బట్టి గ్రంథాలయాలను వెంటనే నెలకొల్పవలసినదిగాను, ప్రతి గ్రంథాలయానికి 5 మంది సభ్యులతో ఒక సలహా సంఘాన్ని నియమించాలని జిల్లా కలెక్టరు, లైబ్రరీ అథారిటీవారికి కోరుతూ గుంటూరు జిల్లా పౌర గ్రంథాలయముల సదస్సు తీర్మానించినది.

జిల్లా పౌర గ్రంథాలయముల సదస్సు ఈ నెల 18, 19 తేదీలలో ఇక్కడ జరిగినది. రెండవనాటి సమావేశానికి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పౌర గ్రంథాలయాల శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ కె.రామచంద్రరెడ్డి అధ్యక్షత వహించారు.

పౌర గ్రంథాలయముల సదస్సులో క్రింది తీర్మానాలు చేయబడినవి.

(1) ఆయా గ్రంథాలయ నిర్వహకులు సూచించిన వ్యక్తుల జాబితానుండి 5 గురికి మించని సభ్యత్వము గల సలహా సమితిని ప్రతి గ్రంథాలయమునకు జిల్లాలోకల్ లైబ్రరీ అథారిటీవారు నియమించవలయును. అట్లు నియమింపబడిన సలహా సంఘమునందు ఒక స్త్రీ కూడా ఉండుట అవసరమని ఈ సభవారు భావించుచున్నారు. ఉత్తమ గ్రంథములను సూచించుటకు సాంఘిక, సాంస్కృతిక, వైజ్ఞానిక కార్యక్రమములను గ్రంథాలయం తరపున ఏర్పరచి జయప్రదముగా నిర్వహించుటద్వారా గ్రంథాలయోద్యమ ప్రచారము గావించుట యీ సలహా సంఘము యొక్క ప్రధానబాధ్యతకలదని ఈసదస్సువారు తీర్మానించుచున్నారు.

(2) గ్రంథాలయోద్యమమందు సమాదర విధానాన్ని ప్రవేశపెట్టి, సమర్థవంతముగ నిర్వహించి ప్రస్తుతంకంటే రెట్టింపు ప్రయోజనాన్ని పొందుటకు అనుగుణ్యమైన "యిచ్చి పుచ్చుకోవడాలలో" కొన్ని సూచనలను యివ్వవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ లోకల్ లైబ్రరీఅథారిటీవారు తమ సూచనలను గ్రంథాలయ నిర్వాహకులకు వివక్షణ, వితరణాధికారము ఇచ్చుటకు తీర్మానించుచూ, జిల్లావారిగా సమీకృత సూచనలను తయారుచేసి ప్రచురింపవలసినదిగా జిల్లాలోకల్ లైబ్రరీ అథారిటీవారిని కోరడమైనది.—

(3) సార్వజనీనిక గ్రంథాలయములందు ప్రోత్సాహ మొసంగుటకు ప్రజల సహకారమును ఆశించిన విధంగా పొందుటకు ఆ గ్రంథాలయాలు సక్రమముగా నిర్వహింపబడుటకు స్థానిక గ్రంథాలయ సంస్థవారుగా ప్రస్తుతమున్న గరిష్ఠ విరాళ పరిమితి రు 150 నుండి 500 లకు తక్కువకాకుండా హెచ్చించుటకు ప్రభుత్వంవారిని కోరుటకు తీర్మానించడమైనది.

(4) ప్రస్తుతము బుక్‌డిపాజిట్ సెంటర్లు ఏలేశ్వరంతవరకు నెలకొల్పి వాటిని గ్రంథాలయోద్యమమందు, అభిమానము, సేవాతత్పరత కలిగినవారి అజమాయిషీ క్రింద నిర్వహించుట ఉద్యమమునకు ప్రయోజనకరం అని యీ సదస్సువారు భావించుచూ అట్టి వ్యక్తులనుండి గ్రంథములకు ఎట్టి నష్టము జరగకుండులటకుగాను తగు హామీని పొందుట మంచిదని ఈ కమిటీవారు తీర్మానించుచున్నారు.

(5) గ్రంథాలయముల ప్రయోజనాన్ని గురించి సామాన్య ప్రజానీకమునందు ప్రచారమును సలహా సంఘాల తోడ్పాటుతోను ప్రజా సహకారముతోను లోకల్ లైబ్రరీ అథారిటీవారి తోడ్పాటుతోను జయప్రదంగా సాగించు విషయము పరిశీలింపవలసినదిగా లోకల్ లైబ్రరీఅథారిటీ వారిని ఈ సదస్సువారు కోరుతున్నారు.

(6(50,000 గాని అంతకంటే అత్యధికముగా జనాభాగల జిల్లా ముఖ్యపట్టణమునందు జిల్లా కేంద్ర గ్రంథాలయము గాక మరియొక గ్రంథాలయమును స్త్రీలకు పిల్లలకు ప్రత్యేకముగా నెలకొల్పి మహిళా గ్రంథాలయోద్యోగిని ఆధ్వర్యము క్రింద నిర్వహించవలసినదిగా ఈ సదస్సువారు కోరుతున్నారు. శాఖా గ్రంథాలయముల విషయమున వనతి ఉన్నచోట స్త్రీలకు, పిల్లలకు, కలిసి ప్రత్యేక శాఖలు నిర్వహించుటకున్నూ, వసతిలేని శాఖా గ్రంథాలయమునందు వారములో ఒక దినము మహిళలకు నిర్వహించుటకు ఈ సదస్సువారు తీర్మానించుచున్నారు.

(7) ప్రతి కేంద్ర గ్రంథాలయములలోను ఒక ఫిలిం ప్రొజెక్టరును ఖరీదు చేసి, ప్రతి శాఖా గ్రంథాలయమునకు ఒక రేడియో సెట్టును సమకూర్చి చేయుట, వీటి సహకారముతోను ప్రత్యేక కరపత్రముల ద్వారా సాంఘిక విద్యాప్రచారమునకు పూనుకోవలసినదిగా లోకల్ లైబ్రరీఅథారిటీ వారిని కోరుతూ తీర్మానించడమైనది.

(8) స్థానిక పాటుబాటు అధికారులను సలహాలను దృష్టిలో నుంచుకొని శాఖా గ్రంథాలయాల లైబ్రేరియన్లు పుస్తక పట్టికలను తయారుచేసి జిల్లాలోకల్ లైబ్రరీఅథారిటీ కార్యదర్శికి పంపిన పిదప కమిటీ అనుమతిలో అట్టి పుస్తకములను సంవత్సరం పొడువునా వస్తువారీగా సభుల చేయు ఏర్పాటులకై తీర్మానము గావించబడినది.

(9) జిల్లాలోని యల్.యల్.ఎ. గ్రంథాలయములు గ్రామం దర్శిని, ఆంధ్రదర్శిని, సంవాదగమ్ మొదలగు సంవత్సర వారీ ప్రచురణలు ప్రచురణ అయినవెంటనే కొని గ్రంథాలయములకు అందించవలయునని కోరడమైనది.

(10) [illegible] లోకల్ లైబ్రరీఅథారిటీ వారిని ఈ సదస్సువారు కోరుతున్నారు.

(11) గ్రంథాలయసంఘం అనివార్యపరిస్థితులలో పాఠకులచే తప్పకతీరవలసిన పుస్తకముల జాబితాను ఏ సంవత్సరమునకు ఆ సంవత్సరము ఆయా గ్రంథాలయాల నిర్వాహకులచే తయారుచేయించి ప్రత్యేక కమిటీల ద్వారా గ్రంథాలయాల నిర్వాహకులు బాధ్యత పుస్తకముల తప్పకుండా విక్రయమును పెంచగలిగే విధిలేదని ఏల్.ఎల్.ఎ.కమిటీ వారిచే డైరక్టరీ చేయించి దండవసినదిగా కోరుతూ యీ సదస్సు తీర్మానించబడినది.

(12) గ్రంథాలయములకు సలహాలు చేయుచున్న స్థానిక పెద్ద లందరు సంవత్సర నివేదికల నాధారము చేసుకుని ఆయా స్థానిక సంస్థలు వికరముగా సలహాలు చేయుచున్న గ్రంథాలయ సభ్యులు తెల్సి వారి సంబంధించిన టి.పి.టి.ఐ నుండి లోకల్ లైబ్రరీ అథారిటీ వారి టి.పి.టి. సిగ్ మార్కు అవకాశమును కల్పించవలసినదిగా గమర్నమెంటువారిని కోరుతూ ఈ సదస్సు తీర్మానించడమైనది.

(13) స్థానిక గ్రంథాలయ సంస్థవారు తెలుగుదేశం రిజిస్ట్రేషను, పట్టికలను, ముద్రింపజేసి గిట్టిన ఖరీదుకే సహాయక గ్రంథాలయాలకు అందజేయవలసినదిగా యల్.యల్.ఎ.వారిని కోరుతూ తీర్మానించడమైనది.

(14) చదువరులకు కోరిన సమాచారాన్ని సూటిముగా, సత్వరంగా, సమగ్రంగా, వెంటనే యిచ్చుటకు అవకాశమును కల్పించుటకుగాను ప్రతి జిల్లా కేంద్ర గ్రంథాలయములో డాక్యుమెంటరీ సెక్షన్లు సమర్థులైన సిబ్బందిగా ఉద్యోగులచే నిర్వహింపవలసినదిగా కోరడమైనది.

(15) ప్రభుత్వం యిచ్చే గ్రాంటును సహాయ గ్రంథాలయములు పొందుటలో గల గ్రంథములు పట్టికలతోపాటు ఒక పక్క మాస పత్రికలకు పెట్టిన ఖర్చును గూడా గ్రంథాలయ గ్రాంటులో లెఖ్ఖగానున్నట్లు చేయుటకు ప్రభుత్వం వారిని ఎల్.ఎల్.ఎ. వారిని కోరుచున్నారు. ఆస్థాన సంఘం తరపున అధ్యక్షులు శ్రీ కొత్తపల్లి ఉమామహేశ్వరరావు ప్రతినిధులకు వందనసమర్పణం గావించుటలో సభ ముగింపబడినది.

ఈ సదస్సు సందర్భంగా 18వ తేదీన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య పుస్తక ప్రదర్శనమును ప్రారంభించారు. శ్రీ నార్ల వెంకటేశ్వరరావు గ్రంథాలయ సంచికను ఆవిష్కరించారు. శ్రీ శరణురామస్వామి, శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యగార్లు కూడా ప్రసంగించారు. గ్రంథాలయముల సదస్సు జయప్రదం కావాలని ఆశీర్వదిస్తూ శ్రీయుతులు డి.సంజీవయ్య,బి.ఎస్.మూర్తి,కె.రఘురామయ్య డా. ఎం.చెన్నారెడ్డి, ఎం.లక్ష్మీనరసయ్య, మాడపాటి హనుమంతరావు, ఎస్.బుల్లెయ్య, మొదలగువారు పంపిన సందేశాలను శ్రీ ఆడుసుమల్లి శ్రీనివాసరావు చదివారు.

రెండవనాటి సదస్సులో శ్రీ వి.వెంకటప్పయ్య చర్చావత్రాన్ని సమర్పించారు. జిల్లా లోకల్ లైబ్రరీఅథారిటీ అధ్యక్షుడు శ్రీ కొత్తపల్లి ఉమామహేశ్వరరావు, శ్రీ రాఘవ రెడ్డిగార్ల సేవను శ్రీయుతులు అయ్యంకి వెంకటరమణయ్య, అడుసుమల్లి శ్రీనివాసరావు, శరణురామస్వామి చౌదరి, కె.నాగేశ్వరరావు, సి.గోవిందరావు, ఆళ్ల రాఘవయ్య ప్రభృతులు చర్చ సందర్భంగా ప్రశంసిస్తూ మాట్లాడారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

శనివారం, ఏప్రిల్ 25

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ. 6-30 సుప్రభాతం 6-45 (విజయవాడనుండి రిలే) 7-15 (విజయవాడనుండి రిలే) 7-30 భక్తి సంగీతం: 7-45 మంగళా పోత్దార్ 8-15 విజయవాడనుండి.

మ. 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 రేడియో కళాశాల 1-30 సినిరిక: 2-00 బి వరకు 3-30 బాలానందం.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 నవరస 7-15 గీత్. మజల్ 7-30 బి వరకు 7-40 చిత్రసీమ 8-00 ప్రసంగం (ఉర్దూ) 8-10 బి వరకు 8-30 డిస్కోవరకు 1—05 జనగణమన.

హైదరాబాద్ (బి)

కడప

(252.1 మీటర్లు)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రా. 9-30 వరకు

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వరకు 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 హైదరాబాదు ఎ వరకు 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 12-30 ఎ వరకు 2-00 కర్నాటక రంగనాథ, 3-30 ఎ వరకు.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వరకు 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-30 (విజయవాడనుండి రిలే) 7-40 ఎ వరకు 8-00 [illegible] 8-30 ఎ వరకు 9-30 ఎ వరకు 11-05 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-45 భక్తి రంజని: 7-15 సంగీత శిక్షణ 7-30 వార్తాబ్రహ్మంగారు 8-15 ప్రాంజలి 8-30 ఎ. సి. ఎస్. కృష్ణారావు.

మ॥ 12-30 (హైదరాబాద్‌నుండిరిలే) 1-00 ఎ. ఎ. ఎస్. కృష్ణారావు 2-00 బొమ్మరిల్లు.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-30 (పసుపు తులాబందుల నాగేశ్వరరావు 7-40 గానసుధ 8-00 ఫిల్మ్ సంగీతం 8-30 డిస్కోవరకు 8-40 చలిత సంగీతం 8-55 డిస్కోవరకు 10-05 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 7-00 తుది స్పిండర్‌గర్ 7-30 పాటలు ఎ. కె. పాలు కరం 8-00 సుమధురగీతం.

మ॥ 1-00 సమయం 1-30 నాయనంగారి 1-50 గీతమంజరి 2-10 [illegible] 2-25 బ్రహ్మదానం.

సా॥ 5-30 రంగస్థ: వేణువు 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-30 ఎస్. ఎస్. నారదరత్నతి 8-30 డిస్కోవరకు 8-40 గీతాయ [illegible]: 9-00 చిత్రసీమ 9-30 (డిస్కోవండి రిలే) 11-00 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ. 6-45 ఎ వరకు 7-15 సుప్రభాతం 7-30 ఎ వరకు.

(211.3, 41.00 మీటర్లు)

మ॥ 1-00 ఎ వరకు 1-40 గీత మంజరి. 3-30 ముత్తు స్కూలియల్ పిల్లలకు.

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 [illegible] 6-05 ఎ వరకు 6-20 [illegible] 6-35 [illegible] 7-[illegible] [illegible] 7-[illegible] [illegible] 8-30 ఎ వరకు 8-50 డిస్కోవరకు 9-45 [illegible] 11-05 ప్రసార సమాప్తి.

మద్రాసు వార్తలు

శాసన పరిషత్ నూతన అధ్యక్షుడు

మద్రాస్, ఏప్రిల్ 22: శ్రీ యం. ఎ. మాణిక్యవేలు గేదు మద్రాస్ శాసనపరిషత్ అధ్యక్షులుగా ఎన్నికైనారు. సభకు అధ్యక్షత వహించిన ఉపాధ్యక్షులు శ్రీ కె. పంచనదీపాండ్యన్ శ్రీ మాణిక్యవేలు అధ్యక్షులుగా ఎన్నికైనట్లు ప్రకటించారు. సభానాయకుడు శ్రీ ఆర్. వెంకట్రామన్, డా॥ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ ప్రభృతులు అధ్యక్షస్థానము అలంకరించే అభ్యర్థులని తెలియజేశారు. మన ఆర్థిక మంత్రి శ్రీ ఎస్. పత్తులు, శ్రీ ఎ. పి. రామస్వామిరెడ్డియార్ శ్రీ కె. బాలసుబ్రహ్మణ్యాలయ్యర్ శ్రీ వి. కె. రామస్వామి మొదలియార్, డా॥ ఎ. చిదంబరనాథన్. ఆర్. వెంకటావేలు, శ్రీ కె. ఎస్. అబ్దుల్‌వాహిద్ నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలిపారు.

పాఠశాల భవనాల తనిఖీ

మద్రాస్, ఏప్రిల్ 22: రాష్ట్రంలోని పాఠశాలల భవనాలన్నింటి తనిఖీకి చర్యలు తీసుకుంటున్నట్లు నారాయణపిళ్ళ (శ్రీ-ల్ వెంకట్రామన్ నేడు శాసన సభలో తెల్పారు. మధురలో పాఠశాల కూలిపోయిన సంఘటనగూర్చి రిపోర్టు డిప్యూటీ ఆఫీసరు నివేదిక పరిశీలనలో వున్నట్లు తెలియజేశారు.

పరిషత్‌లో యునైటెడ్ పార్టీ నాయకుడు

మద్రాస్, ఏప్రిల్ 22: శాసన పరిషత్‌లోని యునైటెడ్ పార్టీ సభ్యులు సమావేశమై డా॥ ఎ. లక్ష్మణస్వామిమొదలియార్‌ను మరల నాయకుడుగా ఎన్నుకున్నారు. శ్రీ కె. బాలసుబ్రహ్మణ్య అయ్యర్‌ను ఉపనాయకుడుగను, శ్రీ ఎస్. కె సంబంధంను, వీప్‌గాను ఎన్నుకున్నారు.

రోడ్ అభివృద్

"వేతన నిర్ణాయక సంఘాన్ని వెంటనే నియమించాలి"

ఎన్. జి. ఓ. లు., ఇతరఉద్యోగుల కోర్కెలు: రాష్ట్ర వ్యాపితంగా నిరసన ప్రదర్శనలు

హైదరాబాద్ ఏప్రిల్ 22 : ప్రతి ఉద్యోగికి రు 10 లు ఉన్నున కనుపుజత్రెము వెంటనే ధరల పెరుగుదలను అరికట్టాలనీ హైకోర్టు నాయమూర్తి అధ్యక్షతన ఉన్నతాధికార గల నిర్ణాయక సంఘాన్ని వెంటనే నియమించ వి కోరుతూ—ఎన్. జి. వోలు ఉపాధ్యాయులు, జిల్లా పరిషత్ సంచాయతీ సిబ్బంది, వాల్మన తరగతి ఉద్యోగుల రాష్ట్రంలో పలుచోట్ల గత శనివారం ప్రదర్శనలు జరిపారు.

ఏరంగల్

ఖమ్మం జిల్లా ఎన్. జి. వోల సంఘం, 4 వ తరగతిఉద్యోగ యూనియన్, రాష్ట్రఉపాధ్యాయ యూనియన్‌లవారు పెద్దగావూరేగింపు జరిపారు. ఈ వూరేగింపుకు జిల్లా ఉపాధ్యాయ యూనియన్ అధ్యక్షుడు శ్రీ జి. ముత్తారెడ్డి వాయకత్వం వహించారు. పానుమ కొండ పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగిన బహిరంగ సభలో పై యూనియన్ అధ్యక్షులు ఉపన్యసించారు పై కోర్కెలను కోరుతూ తీర్మానాలు చేశారు (స్వ. వి)

అనంతపురం

పట్టణంలోని ఎన్. జి. వోలు, 4 వ తరగతి ఉద్యోగులు ఉపాధ్యాయులు ఫుల్ పేజీల గుండా బారులుగా వెళ్లి ప్రదర్శనలు జరిపారు తరువాత రవెన్యూక్లబ్ ఆవరణలో సభ జరిగినది రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ మహబూబ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రభుత్వం వేతన నిర్ణాయక సంఘాన్ని నియమించి, తాత్కాలిక మధ్యంతరాన్ని ప్రకటించ అన్నారు. శ్రీ ఎ. చిరంజీవరెడ్డి శ్రీ కె వి వేమారెడ్డి ఉద్యోగుల పట్ల తమ పాలు మాతిని తెలియజేస్తూ ప్రసంగించార శ్రీ ఎజయరామరాజు మాట్లాడుతూ, మన ప్రభుత్వం గట్టి అందోళన చేస్తే తప్ప న్యాయాన్ని సమకూర్చడం లేదన్నారు ఉపాధ్యాయుల పని భారం పెరిగిపోతున్నది. బడి దినముల సంఖ్య పెంచబడింది. ధరలు విపరీతంగా పెరిగాయి గనుక పరీ కోర్కెలను మన్నించాలి అన్నారు

సభాధ్యక్షుడు ప్రతిపాదించిన అధికార తీర్మానాన్ని ఆమోదించారు. సంఘ కార్యదర్శి శ్రీ పెచ్ జిక్ వందన సమర్పణ చేశారు (స్వ. వి)

మార్కాపురం

4 వ తరగతి ఉద్యోగులు, ఉపాధ్యాయుల పురవీధుల వెంట తమ కోర్కెలను వెల్లడించే నినాదాలు కేస్తూ వూరేగింపు జరిపారు ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ జి. వి. కృష్ణారెడ్డి శ్రీయుతులు జి. వి. చలపతిరావు టి నాసరయ్య (4 వ తరగతి ఉద్యోగుల సంఘాధ్యక్షుడు) వీరభద్రాచారి (ఎన్ జి ఓ సంఘ కార్యదర్శి) గార్లు ఈ సందర్భంగా జరిగిన బహిరంగసభలో ఉపన్యసించారు మార్చి 1వ తేదీ నుండి అందుకోకుపుబత్తెము పది రూపాయలు పెంచబడి ఉన్నప్పటికి వేతన నిర్ణాయక సంఘాన్ని వెంటనే నియమించాలని తీర్మానించారు (స్వ. వి)

కాకినాడ

సంచాయతీరాజ్ ఉద్యోగులు, మునిసిపల్ ఎలిమెంటరీ పెంటరీ స్కూలు టీచర్లు మెకానిక్ పైన్యూలు ఉపాధ్యాయులు, 4 వ తరగతి ప్రభుత్వోద్యోగులు ఎన్. జి. వోలు గొప్ప వూరేగింపు జరిపారు. రాష్ట్ర ఎన్ జి వో సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ జి. బి రామకృష్ణారావు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీయుతులు యు. వి. పెమయాలు (టీచరు), దంటు భాస్కరరావు (ఎం ఎల్ ఎ), వి. వెంకటనారాయణ కౌతా జనార్దనరావు, బి. ఎస్. పాత్రుడు, ఎం కె విశ్వనాథ్ కె. వి. కె. రావు, సుంకర అప్పారావు (పురపాలక సంఘాధ్యక్షుడు) వీరేటి శేషగిరిరావుగార్లు దక్ష కార్యాచరణ సమితివారి కోర్కెలను బలపరుస్తూ ఉపన్యసించారు కరువుభత్యమును జీవన వ్యయ మూలంలో ముడిపెట్టాలనీ, శాస్త్రీయమైన ప్రాతిపదికన్నా జీతాల నిర్ణయం జరగాలనీ సభాధ్యక్షుడు అన్నారు. (స్వ. వి)

రాజమండ్రి

రాజమండ్రి పట్టణంలోని ప్రభుత్వోద్యోగులూ, ఉపాధ్యాయులూ రాష్ట్ర సిబ్బంది సంఘం ఆధ్వర్యాన ప్రదర్శన ఇటీవల జరిపారు. ప్రదర్శన వూరేగింపు ప్రజల దృష్టిని ఆకర్షించింది.

తర్వాత సాయంత్రం నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘ భవనము నెదిగ్గెపై శ్రీ వెంకటరమణ అధ్యక్షతను సభజరిపి, తమ బాధల విపులీకరించి, తమ కోర్కెల తీర్మానం ఆమోదించారు. (స్వవి)

పెనుగొండ

మారుమూల యూనిట్ ఎన్.జి.వో.లు కంపు కొత్త అధ్యక్షుడిగా పెనుగొండ బ్లాక్ ఎన్.జి.వోలు ఉపాధ్యాయులు 4వ తరగతి ఉద్యోగులు పెనుగొండలో ప్రదర్శనలు జరిపారు. శ్రీ కె.సీతారామస్వామిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగినది. పి.జె.వి.మూర్తి రాజు, డి.వేణుగోపాలకృష్ణ ఎన్.సి.కరీంగార్లు "మనఆందోళన" అన్న విషయాన్ని మాట్లాడారు. తమ కోర్కెల తీర్మానం ఆమోదించారు.

రాజమండ్రి

వాన్‌గెజిటెడ్ ఉద్యోగులు ఉపాధ్యాయులు సాధారణ తరగతి ఉద్యోగులు దాదాపు 100 మంది తమ కోర్కెలను విపులపరుచు అట్టలను చేత ధరించి పురవీధుల గుండా శాంతియుతముగా ప్రదర్శనలు జరిపారు. శ్రీ కె.రామయ్య ప్రదర్శనకు నాయకత్వము వహించారు. అనంతరము ఉద్యోగస్థులందరు సేవాశ్రమ క్లబ్బులో శ్రీ యస్.నుబ్బారావు అధ్యక్షతన సమావేశమయ్యారు. తమ కోర్కెల తీర్మానము ఏకగ్రీవంగా ఆమోదించారు. సాయంత్రము ఎంపిసమర్పణలో సభ ముగిసినది.

కైకలూరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సౌహార్ద సంఘము యొక్క ఆదేశానుసారము కైకలూరు తాలూకా నాన్‌గెజిటెడ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, బల్దియా సంచాయతీ సిబ్బంది, వాల్మన తరగతి ఉద్యోగులు బ్రహ్మాండమైన వూరేగింపు జరిపి కైకలూరు పంచాయతీ ఆఫీసు ఆవరణలో కైకలూరు తాలూకా నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘాధ్యక్షులైన శ్రీ పాట్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతను సమావేశమై, ప్రభుత్వ ఉద్యోగుల జీతములు పెంపుదల విషయము ఈ మధ్య ప్రభుత్వము చేసిన నిర్ణయము పట్ల తమ తీవ్ర నిరసనను ప్రకటించారు. శ్రీ ఎస్.టి.పి.రామానుజాచార్యులు ప్రార్థన చేశారు. ఈ సమావేశములో శ్రీ జి.వి.కృష్ణరాజు ఉద్యోగుల సాధకబాధకముల గురించి సౌహార్ద సంఘము ఏ పరిస్థితులలో ఈ నిరసన ప్రకటించుటకు నిర్ణయించినది మొదలగు వివరములు తెలియజేశారు. శ్రీ టి.జి. యస్. అవధాని, శ్రీ షేక్ టిప్పు, శ్రీ మహమ్మద్ ముస్తాఫా, శ్రీ అడివి వెంకటేశ్వరరావు, శ్రీ పి.రామలింగేశ్వరరావు, శ్రీ కేమిసెట్టి శంకరరావు మొదలగువారు ఉద్యోగుల యొక్క దీనస్థితిని గురించి ప్రభుత్వ నిరాదరణ పైఖరిని గురించి ఉపన్యసించారు. శ్రీ బి. హెచ్.యు.భాస్కరశర్మ వందనసమర్పణ గావించారు. జనగణమనతో సభ జయప్రదముగా వూర్తి అయినది. సౌహార్ద సంఘము మూడిన ప్రకారము తీర్మానమును అధ్యక్షులు ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఇదేవిధంగా బందరు, అమలాపురం, కడప మొదలగు పట్టణాలలో నిరసన ప్రదర్శనలు జరగడం, తీర్మానాలు చేయడం జరిగినది.



ఈ నెల 22 వ తేదీన న్యూయార్క్‌లో ప్రారంభమైన ప్రపంచమేళా. ఇందులో భారతదేశంసహా 69 రాజ్యాలు పాల్గొంటున్నాయి. మధ్యలో గోపురాకారంలోఉన్న కట్టడం జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనివారి మంటపం.

జకార్తా సమావేశం

సింహళం పాత్రకు భారత్ ప్రశంస

కొలంబో, ఏప్రిల్ 22: జకార్తాలో జరిగిన ఆఫ్రోఏషియ సన్నాహ సమావేశంలో భారతదేశం ప్రతిపాదించిన సూచనను బలపరచినందుకుగాను భారత ప్రభుత్వం సంతృప్తిని ప్రకటించింది.

ఈ సంతృప్తిని ప్రకటిస్తూ భారతప్రభుత్వం ప్రాచీన ఉత్తరాన్ని ఒకదాన్ని సింహళంలోని భారత డిప్యూటీ హైకమిషనర్ సింహళ విదేశాంగశాఖకు అందచేసినట్లు తెలుస్తున్నది.

శ్రీ షర్మా అమరసింఘే నాయకత్వాన జకార్తాసభలో సింహళ ప్రతినిధివర్గం నిర్వహించిన పాత్రను భారత ప్రభుత్వం ప్రశంసించినట్లుగూడా తెలుస్తున్నది.

జకార్తాలో భారతదేశం, సింహళాలు మన విజయం సాధించినట్లు శ్రీ అమరసింఘే చెప్పినట్లు సిలోన్ అబ్జర్వర్ పత్రిక ప్రకటించింది.

శాస్త్రీయ, తాత్విక దృక్పథాల సమన్వయం

న్యూయార్క్ మేళాలో ఇందిర ఉద్బోధ : విజ్ఞాన శాస్త్రంతోపాటు మానవుడు పెరగనందుకు విచారం

న్యూయార్క్, ఏప్రిల్ 22: వివిధరాజ్యాలు ఒకదానిపై మరొకటి ఆధారపడివుండడం శాంతికి ప్రధానావసరమైవున్నదని శ్రీమతి ఇందిరా గాంధి నే డిక్కడ ప్రకటించారు.

శాంతి అంటే కేవలం యుద్ధంలేకపోవడం మాత్రమే కాదని, అది ముఖ్యమైన మొదటి మెట్టు అయినప్పటికీ అందరికీ న్యాయం, స్వేచ్ఛాసౌభాగ్యాలు సమకూర్చే సజీవశాంతి సార్థకమైన శాంతి మనధ్యేయం కాదుగనని ఆమె ఉద్బోధించారు.

ఇర్విన్ ప్రపంచసంత ప్రారంభోత్సవసందర్భంలో ఆమె చెయ్యదలచిన ప్రసంగంలో పై అంశాలు కలవు.

ఆధునిక ఆర్థికవ్యవస్థలో ఒకదేశం మరొకదేశాన్ని ఆదుకొనడమనేది తప్పదని శ్రీమతి ఇందిరాగాంధి పేర్కొన్నారు.

ఆమె ప్రసంగంలో ఇంకా యిలా వుంది: "ఏదేశమూ పూర్తిగా స్వయంసమృద్ధమైనదికాదు. ఏటిక్కా అర్థికవ్యవస్థ ఏకాకిగా మనజాలదు; ఇచ్చిపుచ్చుకోడాలు లేకుండావుండజాలదు. అంచేత పరస్పరసహాయసహకారాలతోనే మనం వున్నదానిని కాపాడుకొనగలుగుతాము. దానినే మన సౌభాగ్యానికి వినియోగించుకొనగలుగుతాము; పరస్పర సహాయంద్వారానే శాంతి మార్గం అనుసరించకలుగుతాము.

సంతలోని సింగర్ భాల్ వేదికపై అమెరికా అధ్యక్షుడు జాన్సన్ పరవున ఆసీసుడైన ఇందిరాగాంధి సంతలో పాల్గొన్న సదోశియం తరవున ప్రసంగించడమైనది.

భిన్నవ్యవస్థలు కలవారుకూడా ఒకరినొకరు గౌరవంగా చూడవలెనంటూ ఇతరులను అర్థంచేసుకోవాలనే ఆకాంక్ష వున్నట్లయితే భిన్నవ్యవస్థలమధ్యకూడా సత్సంబంధాలు సాధ్యమన్నారు.

ప్రపంచమానవ సౌభ్రాతృత్వంలో భారతదేశానికి విశ్వాసంకలదంటూ ఈసంత శోభ ప్రతిబింబింపజేస్తున్నది. సౌభ్రాతృత్వమూ, ఉజ్జ్వలభవిష్యత్తూ అని వ్యాఖ్యానించారు.

అధ్యక్షుడు కాకముందు శ్రీ జాన్సన్ భారత్‌లో జరిపిన పర్యటన గురించి శ్రీమతి ఇందిరాగాంధి ప్రస్తావించి సహృదయతను చూపి ఆయన ఎన్నడో భారత్ కీర్తి ప్రశంసలు పొందివున్నారన్నారు. భారతీయులు జాన్సన్‌కు ప్రత్యేకస్థానమిచ్చి వున్నారన్నారు.

కానవుడు పృథ్వీపంథాలను తెంచుకొని రోదసిలోనికి చొచ్చుకు పోయున్నభావాలు, లక్ష్యాలు ద్వేష, అసహనముల పరిధిలోనే పడివుంటున్నవన్నారు. ప్రపంచ ఇరాభాలో మూడింట రెండువంతులమంది నిష్కృష్ట స్థితిలో ప్రమాదంలోనే నిజ్జాజరాష్ట్రం ఘనకార్యాలు సాధించిన లాభపడుటప్రశ్నించారు.

నేడు, మనుష్యుడూ అవసరమైనప్పుడు తన దృక్పథాలను సంస్కరించుకోవడంటూ శాస్త్రీయ దృక్పథాన్ని తాత్విక దృక్పథంతో మేళవించడమన్నారు. ఆ విధంగా మరింత సమగ్ర దృష్టికలవారు, సంకుచితభావాలకు అతీతులై అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించగల శక్తిమంతులు ముందుకు రాగలుగుతారన్నారు.

శరణార్థుల సమస్య

నాడూ నేడూ కూడా భారతదేశము కాందిశీకులకు ఆశ్రయమైనదని శ్రీమతి ఇందిరాగాంధి తన ప్రసంగంలో పేర్కొన్నారు.

న్యూయార్క్ అనేకజాతులవారికి, మతస్థులకు నీడనూపి ఒకవిధంగా ప్రపంచ రాజధాని అయినదని, అలానే భారత్‌కూడా అనేకజాతులను ఆదరించిందన్నారు. దాదాపు 2 వేల సంవత్సరాల్రాతీతం యూదులు వచ్చినారని, తరువాతి వచ్చిన ఆసియానుంచి చాలా మంది క్రైస్తవులు వచ్చినారని చెప్పారు. ఆధునికకాలంలో టిబెటన్‌లు, ఇప్పుడు అనేక చోటులనుంచి క్రైస్తవులు; హిందువులు భారత్ ఆశ్రయం పొందినారన్నారు. యూరోపియనులు తప్ప, ముట్టడిదారులుగా వచ్చిన మొగలాయిలు, హెలెనెస్‌లు, ఇతరులు భారతదేశాన్ని స్వగృహంగా చేసుకొని భారతీయులలో కలసిపోయినా రన్నారు.

పబ్లిక్ అకౌంట్సు సంఘం అధ్యక్షుడు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: పబ్లిక్ అకౌంట్సు సంఘం అధ్యక్ష స్థానానికి, శ్రీ త్యాగి మంత్రి అయినందువల్ల ఏర్పడిన ఖాళీలో సభాపతి శ్రీ హుకుంసింగ్ నేడు శ్రీ ఆర్. కె. ఖాదిల్‌కర్‌ను నియమించారు. ఈ మాసాంతంవరకు ఆయన ఈ పదవిలో వుంటారు.

చైనా నాయకుల రెండు నాలుకల విధానం

సోవియట్ నాయకుని విమర్శ : నిజాయితీ నమ్మదగినదికాదు: చైనాలోవ్యవస్థఅందరికీతెలుసు

మాస్కో, ఏప్రిల్ 22 : ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ 70 వ జన్మదిన సందర్భంలో ఆయనను అభినందిస్తూ చైనాపంపిన సందేశం ప్రసారమైనప్పుడు ఒక ఉన్నత సోవియట్ అధికారి చైనానాయకులు చెప్పుతున్నదానికీ, ఈ సందేశంలో పేర్కొన్నదానికీ సంబంధ మేదీ వున్నట్లుగా లేదు. ఏదయినా ఆకస్మిక సంఘటన జరిగితే చైనా, రష్యాలు, తమ సమష్టి శత్రువును కలసి కట్టుగా ఎదుర్కోగలవని చైనా హామీఇవ్వడం చాలా ముఖ్యమైనదే అయినా, మరి రష్యా సామ్రాజ్యవాదులతో లాలూచీ పడిందన్న ఆరోపణకూ తీసికోపోతు ఎలాగని ప్రశ్నించారు. కనుక నిరాధారముగా ఇందారోపణలు చేయడం, మళ్లీ వాటికి విస్పష్టంగా మాట్లాడడం, వారికి అలవాటుగాబోలని చెప్పారు.

లెనిన్ 94 వ జన్మదినసభలో ప్రసంగిస్తూ ఈ ఉన్నతాధికారి శ్రీ యూరి ఆండ్రాపోవ్ సైకి స్నేహం నటిస్తూ అంతివంటే చైనావారి నిజాయితీ నమ్మదగినది కాదన్నారు. సందేశంపంపిన రోజునే సోవియట్ వ్యతిరేక వ్యాసం ఒకటి చైనా పత్రికలలో అంతా ఆసత్యాలతో ప్రచురితమైందని వెల్లడించారు. ముద్రణ జరిగిన ప్రతిదానికి తమ బాధ్యత లేదన్న అభిప్రాయం కలిగించడానికి పెకింగ్ ప్రయత్నిస్తోందని భావించాల్సి వస్తున్నదన్నారు. "అయినా ఇదంతా ఎవరు నమ్ముతారు? చైనాలో ఎట్టి వ్యవస్థ ఉన్నదీ అందరికీ తెలుసు." అన్నారు.

వెంటనే సభాధ్యక్ష స్థానంలో ఆసీనులైన శ్రీ క్రుశ్చేవ్ లేచి "అవును. ఆ జనం నాయకుల అదేశాల ప్రకారం ఈగల్ని చంపుతారు." అన్నారు.

"మరే...నిజం...ఆ దేశం ప్రకారమే" అన్నారు శ్రీ ఆండ్రోపోవ్.

"అంటేనా! సరే లెండి...హుకుం జారీ కాగానే సాలీళ్లనుగూడా పట్టేస్తారునుమీ..." అని శ్రీ క్రుశ్చేవ్ అన్నాడు.

కెన్యా హోంమంత్రి శ్రీ ఒడింగా, మంగోలియా కమ్యూనిస్టు నాయకుడు పెడెంబాల్, చైనానాయకుడు పాన్—ఆ—లీ కూడా ఆ సభలో వున్నారు.

ప్రావ్దా విమర్శ

మావో ఆధ్వర్యంగా చైనాలో ఒక "మంత్ర సుపాత్తు" వాతావరణం "సృష్టించబడిందని ప్రావ్దా నేడు సూచించింది. సోవియట్ సమాజంలో దుష్ట వాతావరణం నెలకొంటున్నదన్న చైనా ఆరోపణకుఇచ్చిన ఈ 8 వేల పదాల సమాధానంలో ఇంకా ఇలా విమర్శించింది.

"మార్క్సిజం—లెనినిజంను పెట్టి బూర్జువా, జాతీయవాద, సిద్ధాంతంగా మార్చి చరిత్రగతిని వెనక్కి నుట్టించే ప్రయత్నాన్ని చైనా నాయకులు చేశారని తీవ్రంగా ఖండించే రోజు రాగలదు. చైనాలో మార్క్సిజం—లెనినిజం అధ్యయనం కేవలం ఒక్క మనిషి ఆధారపడకు ముడిపెట్టబడింది. మార్క్స్, ఏంగెల్స్, లెనిన్ గ్రంథాలు నామమాత్ర సంఖ్యలో ముద్రించబడగా, మావో గ్రంథాల సంఖ్య మాత్రం 38 కోట్ల వరకు వుంటుంది."

"రోడ్డుపై సూర్యుని కాంతి ఎలా రోజల్లా ప్రసరిస్తుందో అలాగే రోజల్లా ఆ మావో స్మరణచేస్తూ వుండమని చైనా ప్రజలకు బోధిస్తూవుంటారు. ఆయన మేధా సంపత్తిని పొగడుతూ వుండాలని ఆదేశిస్తున్నారు. ఇంట్లోనుపనిచేసేటా, జైలులోను, కూడా ఆయన గ్రంథాలు వుంచాల్సిందిగా ఆజ్ఞలు జారీచేస్తున్నారు. రోజుకు మూడు సార్లయినా మావో సూత్రాలను చదవాల్సి వుంటుంది. భోజన భాగ్యం లభింపజేస్తున్నందుకు, తమ బిడ్డల క్షేమంకోసం, ఒకటేమిటి సమస్తమైన నాటికీ ఆయనను అభినందిస్తూ వుండాలి. ఇటువంటి పరిస్థితులను సృష్టించిన చైనా నాయకులు ప్లాటిన్ ఆరాధన వద్దంటుంటే తొలగించడాన్ని బండిస్తున్నారంటే ఆశ్చర్యం లేదు."

ఉన్నత విద్యాభివృద్ధి పరిశీలనకు సంఘం ఏర్పాటైనట్లు

పార్లమెంటులో ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 : ఉన్నత విద్యాభివృద్ధి పరిశీలనకుగాను ఒకసంఘం ఏర్పాటు చేయబడినట్లు విద్యామంత్రి శ్రీ పాగ్లా నేడు లోక్‌సభలో ప్రకటించారు.

బంగేగాక నాగాలాండ్, మిసా, మణిపూర్, ఇంకా ఇతర ఆస్సాం ప్రాంతాలకు ఒక సమగ్ర విద్యాలయాన్ని ఏర్పాటుచేయవలసిన అవసరాన్ని గూర్చి గూడా ఈ సంఘం పరిశీలిస్తుంది.

విశ్వ విద్యాలయాల గ్రాంటుల సంఘము, కేంద్ర విద్యాశాఖ సమష్టిగా ఈ సంఘాన్ని నెలకొల్పినట్లు శ్రీ ఎస్. హబీబ్ ప్రశ్నకు సమాధానంగా శ్రీ పాగ్లా తెలియజేశారు.

పుస్తకప్రియులకో శుభవార్త

25% ప్రత్యేక కమీషను

పాఠక మహాశయుల కోరిక ననుసరించి యీ ప్రత్యేక కమీషను 12 మే 1964 వరకు పొడిగింపబడినది.

సాహిత్య అకాడెమీవారి ప్రచురణలన్నిటికీ ఈ కమీషను ఇవ్వబడుతుంది.

పాకింగు, తపాలా, రైలు ఖర్చులు ఉచితం. ప్రచురణల కేటలాగు ఉచితంగా పంపబడును. ఈ క్రింది అడ్రస్సుకు వ్రాయండి :

సేల్స్ మేనేజరు
సాహిత్య అకాడెమీ
రవీంద్రభవన్
ఫిరోజ్ షా రోడ్డు, న్యూఢిల్లీ-1



ఎలెక్ట్రికల్ సామగ్రి
మీకు ఏమైన కావలసిన యెడల
పేరుగాంచిన ఫరములచే తయారుచేసిన శ్రేష్ఠమైన సామగ్రి నష్టలు యిచేయగలము
ధరలు మీకులాభదాయకం. ఒకసారివిచ్చేయండి
జె. హజారిమల్ & కో,
సర్టిఫైడ్ (వారక్కులకు అధికారముపొందిన డీలర్లు)
126, వైనియప్పనాయక్ వీధి, మద్రాసు-3.
ఫోన్ : 32866, పి. బి. నెం. 2830
(గ్రామ్స్): "HAZARI"
PARAMOUNT

జిమ్మివారి 'లివర్ క్యూర్'

నోటీసు

మా యొక్క ఆఫీసును, వైద్యశాలను 24.4.64 తేదీనుంచి విజయవాడ నుంచి హైదరాబాదు (ఎ.పి.) నకు మార్చుచున్నాము.

మా యొక్క కాతాదార్లందరు యీ విషయమును గమనించి ఇకమీదట తమ ఉత్తర ప్రత్యుత్తరములను హైదరాబాదు చిరునామాకు వ్రాయగోరుచున్నాము.

జిమ్మి వెంకటరమణయ్య & సన్స్,
"మహేంద్ర నివాస్", లేబర్ వెల్ఫేర్ సెంటరు సమీపము, విద్యానగర్,
ముషీరాబాద్ పోస్టు, చిక్కడపల్లి, హైదరాబాదు-20. (ఎ. పి.)

జిమ్మి వెంకటరమణయ్య & సన్స్,
మద్రాసు - 4

సైప్రస్‌లో టర్కిష్ సైప్రియట్లకు క్షమాభిక్ష

అధ్యక్షుడు మకారియోస్ ప్రకటన: పునరావాసానికి కూడా సహాయం

నికోషియా, ఏప్రిల్ 23: టర్కిష్ సైప్రియట్లందరికి అధ్యక్షుడు మకారియోస్ నేడు క్షమాభిక్షను ప్రసాదించారు. గ్రీక్ సైప్రియట్లు తాము నెలకొల్పిన చౌకీలను, అడ్డంకులను అన్నింటిని తొలగించబోతున్నట్లుగూడా ఆయన ప్రకటించారు.

"దేశంలో శాంతి ఏర్పడిన తర్వాత తాము చేసిన తప్పులకు క్షమాపణలు కోరి విచారణ చేయిస్తారేమోనన్న భయంలో టర్కిష్ సైప్రియట్లు కొట్టుకు పోతున్నారు. ఈ క్షమాభిక్షద్వారా వారి ఆ భయాలన్నీ నివారించబడుతున్నాయి" అని అధ్యక్షుడు మకారియోస్ సభానంతరం జారీచేసిన అధికార ప్రకటనలో విశదం చేయబడింది.

టర్కిష్ సైప్రియట్ల పునరావాసానికి గూడా సహాయం చెయ్యడానికి శ్రీ మకారియోస్ తమ సంసిద్ధతను ఇందులో అభివ్యక్తం చేశారు.

"టర్కిష్ సైప్రియట్లు అంకారా ఆదేశాల ప్రకారం పనిచేస్తూనే వుంటారు. వారి పైఖరిలో పట్టుదల అధికం. ఈ విషయాలు వారు తెలుసు. ఇప్పుడు ఈ టర్కిష్ సైప్రియట్లను ఉపయోగించుకొని దేశంలో రక్షణాత్మక చర్యలను, అప్పుడు సైప్రస్ వద్దదూరంలో ఎదుకట్టుకోవలసిన టర్కీ బలగాలనేస్తే అందరికంటే తెలిగ్గా జరగగల పని ఇంకోటి లేదు.

"అయితే సైప్రస్ వ్యవహారాలలో టర్కీ జోక్యం పెట్టుకుంటే, అది అల్పంగా తీసివేయ వ్యవహారం కాదు. ఆ సమయాన్ని ఎదుర్కొనడానికి త్యాగంచేసి ఎదుర్కొంటాం. యుద్ధాక్రమణదారులను పారద్రోలుతాం.

కరావ్‌లాస్‌లో కాల్పులు

నిన్న ఉదయం 10 గంటలకు పాలకుర్చ్ ఉత్తర పిచ్చాలోపున్న కరావ్‌లాస్ అనేచోట పరిసి కాల్పులు ప్రారంభమైనాయి. టర్కిష్ సైప్రియట్లు గ్రీక్ సైప్రియట్ పోలీసులపై కాల్పులు జరిగినట్లు ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది.

క్షమాభిక్షకు టర్కిష్ సైప్రియట్ల స్పందన

టర్కిష్ సైప్రియట్లకు క్షమా భిక్షను ప్రకటిస్తూ అధ్యక్షుడు మకారియోస్ చేసిన ప్రతిపాదనలను టర్కిష్ సైప్రియట్ నాయకులు తిరస్కరించారు. సైప్రస్ విదేశాంగమంత్రి శ్రీ ఓస్మాన్ ఓరెల్ ఈ ప్రకటనను పట్టి విచారపడుతున్నారని అభివర్ణించారు.

అసలు సమస్యను పరిష్కరించడానికి ఇది సరియైన మార్గం కాదు కాబట్టి టర్కిష్ సైప్రియట్ నాయకులు ఈ ప్రతిపాదనను తిరస్కరిస్తున్నారు" అని ఆయన అన్నారు.

ప్రజలపట్ల సభ్య ప్రవర్తన

ఐ. ఏ. ఎస్. ఉద్యోగుల శిక్షణలో పాఠ్యాంశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: ఐ. ఏ. ఎస. శిక్షణలు. ప్రజలపట్ల మర్యాద, సున్నితంతో వ్యవహరించేటట్లు వారి శిక్షణ ప్రణాళికలో ఒక పాఠ్యాంశాన్ని-కోర్సు-చేర్చాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదు పోలీసాంగ సమస్యలపాల సహాయమంత్రి శ్రీ జి. ఎల్. నాథీ నేడు లోక్‌సభలో వెల్లడించారు.

ఉద్యోగుల 'అసభ్య ప్రవర్తనను గురించి పబ్లిక్ ఫిర్యాదులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ నాథీ యీ సంగతి చెప్పారు.

బంధితుల విడుదల, మృతుల కుటుంబాలకు పరిహారం

కెరాన్ దుస్సంఘటనపై పాకిస్తాన్‌కు భారత్ లేఖ: సమితి పరిశీలక బృందం తీర్పు వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: పాక్ సాయుధదళాల అక్రమ చర్యవల్ల ఇటీవల కాశ్మీర్‌లోని పోరువిరమణ్ రేఖవద్ద ప్రాణాలు కోల్పోయిన 14 మంది భారతగస్తీదళ సభ్యుల కుటుంబాలకు పూర్తి పరిహారం చెల్లించవలసిందని భారత్ పాకిస్తాన్ ప్రభుత్వాన్ని కోరింది.

ఈ సందర్భంగా ఒక లేఖను విదేశాంగశాఖ నిన్న పాక్ హైకమీషనర్‌కు అందజేసింది. లేఖసారం నేడే పత్రికలకు విడుదల చెయ్యబడింది.

ఆ దుస్సంఘటనపై అక్కడరాజ్య సమితి ప్రధాన పరిశీలకుని తీర్పును ఆ లేఖలో ఉదహరించి, పాక్ సాయుధదళాల నిర్బంధంలోకి తీసుకొన్న తొమ్మిదిమంది జాతీయ కాన్స్టేబుల్స్‌ను వెంటనే త్రిప్పివంపవలసిందని కోరిందికూడా.

ఏప్రిల్ 21 తేదీన కెరన్ సమీపానకల పోరు విరమణ్‌రేఖ కిటువైపున (భారత్ వైపున) భారత సాయుధ కాన్స్టేబుల్స్ గస్తీ తిరుగుతుండగా చాటుసారిచివున్న పాక్ సైనికులు సడాలుగవచ్చి కాల్పులు జరిపారు. ఫలితంగా వారి అధికారి ఒకరు కాల్పులు కూడా జరుపవలసినది. ఇప్పుడు గస్తీదారులు మాత్రమే మరణిత ప్రదేశానికి తిరిగి రాగలిగారు. తొమ్మిదిమందిని పాకిస్తానీలు తీసుకొని పోయారు. మిగిలినవారి జాడ తెలియదు.

బహుశా మరణించి వుంటారు. సమితి పరిశీలకవర్గం ఈ దుస్సంఘటనపై సుదీర్ఘమైన దర్యాప్తు జరిపి పాక్ సైనికులు చాటునవుండి ఒక్కుమ్మడిగా కమ్మివేశారనడంలో సందేహం లేదన్నది. మరణించిన వారి చేతులు దొరకలేదని సమితి ప్రధాన సైనిక పరిశీలకుడన్నారు.

వారు పరిమితిలోపల ఉన్నప్పుడు, కేవలం ఆత్మరక్షణ కొరకు మాత్రమే కాల్పులు జరపడం లేదే తెలుసు పాకిస్తాన్ చేసినట్లు సమితి బృందం స్పష్టం చేసింది. బందీలను వెంటనే త్వరగా వారికి అప్పగించేయాలన్నదికూడా.

పాకిస్తాన్ ఉల్లంఘనలను భారత ప్రభుత్వం తన లేఖలో నిరసించింది. ఇటువంటి ఇక ముందు జరగకుండా చూడవలసిందని పేర్కొనింది.

చిన్న మొత్తాల పొదుపు బోర్డు

వసూళ్లు తీవ్రతరంచెయ్యడానికి ప్రభుత్వం ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 : చిన్న మొత్తాల సమీకృత సేకరణకుగాను ప్రత్యేకంగా ఒక బోర్డును నెలకొల్పడానికి కేంద్రప్రభుత్వం నిశ్చయించినట్లు తెలిసింది.

ఈ బోర్డును రిజిస్టరు చేయడానికి త్వరలో చర్యలు తీసుకొనబడగలనియాగూడా తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వానికి జాతీయ పొదుపు మొత్తాలను సేకరించే పద్ధతిలో పెల్లడానికి ఉపయోగపడుతుంది.

1962-63 లో చిన్న పొదుపు మొత్తాలక్రింద 73 కోట్ల రూపాయలు వసూలైనాయి. 1963-64 లో రు. 115 కోట్లదాకా వసూలవావన్నదనుకుంటున్నారు.

మారుమూల ప్రదేశాలలో మిగిలిపున్నవారంతో పొదుపు మొత్తాలు వసూలను తీవ్రతరంచెయ్యడానికిగాను ప్రభుత్వం ఈ బోర్డును స్థాపించడానికి పూనిక వహిస్తున్నట్లు తెలియవస్తున్నది.

క్రొత్త మర్ఫీ మోడలు నాలుగు ముఖ్యాంశాలు

- ఆధునిక అలంకరణకు తగ్గట్లు సుందరమైన డిజైనుతో లో-లైను వుడెన్ క్యాబినెట్.
- తళుక్కుమని నాబ్‌లతో ఆకర్షించే అందమైన బాఫిల్-బోర్డు.
- ఆధునిక పద్ధతిలో

గంటల పంచాంగం

శ్రీ క్రోధి నం॥ నిజ చైత్ర శుక్ల మోదశి 1964 సం॥ ఏప్రిల్ 24 శుక్రవారం శ॥ ప్రతిపదతో రా. 8-34; తు. ఫల్గుని ఉ. 7-0; వర్జ్యం ప. 3-57 ల 5-39 వ.

శు॥ సమర్థశి ఏప్రిల్ 25 శనివారం శ॥ పాడ్యతో రా. 9-45; హస్త ప. 8-38; వర్జ్యం సా. 5-14 ల 6-58 వ.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
పరవరి యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి పేయుకునికి
పరాయణము. సరమధర్మవభముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి నం॥ నిజ చైత్ర శుద్ధ మోదశి
శుక్రవారం

రాష్ట్రంలో రైల్వే సౌకర్యాలు

బోనకల్లునుంచి జగ్గయ్యపేటకు రైలుమార్గాన్ని నిర్మించవలసిన అవసరాన్ని కేంద్ర రైల్వేమంత్రి శ్రీ దాసప్ప గుర్తించారని, ఈ విషయాన్ని పరిశీలించి దర్యాప్తు జరిపించడానికి అంగీకరించారని రాష్ట్ర పరిశ్రమలమంత్రి శ్రీ లక్ష్మీ నరసయ్య వెల్లడించారు. ఈ పరిశీలన, దర్యాప్తు పూర్తిలయి ఎప్పటికీ రైలుమార్గం ఏర్పడుతుందో తెలియదు. మధ్యలో ఏ అవాంతరం రాకుండా అన్నీ సక్రమంగా జరిగి త్వరలో ఈ మార్గం ఏర్పాటైనా, ఇది 16 మైళ్ల దూరం మాత్రమే కలిగి, ప్రధానంగా సిమెంటు రవాణాకు ఉద్దేశించిన చిన్న మార్గమేగనుక దీనిని గురించి పెద్దగా సంతోషించవలసిన పని లేదు. ఆంధ్రదేశంలో కొత్త రైలు మార్గాల ఆవశ్యకతను, వాటిని సాధించడానికి ఇన్నాళ్లూ చేస్తున్న ప్రయత్నాలను దృష్టిలో పెట్టుకుని చూచి నట్లయితే, రాష్ట్ర ప్రభుత్వం సాధించే ఈ చిన్న రైలు మార్గం కొండనుత్రవ్వి ఎలుకను బట్టినట్లుగా ఉంటుంది.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని తృతీయప్రణాళికలో చేర్పించడం కోసం రాష్ట్రప్రభుత్వం ఏనాడో కొత్త రైలుమార్గాలను కొన్నింటిని కేంద్ర ప్రభుత్వానికి పంపింది. వాటిలో ఒంగోలు నుంచి నాగార్జునసాగర్ మీదుగా హైదరాబాదుకు, కొత్తగూడెంనుంచి విశాఖపట్టణానికి, నెల్లూరునుంచి మైదుకూరుకు, నంద్యాలనుంచి కాట్పాడికి రైలు మార్గాలు వేయాలన్న ప్రతిపాదనలున్నాయి. ఇందులో ఒక్క రైలుమార్గాన్నికూడా కేంద్రం తృతీయ ప్రణాళికలో చేర్చలేదు. రాజధానిని రాయలసీమతో కలిపే ఒక మీటర్ గేజి, మధ్యాంధ్ర జిల్లాలతో కలిపే ఒక బ్రాడ్ గేజి తప్ప మరోమార్గం ఏర్పడలేదు. ఇక ఉత్తరాంధ్ర జిల్లాలకు రాజధానికి నేరుగా రైల్వే సంబంధం లేనేలేదు.

మూడు ప్రణాళికలు అమలు జరిపినా ఆంధ్రదేశంపట్ల కేంద్ర ప్రభుత్వం రైల్వే అధికారులు ఇంత చిన్నచూపు ఎందుకు చూశారో అర్థంకాదు; మొదటి రెండు ప్రణాళికలలో 1600 కోట్లు, తృతీయప్రణాళికలో 1350 కోట్లు రైల్వేలకు ఖర్చు పెడుతున్నప్పుడు ధనాభావం కారణ మనుకోలేం. ఈ లోగా దక్షిణాదిన సేలం, బెంగుళూరు, విశాఖపట్నం, నల్గొండ, ఉత్తరాదిన వరంగల్ పూరా, విజయ్‌ఘర్, రాబర్ట్స్‌గంజ్-ఘుర్వారా రోడ్డు మొదలైన అనేక మార్గాలు మంజూరై పూర్తి అవుతున్నాయి; ఆంధ్రలో వాల్తేరు మద్రాసు జంటమార్గం మినహా జరుగుతున్న దేమీ లేదు. ఇప్పుడిక కొత్తగా నిర్మించే మార్గాల విషయంలో అస్సాం ఉత్తర బెంగాల్ లకే ప్రాధాన్యమిస్తున్నారు.

ఆంధ్రదేశం పారిశ్రామికంగా వెనుకబడి ఉండటానికి సరైన రైలురవాణా సౌకర్యాలు లేకపోవడం ప్రధాన కారణమన్న సంగతి తెలుసు. పారిశ్రామికంగా అభివృద్ధికి వచ్చిన ప్రాంతాలలోనే ఎక్కువ రైల్వే సౌకర్యాలు కల్పించే కేంద్రం విధానం మారి వెనుకబడ్డ ప్రాంతాలవైపు దృష్టి మళ్ళినదే ఆంధ్రకు మోక్షం లేదు. పారిశ్రామికంగా వృద్ధిలోకి వచ్చే కేంద్రాలను రైల్వే ద్వారా కలుపుతామని కేంద్రం అధికారులు అన్నప్పటికీ, పెద్ద చిన్న పరిశ్రమలతో పాటు పారిశ్రామికంగా ప్రధాన కేంద్రాలవుతున్న హైదరాబాదు, విశాఖపట్నాలను కలుపుతూ రైలుమార్గం వేయాలన్న ప్రయత్నం లేదు. దీని కంతటికీ కారణం ఆంధ్రకు ప్రత్యేక రైల్వేమండలం లేక మూడుమండలాల క్రింద ఉండిపోవడం; మన అవసరాలు ఎవరూ పట్టించుకోక పోవడం. ఆంధ్రప్రాంతమంతా ఒకే మండలంగా ఉండేట్లు మధ్య ప్రాచ్య మండలాన్ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారేగాని, అది ఏమైపోయిందో తెలియదు.

ఈ పరిస్థితిలో ఏనో ఇటువంటి చిన్నమార్గాలు అవసరమైనా, వాటితోనే కేంద్రం ఏదో బరిగించిందని తృప్తిపడక, రైల్వే సౌకర్యాలకు అవసరమైన ప్రత్యేక రైల్వే మండలాన్ని, రాష్ట్రాభివృద్ధి కవసరమైన ఒకటి రెండు ప్రధాన మార్గాలను సాధించేవరకూ రాష్ట్రప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి సడలించరాదు.

మునిసిపల్ కౌన్సిలర్ల పదవీకాలం పొడిగింపు

హైదరాబాద్, ఏప్రిల్ 22: ఎన్నికలు వాయిదాపడినందున ఈ క్రింది మునిసిపాలిటీలలో సభ్యుల పదవీకాలము 1964 జూలై 1 నుండి 1964 అక్టోబరు 1 వరకు పొడిగించబడింది.

అని; కర్నూలు, ఆదోని, అనంతపురం, తాడిపత్రి, గుంతకల్లు, హిందూపురం. కడప, ప్రొద్దుటూరు, పులివెందుల, వెల్దూరు, గూడూరు, ఒంగోలు, బాపట్ల, నరసారావుపేట, తెనాలి, చీరాల, మచిలీపట్నం, గుడివాడ, ఏలూరు, పాలకొల్లు, కాకినాడ, రాజమండ్రి, అమలాపురం, పెద్దాపురం, మండపేట, విజయనగరం, భీమునిపట్నం, అనకాపల్లి, శ్రీకాకుళం, పలాస.

ఈ పురపాలకసంఘాలకు ఎన్నికలు సమగ్ర జిల్లా మునిసిపాలిటీల చట్టము అమల్లోకి వచ్చినతరువాత జరుగుతాయి.

బక్షీకారుపై రాళ్లు రువ్వినవార్త అబద్ధం

శ్రీనగర్, ఏప్రిల్ 22: బక్షీ గులాం మొహమ్మద్ కారుపై బనం రాళ్లు రువ్వినట్లు వచ్చినవార్త అబద్ధమని ఇప్పుడు తెలుస్తున్నది.

ఈ విషయాన్ని బక్షీయే నేడు విశేకరులతో మాట్లాడుతూ అన్నారు.

తన కారుపై ఎవరో రాళ్లురువ్వారన్న వార్త మా ఆయన గట్టిగా ఖండించారు.

రాజ్యసభ సభ్యుని రాజీనామా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: పశ్చిమ బెంగాల్ నుంచి రాజ్యసభకు ఎన్నికై అయినప్పటి శ్రీ దరమ్‌చంద్ సాతీ (కాంగ్రెస్) సమాజం గూడా స్వీకరించకుండా తమ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు. దీనిపై శ్రీ భగవాన్ గుప్త ఒక ధర్మసందేహం లేవదీశారు. దానిపై సభాధ్యక్షుడు డా. రాధాకృష్ణన్, ఆ సభ్యుడు ఏప్రిల్ 16 వ తేదీనాడే రాజీనామా చేసినట్లు విశదం చేశారు.

సంవీక్షణం

కాశ్మీర్ ప్రతిపత్తిలో మార్పుకు

షేక్ అబ్దుల్లా సంకల్పం

* శ్రీ ఇంద్ర మల్‌హోత్ర *

బిహాల్ కనుమ. జమ్మూ కాశ్మీర్‌లను సంధిస్తూనే వేరు చేస్తున్నది

షేక్‌తో వారంరోజులు స్నేహంగా అంటిపెట్టుకొని తిరుగుతూ జమ్మూలోను ప్రకృతి సౌందర్యానికి "పిల్లకాశ్మీర్" గా ప్రసిద్ధి కెక్కిన మూరుమూల మొరటు దేశం కిష్ట్వార్‌లోను ఆయన పట్ల ప్రదర్శింపబడిన ఆదరాభిమానాలను చూచిన తరువాత షేక్ అబ్దుల్లా తనకు నిర్దేశించుకొనున్న సంధానగురించి కొన్ని నిర్ణయాలు చేసుకున్న అసాధ్యమేమీ కాదు.

అఖిల భారత రంగంపై తన ఆంతస్తుకు అనుగుణమైన పాత్ర నిర్వహించేటట్లు ఆయనను ప్రోద్బలం చేయవచ్చునని ఎవరైనా ఆశించి ఉన్నట్లైతే ఆ ఆశను ఇప్పుడు నిరాశ చేసుకొనవలసి ఉంటుంది. జమ్మూ, కాశ్మీర్ రాష్ట్ర పార్టుల్లో అవసరమైతేగింకా సంకుచితమైన పరిమితులలో కేవలం ఒక్క లోయలోకే తన కార్య కలాపాలను సాగించాలని ఆయన దృఢ నిర్ణయం చేసుకున్నట్లు కనిపిస్తుంది.

అది తన విద్యుక్త ధర్మంగా కూడా ఆయన భావిస్తున్నారు. తాను పుట్టి పెరిగిన ప్రజల మధ్య వారి యోగక్షేమానికి మాత్రం పాటుపడాలని ఆయన సంకల్పించుకున్నారు. ఒక చెంప తన భూమికను కాశ్మీరును పరిమితం చేసుకుంటూ మళ్లీ 45 లక్షల మంది జమ్ము కాశ్మీర్ ప్రజల కే కాకుండా 60 కోట్లు భారత పాకిస్తాన్ ప్రజలకొరకు కూడా సేవ చేయాలని షేక్‌అబ్దుల్లా ఉవ్విళ్లూరటం చాలా వివరితంగా కనిపిస్తుంది. కాశ్మీర్ వివాదాన్ని పరిష్కరించటం ద్వారా అసమాన వైషమ్యాలతో అల్లకల్లోలమైన పోయిన ఈ రెండు దేశాల మధ్య "వారధి"గా నిలవాలని ఆయన ఉద్దేశ్యమైనట్లు తోస్తుంది.

* * *

ఇంతకంటే ముఖ్యముగా గమనించవలసిన విషయం ఇంకొకటి ఉంది. కాశ్మీర్ సమస్య పరిష్కృతమైన విషయం కాదని షేక్ భావించటం లేదు. జనాభా వ్యాప్తీకరణను గురించి ఇచ్చిన వాగ్దానం ఇంకా అట్లాగే ఉన్నదని బూజు పట్టి పోలేదని ఇంతవరకు అమలు జరుగకుండా ఉన్న కాశ్మీర్ ప్రజల స్వయం నిర్ణయ హక్కును అమలు జరిపితే తప్ప భారత దేశంతో కాశ్మీర్ చేరిక తాత్కాలికమే గాని ఖరారు కాదని ఆయన పట్టు పట్టుతున్నారు.

శ్రీ నెహ్రూతో జరుగుతున్న సమావేశం ఆయనలో ఒక పాత-తుర్రిణామాన్నికలిగిస్తే తప్ప కాశ్మీర్ చేరికకు తిరుగు లేదని, కాశ్మీర్ భారత అంతర్భాగమనే భారత ప్రాతిపదిక వాదానికి పూర్తి విరుద్ధంగా ఉన్న ఈ వైఖరి నుంచి షేక్ వైదొలగే అవకాశం లేదు.

షేక్ అబ్దుల్లా వాదం ఏమైనప్పటికీ కాశ్మీర్ సమస్య పరిష్కారమైనదో కాలేదో? అనే విషయాన్ని గురించి కేంద్ర నాయకత్వంతో ఆయనకిప్పుడు తీవ్ర వాగ్యుద్ధం జరుగనున్నది. షేక్‌అబ్దుల్లా అభిప్రాయానికి ఏదైనా విలువ ఇవ్వాలా? వద్దా? అనేది, ఢిల్లీ చర్చించి నిర్ణయం తీసుకోవలసిన విషయం. ఆయనతో అసలు విషయం మాట్లాడటమే ఢిల్లీ ఉద్దేశ్యమైతే కొన్ని తప్పని పరిణామాలు ఏర్పడతవి. స్వల్పంగానే అయినా కాశ్మీర్ చేరిక వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చినప్పుడు ఇతర తాత్కాలిక చర్యలనుంచి తప్పించుకునే అవకాశం లేదు.

భారత పాకిస్తాన్‌లను రెంటిని సమంగా సంతృప్తి పరచాలని షేక్‌అబ్దుల్లా కోరుతున్నారు. అంతే కాకుండా ప్రజాస్వామిక పద్ధతుల ద్వారా నిర్ణయించిన కాశ్మీర్ ప్రజల అభీష్టాన్ని అమలు జరపాలని కూడా ఆయన వాంఛిస్తున్నారు. దీనినిబట్టి కాశ్మీర్ సమస్య పరిష్కారానికి ఆయన పెట్టే షరతులు ప్రధానంగా రాష్ట్రంయొక్క ప్రస్తుత రాజ్యాంగ పరిస్థితి లో తీవ్ర మార్పులు ప్రవేశపెట్టదలచినట్లు కనిపిస్తుంది.

అట్లు కాకుండా షేక్‌అబ్దుల్లా సిద్ధాంతాలను కేవలం త్రోసిపుచ్చటం వలన కొన్ని అనాంధనీయ పరిణామాలు జరగటానికి అవకాశం ఉన్నది. కిష్ట్వార్ సర్యటనలో షేక్ పట్ల ప్రదర్శింపబడిన ఆదరాభిమానాలను పరిశీలించినప్పుడు జనవాక్య సేకరణకు సముఖంగా అక్కడ ప్రదర్శితమైన ధోరణి శ్రీ జి.ఎల్. నందా చెప్పుతున్నంత బలహీనంగా లేదు. కాశ్మీర్ లోయలో ఈ భావం మరింత బలంగాఉన్నట్లు నిరూపింపబడవచ్చు.

ఈ ధోరణిని దీర్ఘకాల నిర్బంధంలో ఉంచటం వల్ల ప్రయోజనం లేదని తేలి పోయిన తరువాత—ప్రధానంగా రాజకీయంగానే దెబ్బకు దెబ్బ కొట్టాలి. దేశాన్ని భ్రష్టు చేస్తున్న కొన్ని అవకతవకలను ఇక్కడే ఎదుర్కొనవలసి ఉన్నది.

చాలా కాలం తరువాత—స్వయంగా షేక్ అబ్దుల్లా ప్రధానిగా ఉన్న కాలం గూడా ఇందులో చేరుతుంది—కాశ్మీర్‌లో నుంచి ప్రభుత్వం ఏర్పడ్డదని అనటంలో ఎలాంటి సందేహము లేదు. శ్రీ సాదిక్, ఆయన సహచరులు నుగురు కూడా, ప్రతిభకు, నిజాయితీకి ముఖ్యంగా చెప్పుకొన దగిన వ్యక్తులు. అయితే రాజకీయంగా వారికి తగినంత స్థోమతు లేనట్టు గుర్తించక పోవటం ఘోర తప్పిదమవుతుంది. ఈ లోపం, కాశ్మీర్‌ను ప్రస్తుత

> ఈ వ్యాసం అచ్చు అయ్యే వరకికి షేక్‌అబ్దుల్లా కాశ్మీర్ లోయ ప్రవేశించి ఉంటారు. అక్కడి ప్రజల పై ఆయన ప్రభావం ఎంతగా ఉన్నదీ తెలియటానికి యింకో రోజు పట్టవచ్చు. (షేక్‌అబ్దుల్లా ఈ 18 వ శ్రీనగర్ ప్రవేశించారని, అక్కడి ప్రజలు ఆయనకు బ్రహ్మాండమైన స్వాగతమిచ్చారని వార్త. ఆయన బనిహాల్ కనుమను దాటబోయేముందు ఈ వ్యాసంవ్రాయబడ్డది. —సం.]

శోచనీయ స్థితికి వినజార్చిన పాలకులు జాతీయ మహా సభను పూర్తిగా ధ్వంసం చేయటంతో త్రుప్తిపడకుండా దానికెట్టెలును పట్టుకొని వ్రేలాడుతున్న దాని ప్రత్యక్ష ఫలితమే నన్నది సువిదితం. జాతీయ మహా సభ సముద్ధరణకు నడుము కట్టుకొన గల స్థితిలో శ్రీ సాదిక్ లేరు. జాతీయ మహా సభ స్థానాన్ని తన స్థైలిపైట్ (ప్రెంట్ బర్తీ చేస్తుందని షేక్ అబ్దుల్లా మహా దారుణంగా చెప్పదలచుతున్నారు.

షేక్‌అబ్దుల్లా ప్రసంగాలలో బక్షీగులాం మహమ్మద్ 'అలయన్స్'ను పాలనపై చేస్తున్న విమర్శలంతగా మరేదీ జనాన్ని ఆకర్షించటం లేదు. పునరావాస శాఖను కొత్తగా స్థీకరించిన శ్రీ మహావీర్ త్యాగి, లోగడ ఒక సందర్భంలో బక్షీని మహాత్మాగాంధీ, జవహర్‌లాల్‌నెహ్రూలతో పోల్చి ఉన్నందు వల్ల షేక్ అబ్దుల్లా ఇప్పుడు ఆ విషయాన్ని జనానికి జ్ఞాపకం చేసి కొత్త మంత్రిని అపహాస్యం చేస్తున్నారు.

ఈ పరిస్థితిలో షేక్‌తో రాజకీయంగా పోరాటం సాగించటం సులభం కాదు. రాజకీయ పోరాటం అన్నది సమర్థంగా పని చేయనప్పుడు ఇతర పద్ధతులను అనుసరించటం పరిపాటిగా ఉంది. వాటి ఫలితాలు తరచు ప్రమాదభూయిష్టంగా ఉండటంగూడా మనము చూస్తూనే ఉన్నాము. కాటిన్యం వహించవలసి వచ్చినప్పుడు దానిని కొనవరకు సాగించటమే మంచిదని చెప్పటం వంటి ఈ అంశం పై అధికంగా చెప్పవలసిందేమీ లేదు.

షేక్ ప్రమాదాన్ని ఎదుర్కొనటంలో ముఖ్యమైన ఇంకో ప్రతిబంధకం కూడా ఉంది. భరతమండలిలో కాశ్మీర్, నిరంతర సమస్యగా కొనసాగుతూ ఉండటం, పాకిస్తాన్‌తో సయోధ్యకు భారతదేశం దేవుళ్లాడటం అబ్దుల్లా ముప్పు మనస్థితిపుటించడానికి అడ్డు తగులుతున్నది. ఒక సమస్యను అంతర్జాతీయంగా బయలు దేరదీసి అదే సమయంలో అంతరంగికి వ్యవహారాలను దానిని తిరుగులేదిగా పరిష్కరించవచ్చునని చెప్పటం మూలంగా ఈ విపరీతపరిస్థితిని కాశ్మీర్‌లో సమస్యయించుకోలేక పోతున్నాడంటె అందుకు వారిని అనవలసిన పని లేదు.

షేక్ మాటల్లో ఈ సమస్య పరిష్కరింపబడిన పక్షంలో సమితి పరిశీలకులు యిక్కడ చేస్తున్న పని ఏమిటి? "మే 5 న మీరు భద్రతా మండలిలో దేనిని గురించి వాదించబోతున్నారు?" అయిన వేసినది పదిహేను ప్రసంగాల్లోను ఈ అంశం ప్రస్తావింపబడినప్పుడల్లా ప్రజలు ఉత్సాహంతో హర్షధ్వానాలు చేశారు.

భారత దేశం సమితిని లక్ష్యం చేయరాదని నిర్ణయించటం వల్ల తటస్థించగల ఇరకాటాన్ని, చిక్కులను భారతు చేయని వారితో ఈ విలేఖరి ఏకీభవించాడు.

కాశ్మీర్ సమస్య పరిష్కారమై పోయిందని చెపుతూ, మళ్లీ సర్దార్ స్వరణ్ సింగ్, శ్రీ కె.వి. భూట్పాల మధ్యగరిడీలు ప్రారంభించ జేయటం లేదా చాగ్లాను ఆదరా లదరా న్యూయార్కుకు పంపి అయిన ప్రతిభను ప్రదర్శించ జేయటం లాంటి చర్యలను కాశ్మీర్ ప్రజలు అర్థం చేసుకుంటారని ఆశించటం ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్య మయ్యే పని కాదు.

ఈ క్లిష్ట పరిస్థితి బాధాకరంగా ఉంది. అయితే కాశ్మీర్‌లో నేడు సమస్య ఎదుర్కొంటున్న సమస్యలోని ఒక భాగాన్ని అతి స్పష్టంగా ప్రతిబింబిం జేస్తున్నది. ఈ సమస్యలోని ఇంకోభాగం కన్నుకన్నుగా పేర్కొనదగి ఉన్నది. దేశం ఎలాంటి విధానాన్ని అనుసరించగోరుతున్న దానిని స్పష్టంగా యోచన చేసి శీఘ్రంగాను, క్షుణ్ణంగాను అమలు జరపవలసి ఉంటుంది.

కేంద్ర ప్రభుత్వం లోగడ అనిశ్చితంగాను తటపటాయింపుతోను, అరమరికలతోను వ్యవహరించి ఉన్న ఫలితాన్ని దేశం కాశ్మీర్‌లో ఇంకా అనుభవిస్తూనే ఉంది. అదే వైఖరి పునరావృతం కావటం జరిగితే దేశానికి ఇంతా అంతా గాని ముప్పు తప్పదు.

—స్టేట్స్‌మన్ సౌజన్యంతో—

శాసనసభలో కమ్యూనిస్టు పార్టీకి కొత్త నాయకుడు

సుందరయ్యస్థానే మరొకరి ఎన్నికకు ఆదేశం

హైదరాబాద్, ఏప్రిల్ 22: ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రధాన ప్రతిపక్షముగా వుంటున్న కమ్యూనిస్టుపార్టీ శ్రీ పి. సుందరయ్య స్థానే కొత్త నాయకుని ఎన్నుకుంటుందని భారత కమ్యూనిస్టుపార్టీ, ఆంధ్రప్రదేశ్ సమితి కార్యదర్శి శ్రీ యన్. రాజశేఖరరెడ్డి ద్వారా తెలిసింది.

జాతీయసమితి పార్టీమండలి సస్పెండ్ చేయబడిన శ్రీ సుందరయ్య స్థానే కొత్త నాయకుని ఎన్నుకొనవలసి దిగా శాసనసభా కమ్యూనిస్టుపార్టీని ఆదేశిస్తున్నట్లు నేడు పత్రికావిలేఖరులతో శ్రీ రాజశేఖరరెడ్డి చెప్పారు.

రాష్ట్రశాసనసభలో 'రైట్స్ గ్రూపు'కు మెజారిటీ వుందని మొత్తము పార్టీ సభ్యులు 52 మంది లో తమని బలపరచేవారు 30 మంది వుంటారని, పరిషత్ సభ్యులు 6 గురిలో 4 గురు తమవర్గాన్ని బలపరచవచ్చని శ్రీ రాజశేఖరరెడ్డి అంటున్నారు.

విజయవాడ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ నిర్మాణముతో సంవత్సరం పైగా సాగుతున్న విచ్ఛిన్న చర్యలు అత్యున్నతస్థాయినందుకున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పుడు 'పోటీపార్టీ' ప్రత్యక్షముగా ఏర్పడిందన్నారు.

"పలిక అనేకవిధాలుగా కమ్యూనిస్టుపార్టీకి నష్టదాయకమైనప్పటికీ ఒక లాభము స్పష్టముగావుంది. అది పోటీపార్టీ తన అభిప్రాయాలను ఇక బహిరంగంగా వెల్లడించవలసి వుంటుంది. ఇక పార్టీలో ఒకటి చెప్పడానికి, బయట మరొకవిధంగా ఆచరించుటకు వీలు లేదు" అని శ్రీ రాజశేఖరరెడ్డి చెప్పారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ చైనా దురాక్రమణకు వ్యతిరేకంగా తాము ప్రభుత్వానికి ఇస్తున్న మద్దతు పార్టీలో చీలికకు ఒక కారణమని శ్రీ రెడ్డి అన్నారు.

ప్రదేశ్ సమితి రేపటినుండి అక్కడ సమావేశముగానున్నట్లు వేరాటుదారులు ఏర్పాటు చేసిన విజయవాడ సమావేశానికి పోజరైన పార్టీ సభ్యులపై తీసుకొనవలసిన చర్య నిశ్చయించబడుతుందని ఆయన తెలియజేశారు. ప్రదేశ్ పార్టీ మహాసభ లగన్పులో జరుగుతుందన్నారు.

మొత్తము 30 వేలమంది సభ్యులలో 20 వేలమంది 'పోటీపార్టీ' బలపరుస్తున్నట్లు శ్రీ సుందరయ్య చేసిన ప్రకటనను ఖండించి మూడింట రెండువంతులు తమ వెనకాలే వున్నట్లు శ్రీ రాజశేఖరరెడ్డి చెప్పారు.

హెన్రీ ★ ★ కార్ల్ ఆండర్సన్

హెన్రీకి లోశ్వాస వచ్చింది. దారం ఉండలు మరిపోక తెమ్మన్నాడి అమ్మ. లోశ్వాస పెచ్చింది హెన్రీకి. దారం ఉండలో ముక్కుకు ముడేసేశాడు హెన్రీ.

ప్రచారకదళాల శిక్షణకు ఆశ్రమాలు

భారత్ సేవక్ సమాజ్ యోచన

విజయవాడ, ఏప్రిల్ 22: జాతీయ ప్రచారకదళాలకు శిక్షణ ఇచ్చేనిమిత్తము భారతసేవక్‌సమాజము అనేక ఆశ్రమములను స్థాపించదలచుకున్నట్లు కార్యకర్తలకు అక్కడ బహుళప్రయోజనకరమైన శిక్షణ ఇవ్వబడుతుందని, వారికి కనీస సాధనసంపత్తిని సమకూర్చుటకు, ఆర్థిక అవసరాలను సమకూర్చుటకు యత్నములు జరుగుతున్నాయనీ కేంద్ర భారత్ సేవక్‌సమాజ్ కార్యదర్శి శ్రీ చక్రధారి అగర్వాల్ చెప్పారు.

అన్నాయంగా పెరిగిన ధరలకు వ్యతిరేకముగా వాడకుదార్లతో ప్రతిఘటనశక్తిని పెంపొందించి, వాడకుదార్లు సహకారసంఘాలను ఏర్పాటుచేసేనిమిత్తము జాతీయ వాడకుదార్ల సమ్మేళనం ఆధారమగా ఒక మండలిని ఏర్పాటుచేయదలచినట్లు సమాజము కార్యకర్తల సమావేశములో మాట్లాడుతూ శ్రీ అగర్వాల్ చెప్పారు.

అల్పసంఖ్యాకులపట్ల పాకిస్తాన్ అనుసరిస్తున్న విధానము కాశ్మీర్ పరిస్థితిని గూర్చి షేక్ అబ్దుల్లా బహిరంగ ఉపన్యాసాల ఫలితముగా మన ఉద్దేశము బలపడుతున్నందుకు శ్రీ అగర్వాల్ తమ విచారాన్ని వెల్లడించారు.

ధరలనుపెంచి, రక్షణక్షేమికి దెబ్బతీసే చర్యలకు దిగేవారిని తీవ్రంగా నిరసించారు.

కాశ్మీరులో అనేకమంది ముస్లిములు దీక్షతో భారత్ సేవక్‌సమాజములో పనిచేస్తున్నట్లు శ్రీ అగర్వాల్ తెలియజేశారు.

శాసనసభ్యుడు శ్రీ కాకాని వెంకటరత్నం స్వాగతము చెప్పారు.

సిలైట్‌లో కార్మిక వర్గంపై దౌర్జన్యం

500 మందికిపైగా పరారీ

కరింగంజ్, ఏప్రిల్ 22: తూర్పు పాకిస్తాన్‌లోని లేయాకు తోటల్లో పనిచేస్తున్న కార్మికులు దాదాపు ఒక 500 మంది పాకిస్తానీ రౌడీల బాధలు పడలేక భారత్‌కు పారిపోయి వచ్చారు.

ఈ రావడంలో వారు అక్కడి తమ ఉద్యోగాలను వదిలిపెట్టి, కొండలు, అడవులుదాటి భారత్‌లో ప్రవేశించారు.

ఇక్కడికి చేరిన అనంతరం భారత్ పోలీస్ ఉద్యోగులతో తమగోడు వివరించుకుంటూ, పాకిస్తాన్ దుండగులు తమ సర్వస్వాన్నీ దోచుకున్నట్లు విన్నవించుకున్నారు.

వీరికి ఆశ్రయం కల్పించేందుకు తాత్కాలికమైన శిబిరం ఒకటి ఏర్పాటు చేయబడింది.

జంటనగరాల్లో బియ్యం పరిస్థితి

జిల్లా కలెక్టరు వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 22: జంటనగరాలలోని మా దుకాణాలలో బియ్యం నిల్వలు తగినంతగా వున్నాయని, ఇంకా సరుకు వస్తూనే వున్నదని హైదరాబాద్ జిల్లాకలెక్టరు శ్రీ పి. వి. రత్నం నేడు పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

నగరములో సహకార సంఘాలద్వారా నడుస్తున్న 55 తో కలిపి 160 దుకాణాల ద్వారా వున్నట్లు వారాంతంలోగా మరో 20 ప్రారంభమవుతాయని ఆయన తెలియజేశారు.

ఈ దుకాణాలకు రోజుకు 5 క్వింటాళ్ల అక్కుళ్లబియ్యం సరఫరా చేస్తున్నట్లు కిలో 48 పైసల చొప్పున 250 మందికి అమ్ముతున్నట్లు జిల్లా కలెక్టరు చెప్పారు. ఈ దుకాణాలను 9 గంటలలోగనే బియ్యాన్ని తీసుకొనుటకు వీలుగా ఉదయం 7 గంటలకే తెరుస్తారని అన్నారు.

ఆహారధాన్యాల చిల్లరవర్తకులు, కిరాణా వర్తకుల సంఘాలతో సంప్రదించి అక్కుళ్లతోనవో నిర్ధారకాల బియ్యానికి నిర్ణీత ధరలను నిర్ణయించినట్లు కూడా కలెక్టరు వెల్లడించారు.

క్వింటాల్ బియ్యానికి నిర్ణయించిన ధరలు ఇలా వున్నాయి అక్కుళ్లు రు 64; కిలో బియ్యం రెండవరకం రు 68 లు, కిలో మొదటిరకము రు 70 లు; అతిసన్నాలు వరంగల్లు కిలోబియ్యం రు 76 లు.

ఈ ధరలకు మించి అమ్మినవారు ప్రాసిక్యూషన్‌కు బాధ్యులవుతారు. దాదాపు 3,500 చిల్లర వర్తకులు ఈ ధరలను తమ దుకాణాల్లో ప్రదర్శించాలి. వీరిలో చాలామంది ఫెడరేషన్ సభ్యులుగా వుంటున్నారు.

హైదరాబాద్‌లో చిల్లరవర్తకులకు క్వింటాల్ రు 64 లు చొప్పున నిజామాబాద్ అక్కుళ్ల బియ్యం సరఫరా చేస్తున్నారు. నిజామాబాద్‌జిల్లా టోకువర్తకులు సిండికేట్‌గా నిర్వడి హైదరాబాద్‌లోని తమ గిడ్డంగులకు బియ్యం సప్లయిచేస్తున్నారు.

ప్రస్తుతము ప్రభుత్వము నిర్ణయించిన ధరలకు బియ్యం అమ్ముతున్న దుకాణాలు హైదరాబాద్‌లో 200 లు, సికింద్రాబాద్‌లో 50 వరకు వున్నాయి. ఇప్పటికు జంటనగరాల్లో బియ్యం పుష్కలంగా వున్నందున మిగిలినవారు కూడా ఈధరికి రావచ్చును.

ప్రభుత్వము నిర్ణయించిన ధరలకు కట్టుబడి వుండుటకు తమ దుకాణాల్లో వున్న 3,500 క్వింటాల్సు బియ్యాన్ని విడుదల చేయుటకు టోకువర్తకులు అంగీకరించినట్లు జాయింట్ కలెక్టరు శ్రీ అంజద్ అలీ తెలియజేశారు.

చక్కెరకోటా తగ్గింపు

హైదరాబాద్, ఏప్రిల్ 22. కేంద్ర ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చే పంచదార కోటా 14 వేల టన్నులు తగ్గింది అందువలన జంటనగరాల కోటాకూడా తగ్గిస్తున్నట్లు నేడు జిల్లా కలెక్టరు తెలియజేశారు

వెలకు 2100 టన్నులకు బదులు 1690 టన్నులు మాత్రమే ఇస్తున్నందున జంటనగరాల్లో చక్కెర కొరత ఏర్పడిందన్నారు

అంతేగాక పంచదార ధరల్లో తేడాలు వుంటున్నాయనీ, నగరానికి వైజాగ్ సుగర్ ఫ్యాక్టరీ నుండి, ఇతర ఫాక్టరీలనుండికూడ సరఫరా అవుతోందని కొత్తగా అమదాలవలస, సామర్లకోట ఫాక్టరీలనుకూడా చేర్చారని అన్నారు వైజాగ్ షుగర్ ఫాక్టరీ ధరకు అవకాశమిస్తే తదితర ఫాక్టరీల ధరలకు టన్నుకు రు 8-50 లు తేడా వుండన్నారు.

మాజీ బి. డి. ఓ. కు కఠిన శిక్ష

భాస్రా, ఏప్రిల్ 22: శరణ్ జిల్లాలో రఘునాథ్ పూర్‌లో బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరుగా (బి. డి. ఓ. గా) పనిచేసి వున్న నూఖదేవ్ బెహ్రాకు ఛాప్రా సెషన్స్ జడ్జి 4 సంవత్సరాల కఠిన కారావాసం, 5 వేల రూపాయల జరిమానా, జరిమానా చెల్లించనిపక్షంలో ఇంకో సంవత్సరం కఠినశిక్షను శిక్షగా విధించారు.

అవినీతి నిరోధకచట్టం క్రింద ఈ శిక్ష విధించబడింది.

1957 అక్టోబర్ 1958 డిసెంబర్ నెలలమధ్య ఇతరు బ్లాక్‌భవనాల నిర్మాణం. దానికి సంబంధించిన ఇళ్ల నిర్మాణం సందర్భంలో 53 వేల రూపాయలు కైంకర్యం చేసినట్లు ఇరవైన్నై ప్రాసిక్యూషన్ వారు నేరారోపణచేశారు.

ఇతనికి ఇందులో తోడ్పడిన వేరొకిగాను మరో ముగ్గురికీకూడా

బ్రహ్మానందరెడ్డి ఎన్నికపై దావా

విచారణ ప్రారంభం

(స్వకీయ సంవాదకుడు)

గుంటూరు, ఏప్రిల్ 21: పిఠాపురం నియోజకవర్గమునుండి శాసనసభకు శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి ఎన్నిక చెల్లదనీ శ్రీ చదలవాడ నుబ్బారావు దాఖలుచేసిన ఎన్నిక దావా విచారణను శ్రీ ఎ. శ్రీనివాసాచారితో కూడిన ఏకసభ్య ఎన్నికల ట్రిబ్యునల్ నేడు ప్రారంభించినది.

శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి పై నియోజకవర్గంనుండి 563 ఓట్ల మెజారిటితో ఎన్నికయ్యారు. ఎన్నికలో స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి నిలిచారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ ఎన్నికకోసం లంచమిచ్చారనీ, అనేకమంది పాల్పడ్డారనీ తమ అధికార హోదాను దుర్వినియోగం చేశారనీ శ్రీ చదలవాడ నుబ్బారావు తమ పిటిషన్‌లో ఆరోపించారు. ఎన్నికకు సంబంధించిన కొన్ని అక్రమాలను ఉదహరించారు. శ్రీ చంద్రమౌళి న్యాయముగా ఎన్నికయినట్లు ఎన్నిక ప్రకటించినట్లు కూడా శ్రీ నుబ్బారావు తమ పిటిషన్‌లో ఆరోపించారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నికను త్రోసివుచ్చి శ్రీ చంద్రమౌళి ఎన్నికయినట్లుగా ప్రకటించవలసిందని ట్రిబ్యునల్‌ను కోరారు.

శ్రీ నుబ్బారావు దాఖలు చేసిన పిటిషన్‌లోని అంశాలను శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి తమ 'కౌంటర్'లో బలపరచారు.

ప్రథమ ప్రతివాది శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ 'ప్రతి సమాధానం' (కౌంటర్)లో పిటిషనర్ దాఖలు చేసిన ఆరోపణలన్నిటిని నిరాకరించారు, ఈ ఆరోపణలన్నీ అల్పమైనవనీ, ద్వేషబుద్ధితో చేసినవనీ తెలియజేశారు, ఏలాటి సంతర్పాలకు పాల్పడకుండా న్యాయంగా ప్రవర్తించవలసిందని చట్టముప్రకారము తాను చా. అప్పకుండా ఎన్నికను జరిపించవలసిందిగా తమ నియోజకవర్గపు ఓటర్లకు తమను ఎన్నుకోవాలని అడేశారు తమను ఎన్నుకోవాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ 'ప్రతి సమాధానం' లో పేర్కొన్నారు.

ఎన్నికల ట్రిబ్యునల్ నేడు ఇద్దరు సాక్షులను విచారించిన. పిటిషనుదారుడు 58 మంది సాక్షులను పేర్కొన్నాడు. ఈ వెళ్లిన వ తేదీవరకు (అనాటితోసహా) ఎన్నికల ట్రిబ్యునల్ సాక్షులు చెప్పేదానిని, వారిపై ఉపసీ క్రాసువిచారణలను నిలుపుతుంది. విచారణ ప్రతిరోజు ఉదయం 8-30 నుండి 12-30 గంటలవరకు జరుగుతుంది.

శ్రీ బ్రహ్మానందరెడ్డి తంపున శ్రీయుతులు జి. బి ఏ రావు, కె ఎ. రమణాధరెడ్డి, బి బాలముకుందరెడ్డి (హైదరాబాద్)గార్లు హాజరయినారు. శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి తరపున శ్రీ ఎం. బి. రామశర్మ, పిటిషనర్ తరపున శ్రీయుతులు పి. లింగయ్య చౌదరి పి ఎ. కాదరి (హైదరాబాద్),ఎం. సుందరశేషరావు (గుంటూరు) గార్లు హాజరయినారు.

ప్రభుత్వ పాఠశాలల్లో క్రమశిక్షణా లోపం

ఉపాధ్యాయులపై శ్రీ సంజీవరెడ్డి విమర్శ: పరిశీలన అవసరమని వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 21: ప్రభుత్వ, స్థానిక సంస్థల సర్వీసులలోని ఉపాధ్యాయులు తమ బాధ్యతలను గుర్తించకుండా వ్యవహరిస్తున్నారనీ, ఈ పాఠశాలలలో విద్యా ప్రమాణం ఎందువల్ల దిగజారిపోతోందో పరిశీలించాలని నిన్న ఇక్కడ మాంటిస్సోరి పాఠశాల రెండవంతస్థు శంకుస్థాపన సభకు అధ్యక్షత వహిస్తూ మాజీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

ఈ సందర్భంగా పాటశాల సప్తమ వార్షికోత్సవంకూడా జరిగింది. డా॥ కె. అచ్చమాంబ స్వాగతం చెప్పారు.

డాక్టర్ కె. అచ్చమాంబ స్వాగతం చెప్పారు.

పాటశాల నిర్వాహక సంఘాధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి వెంకటేశ్వరరావు శ్రీ సంజీవరెడ్డికి మంత్రి శ్రీ ఎం.ఆర్. అప్పారావుకు సంఘ కార్యదర్శి శ్రీ కె.వి.ఎస్. ప్రసాదరావు సన్మాన పత్రం సమర్పించారు.

శ్రీ అప్పారావు మాట్లాడుతూ అత్యంత క్రమంగా ఎంతో అభివృద్ధిని సాధించినందుకు పాటశాల నిర్వాహకులను అభినందించారు. విద్యార్థులను ఎస్.సి.సి. లో చేరవలసిందని ఆయన కోరుతూ, అందువల్ల క్రమశిక్షణ అలవడగలదన్నారు.

శ్రీ సంజీవరెడ్డి రెండవ అంతస్తుకు శంకుస్థాపనచేస్తూ తాము పాటశాల విషయాన్ని దీక్షగా గమనిస్తున్నామని మన రాష్ట్రంలోని మంచి పాటశాలలలో ఇది ఒకటని అన్నారు.

"రాష్ట్రంలో అనేక ప్రభుత్వ పరిషత్తులు, పురపాలకసంఘాల పాటశాలలు ఉన్నాయి కాని వీటిలో క్రమశిక్షణ కనిపించడం లేదు. ప్రయివేట్ పాటశాలలకన్నా ఖర్చు ఎక్కువే అవుతోంది. కాని ఫలితం అంతగా లేదు. విద్యార్థులకు, అధ్యాపకులకు సంబంధం లేదు. ఉపాధ్యాయులు తమ బాధ్యతలను గుర్తించకుండా వ్యవహరిస్తున్నారు. ఇంతగా ఎందువల్ల ప్రభుత్వ పాటశాలల్లో ప్రమాణం ఎందుకు దిగజారి పోతోందో పరిశీలించాలి. ఇందుకు అధ్యాపకుల బదిలీలు కారణమన్నారు. అదొక్కటే కారణం కాదు. ప్రభుత్వం పరిషత్తు అనే సరికి మనుషులు యాంత్రికంగా పని చేస్తున్నారే కాని తమ విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించడం లేదు. ప్రయివేటు పాటశాలలు బాగా నడుస్తుంటే కోట్లాది ఖర్చు పెడుతున్న ప్రభుత్వ పాటశాలలు ఎందుకు దెబ్బతింటున్నవో ఆలోచించాలి. ఈ స్థలాన్ని భవనంతో పాటశాలకు 50 ఏళ్ళు కౌలుకివ్వడానికి ప్రభుత్వం నిశ్చయించడం సంతోషం. ఈ స్థలం ఇంత వరకు మద్యపాన నిషేధశాఖ ఆధీనంలో ఉంది. ఇదివరలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కొక పబ్లిక్ స్కూల్‌ను పెడితే దానికి రు. 10 లక్ష గ్రాంటు ఇవ్వాలని గత జనవరిలో ప్రభుత్వం నిశ్చయించింది.

"పాటశాలకు వనరిగ్రహం ఉండడం ఎంతో ఆనందం. ఈ సౌకర్యం బాలికలకు భావిజీవితంలో ఎంతగానో ఉపకరిస్తుంది. స్థానిగా ఇతర గ్రామాల పిల్లలకు కూడా చదువుకునే అవకాశం ఏర్పడుతుంది.

"ప్రజాహిత కార్యక్రమాలకు ప్రభుత్వ సహకారం ఉంటుంది. ఇలాటి పాటశాలలు జిల్లాకొకటి వుండునయినా ఏర్పడాలి."

ప్రిన్సిపాల్ శ్రీమతి వి. కోటేశ్వరమ్మ నివేదిక సమర్పిస్తూ ఇంతవరకు రు.212వేలు ఖర్చుతో భవన నిర్మాణం జరిగిందనీ, 1700మంది విద్యార్థులు చదువుతున్నారనీ, 60 మంది సిబ్బంది పనిచేస్తున్నారని అన్నారు.

పొట్టి శ్రీరాములు తపాలా బిళ్లలు

ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 22: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి శ్రీ పొట్టి శ్రీరాములుగారి పేరట తపాలాస్టాంపుముద్ర, ముద్రించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతామని ఇవాళ పత్రికా ప్రతినిధులతో సచివాలయంలో మాట్లాడుతూ చెప్పారు.

కర్నూలు, గుంటూరు, నెల్లూరు మెట్ట తాలూకాలలో ఒక కొత్త జిల్లాను ఏర్పాటు చేసే విషయమై ప్రభుత్వ పరిశీలనలో వున్నదనీ మూడవ ప్రణాళిక అభరికుగాని ఇది ఒకరూపాయి దాల్చదని అన్నారు.

మూడు నాలుగు జిల్లాల్లో కొన్ని నర్సుబాట్లు జరుగనవసి వుందని అన్నారు. సమాజాభివృద్ధి మండలాల సంఖ్యను తగ్గించే విషయమై కేంద్రమంత్రి శ్రీ దేశాయ్‌తో ఇవాళ సమాలోచనలు జరిపామని ఇవాళో రేపో ఒక నిర్ణయానికి వస్తామని చెప్పారు,

హోటళ్లలో తినుబండారాల ధరలు హెచ్చింపు సందర్భములోకూడా అవి తగ్గించడానికి ప్రయత్నము చేస్తామని, ఆహార పదార్థాల కల్తీ విషయమైకూడా తీవ్రచర్య తీసుకుంటామని ఆయన అన్నారు.

మునిసిపాలిటీల బిల్లు పరిశీలన సంఘం

విజయవాడ, ఏప్రిల్ 22: మునిసిపాలిటీల బిల్లు పరిశీలన సంఘం ఏప్రిల్ 27 నుండి మే 1 వరకు హైదరాబాద్‌లో సమావేశమై బిల్లును పరిశీలించనున్నారు. 29 వ తేదీన పురపాలక సంఘాధ్యక్షుల మండలి ప్రతినిధులను విజయవాడ పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్. యం. ఎ. ఖుద్దూస్‌ల అభిప్రాయం వింటారు.



బ్రిటిష్ ప్రధాని శ్రీ అలెక్ డగ్లస్-హోం యూరపియన్ కొనుగోలుదారుల సమాఖ్య ప్రతినిధుల సమావేశంలో ఈనెల 9 న ప్రసంగించారు. పశ్చిమ యూరప్ ప్రతినిధులతోపాటు, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, భారత్, ఇజ్రేల్, జపాన్‌ల ప్రతినిధులుకూడా హాజరైనారు. అంతకుముందే మహాసభకు ప్రారంభంచేశారు.

గ్యానినాయకత్వంలో గ్రీకు, టర్కీ పటాలాలు

సైప్రస్‌లో శాంతి సైన్యం సామర్థ్యంతో పనిచేయాలంటే అవసరమని థాంట్

సమితి కార్యాలయం, ఏప్రిల్ 22: సైప్రస్‌లోని సమితి సైన్యం సామర్థ్యవంతంగా పనిచేయాలంటే అచ్చటి గ్రీకు, టర్కీ పటాలాలు సమితి సేనాని జనరల్ పేంగ్యాని సర్వాధిపత్యం క్రింద పనిచేయాలని సమితి కార్యదర్శి ఉథాంట్ నిన్న ఇక్కడ పత్రికాగోష్ఠిలో ఉద్ఘాటించారు.

సమితివల్ల ప్రయోజనం ఉండే పరిస్థితులు కొన్ని, లేనివి కొన్ని ఉన్నాయని సైప్రస్ సమస్య ఈ రెంటికి మధ్య ఉన్నదని ఆయన వ్యాఖ్యానించారు.

సమితి శాంతిసేన అన్ని సమస్యలను పరిష్కరించగలదని ఆశించరాదని ఆయన హెచ్చరించారు. ఈ సమస్యకు సంబంధించిన పక్షాలన్నీ యిచ్చుకునే ధోరణిని ప్రకటిస్తే సైప్రస్ సమస్య శాంతియుతంగా పరిష్కారం కాగలదని ఆశిస్తున్నామని ఆయన తెల్పారు.

నికోషియాలో సైన్యం కృషికి అంతరాయం

నిన్న శాంతి సేనాధిపతి జనరల్ పేంగ్యాని నికోషియాలోని ఒక కీలక ప్రాంతంలో తుపాకీ స్థావరాలు, ఆయుధాలను తొలగింపచేసే పనిని ప్రారంభించారు. ఈ ప్రాంతంలో ఆయన సైన్యం శాంతి బాధ్యతను స్వీకరించే పథకాలు వేసుకున్నది.

నిన్న జనరల్ గ్యాని సైప్రస్ అధ్యక్షుడు ఆర్చిబిషప్ మకారియోస్‌ను కలుసుకున్నారు. ఉదయం జరిగిన సమావేశంలో గ్రీకు, టర్కిష్ సైప్రియట్ రియోజాప్ అధికారులు పాల్గొన్నారు.

నిన్నరాత్రికి నికోషియాకు పడమరగా ఉన్న అవరోధాల తొలగింపును పూర్తిచేయాలనుకున్నారు. కాని వారి ఏర్పాట్లు భగ్నమైనాయి.

మొన్నటి సంప్రతింపులను గురించి శ్రీ థాంట్‌కు పూర్తి నివేదిక పంపబడిందని సమితి ప్రతినిధి ఒకరు తెల్పారు.

అక్కడక్కడా కొద్దిపాటి కాల్పులు తప్పించి సైప్రస్ మొత్తంమీద ప్రశాంతంగా ఉన్నదని ప్రతినిధి చెప్పారు. రైబీరియా కమిషనర్ ప్రాంతంలో వరుసగా 10 వ రోజున కాల్పులింకా జరుగుతున్నాయని ఆయన తెల్పారు.

తెల్లవారి ఆధిపత్యం రద్దుకు హింస తప్పనిసరి

కోర్టువిచారణలో దక్షిణ ఆఫ్రికా నాయకుల ప్రకటన

ప్రిటోరియా, ఏప్రిల్ 20: శ్వేత జాతీయుల ఆధిపత్యాన్ని తొలగించటం తమ లక్ష్యమని, ఆ లక్ష్య సాధనలో హింసాకాండలు తప్పనిసరి అని తాము భావించవలసి వచ్చిందని ఇద్దరు ఆఫ్రికన్ నాయకులు నెల్సన్ మండెలా వాల్టర్ సిసులూ నే డిక్కడ కోర్టు విచారణలో వెల్లడి చేశారు.

నెల్సన్ నిషేధింపబడిన ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెసుకు నాయకునిగా ఉండేవారు "మేము తక్కువ వారమని వప్పుకోవటమో లేక హింసాకాండలో పోరాటం సాగించటమో తప్ప గత్యంతరం లేకపోయింది. మేము రెండవదానిని ఎన్నుకున్నాం." అని ఆయన చెప్పారు.

సుమారు 200 సంఘటనలల్లో విద్రోహచర్యలు ముప్పగు హింసాకాండలకు పూనుకున్నట్టు నెల్సన్ మరో ఎనిమిది మందిపై ఆరోపణలు చేయబడినాయి.

తమ కాంగ్రెసు 1949 వరకు అహింసా విధానాన్నే అనుసరిస్తూ వచ్చింది, 1960 లో ఇది నిషేధింపబడింది, అయినప్పటికీ రహస్యంగా కార్యకలాపాలను సాగించటానికి నిశ్చయించుకున్నామని నెల్సన్ తెల్పారు.

ప్రభుత్వం హింసా విధానాన్ని అనుసరిస్తున్న ఫలితంగా 1961 లో ఆఫ్రికన్ నాయకులు కూడా హింసాకాండలకు దిగవలసి వచ్చిందని ఆయన చెప్పారు.

సగర కాంగ్రెసు సంఘం నూతన కార్యనిర్వాహకులు

హైదరాబాద్, ఏప్రిల్20: సగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యర్రం సత్యనారాయణ రాంక్రిందివారిని సగర కాంగ్రెసు కార్య నిర్వాహకులుగా నియమించారు.

ఉపాధ్యక్షులు:—శ్రీయుతులు నరేంద్రజీ, కేశవప్రసాద్ మిశ్రా, యం. యం. హసీం కె. నరహరి, శ్రీమతి సీతాయువ్ ఏర్, కోశాధికారి టు సభాపతి శ్రీ వాసుదేవనాయక్, కార్యదర్శులు:—శ్రీయుతులు వేదప్రకాశ్ దుబ్ యల్. నారాయణ, రాజలింగయ్య, కార్యనిర్వాహక సభ్యులు:—శ్రీయుతులు కె. సీతయ్య గుప్త అజూయూసఫ్, అన్నం విశ్వనాథరావు, ఎం. ఆర్. శ్యామరావు, ఎస్. ఆర్. వెంకటేశం, తుల్జారాం వైద్య, మహమ్మద్ ఖాదర్‌ఖాన్, సయ్యద్ దమాల్ ఆలి, బి. సత్యనారాయణ కె. ఆర్. కృష్ణమూర్తి, శ్రీమతి సరోజినీ రెడ్డి.

ఏప్రిల్ 29 వ తే. సా. 5 గంటలకు గాంధీ భవన్‌లో సర్వ సభ్య సమావేశము జరుగనుందనీ అధ్యక్షుడు ప్రకటించారు.

ప్రకృతి చికిత్సా శిక్షణ శిబిరం

హైదరాబాద్, ఏప్రిల్ 22: ఆంధ్రప్రదేశ్ ప్రకృతి చికిత్సా కేంద్ర ఆధ్వర్యాన మే 10 నుండి 20 వరకు కోఠిలోని ప్రకృతి చికిత్సాశుశ్రూషతో శిక్షణాశిబిరాన్నిసమర్పిస్తారు. ఈ శిబిరములో యోగాసనములలో శిక్షణ ఇస్తారు. ప్రకృతి చికిత్స ప్రాథమిక సూత్రాలను నేర్పుతారు.

సోవన్న ఫౌమాకు గృహనిర్బంధం

జెనీవాసభ ఏర్పాటుకు కంబోడియా సూచన

బాంగ్‌కాక్, ఏప్రిల్ 21: మిశ్రమ ప్రభుత్వానికి అధికారం వప్పగించమని లావోస్ రాజ సింహాసనం వారసుడు ఆదేశించినప్పటికీ మితవాద సైనికముఖ్యులే ఇంకా అధికారంలో వుండని దౌత్యవర్గాలవారు ఇక్కడ చెప్పారు. లావోస్ ను తటస్థంగా వుంచే 1962 జెనీవా వప్పందాన్ని మన్నించవలసిందిగా మితవాద సైనిక ముఖ్యా నాయకుడు జనరల్ కోవ్రసిత్ అభాయ్‌కు రాజ సలహా ఇవ్వాలనికూడ తెలిపారు.

రాజధాని లువాంగ్ ప్రభాంగ్‌లో రాజును కలుసుకున్న పిదప జనరల్ అభాయ్ గతరాత్రి వియంతియన్‌కు తిరిగి వచ్చారు. సువన్నఫౌమా రాకుమారుడు ఇంచుమించు గృహనిర్బంధంలో వున్నాడని మితవాద ముఖ్యా సైనికులు ఇంటికి కాపలావున్నారని ఈ వర్గాల వారన్నారు. రష్యా, అమెరికా, బ్రిటన్ ప్రాన్సుల రాయబారులకు కూడా ఫౌమాను చూసేందుకు అనుమతి నివ్వలేదట.

నూతన ప్రభుత్వంలో చేరవలసిందిగా ఫౌమా మంత్రులకు జనరల్ అభాయ్ వప్పచెప్పుతున్నట్లు తెలిసింది. ఇంతకు మితవాద ముఖ్యాకు చెందిన ఉపప్రధాని ఫౌమినోసవాన్ ఎవరివైపునవుండేదీ తేలలేదు.

పరిస్థితి మామూలుకు వచ్చిందని, విమానాశ్రయం, కేబుల్ కార్యాలయం, తెరువబడుతున్నవని వియంతియన్ రేడియో ప్రకటించింది.

కాంబోడియా అధినేత నరోదంసిహనోక్ నేడు నాంపెన్‌లో లావోస్ గురించి ప్రస్తావిస్తూ పొరుగురాజ్యం చిక్కులలో ఇరుక్కుంటే తనుదేశం చూస్తూ వూరుకోలేదని 1954 జెనీవాసభ సహాధ్యక్షులకు ఆవిధంగా ఒక సందేశం పంపదలచామని చెప్పారు. బహుశా బ్రిటన్, అమెరికాలు తమ విజ్ఞప్తిని మన్నించకపోవచ్చునని సూచించారు. త్వరలో లావోస్ కంబోడియాల గురించి జనీవాసభ జరిపించాలనియా తాము కోరగలమన్నారు. జెకోస్లవక్ సైనిక సామ్రాజ్య చైనా తేలిక ఆయుధాలు త్వరలో కంబోడియాకు రానున్నవని తెలిపారు

లావోస్ వ్యవహారం గమనిస్తూనే వున్నామని మాస్కోలో బ్రిటిష్ రాయబారి ప్రకటించారు. బ్రిటిష్ విదేశాంగమంత్రి లేఖ ఒకటి శ్రీ గ్రోమికోకు అందజేయబడింది.

బక్షీకారుపై రాళ్లు

శ్రీనగర్, ఏప్రిల్ 21: బక్షీగులాం మహమ్మద్ షేక్ అబ్దుల్లాతో చర్చలు జరిపి 'ముజహిద్ మంజిల్' నుండి తిరిగివస్తున్న వ్యక్తి అయన కారుపై కొందరు రాళ్లు విసిరారు.

బక్షీ పి. యు. క్యు. పి. ఎఫ్. కమిటీ (మసీదు మతాంధ్ర)కి అధ్యక్షుడు. కమిటీ విషయాలనుగూర్చి అబ్దుల్లాతో మాట్లాడాలని ఆయన వెళ్లారు. అయన వెంట కాశ్మీరు మాజీ ప్రధాని శ్రీ షంసుద్దీన్, మాజీమంత్రి శ్రీ గులాంబిసాగను ఉన్నారు.

వారు 'మంజిల్'నుండి ఇవతలకురాగానే, అక్కడ గుమికూడిన సుమారు 3000 మంది నిజమైన నేరస్థులు శిక్షించబడాలి', 'దేశద్రోహులకు తెక్కలు చూపాలి, ఇంటూ నినాదాలు చేశారు.

షేక్‌అబ్దుల్లా జైటకువచ్చి ప్రజలను శాంతంగా ఉండాలని కోరారు. కాని బక్షీ ప్రభృతులు కూర్చున్నదాకు కదలనాడే కొంత మందీ రాళ్లు రువ్వారు.

అబ్దుల్లా జైలుకు వెళ్ళకముందు ఈ కమిటీకి అధ్యక్షుడుగా ఉన్నాడు. బక్షీ ఆయనకు తరిగి అధ్యక్షపదవిని అప్పగిస్తామని ప్రతిపాదించినట్లు తెలుస్తున్నది.

పురపాలక సమాధ్యక్షుల మండలి కార్యవర్గసమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 21: ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాధ్యక్షుల మండలి కార్యవర్గ సమావేశము ఏప్రిల్ 28 వ తేదీ సా. 4 గంటలకు హిమాయత్‌నగర్, మండల భవనములో జరుగుతుందని అధ్యక్షుడు శ్రీ ముప్పన రామారావు ప్రకటిస్తున్నారు.



ఇజిప్ట్ విదేశాంగమంత్రి షేక్ సాబాహాల్ అహ్మద్ ఈనెల 11-న మహాత్మాగాంధీనమాధిని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

రాజస్థాన్ సరిహద్దుల్లో గట్టి బందోబస్తు

హాథీ వెల్లడి; పాకిస్తానీల అక్రమ ప్రవేశాన్ని నిరోధించే నిమిత్తం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22; రాజస్థాన్ సరిహద్దులో, పాకిస్తానీల అక్రమ ప్రవేశాన్ని నిరోధించటానికి గట్టి చర్య బందోబస్తు ఏర్పాటు చేయబడినట్టు నేడు లోక్ సభలో దేశీయాంగశాఖ సహాయమంత్రి శ్రీ జె. ఎల్. హాథీ వెల్లడిచేశారు.

శ్రీ హెచ్. పి. మాథూర్ ప్రభృతులు పాకిస్తానీల అక్రమప్రవేశాన్నిగూర్చి ఆందోళన వెలిబుచ్చారు.

రాజస్థాన్ ప్రభుత్వం ఈ సమస్యపట్ల శ్రద్ధవహిస్తున్నదనీ, రక్షణ ముఖ్యమంత్రి మూడురోజులక్రితమే సరిహద్దుగ్రామాల పర్యటనకు వెళ్లారని శ్రీ హాథీ తెల్పారు.

వేలాదిమంది పాకిస్తానీలు అడ్డులేకుండా రాజస్థాన్‌లో ప్రవేశిస్తూవుండగా మంత్రి 'బాధ్యతాయుతంగా' పరిస్థితి అదుపులోకి వచ్చినట్టు చెప్పగలరా అని శ్రీ మాథూర్ ప్రశ్నించారు. పాకిస్తానీలఅక్రమప్రవేశాన్నిఆరికట్టడం మాకు చేతకాదని రాజస్థాన్ పాయుధ పోలీసులు తెల్పారా అని, ఈ పరిస్థితులలో ప్రభుత్వం లోందరలో రాజస్థాన్—పాకిస్తాన్ సరిహద్దును గుర్తించి కంచెవేయడానికి చర్యలు తీసుకుంటుందా అని శ్రీ హేంజారువా ప్రశ్నించారు.

కొంతకాలం క్రితం అక్కడి పరిస్థితులు సంతృప్తికరంగా లేవని కాని గత నాలుగైదు నెలల్లో అచ్చటి సరిహద్దుప్రాంత భద్రతా చర్యలు పటిష్టం చేయబడినాయని శ్రీ హాథీ తెల్పారు. శ్రీ హెచ్. పి. మాథూర్ సూచించిన ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించిందని ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలిస్తుందని ఆయన చెప్పారు.

1961 నుండి 1963 వరకు భారత్‌లో అక్రమంగా ప్రవేశించినట్టు కనుగొనబడిన పాకిస్తానీలు 789 మంది పాస్‌పోర్టులు లేకుండా వచ్చినవారినందరినీ దేశంనుండి వంపివేస్తామని శ్రీ హాథీ తెల్పారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పెక్కులి

లోని యీ బ్యాంకు పే ఆఫీసును

తేదీ 24 ఏప్రిల్ 1964 నుంచి

బ్రాంచి స్థాయికి పెంచబడును.

ఈ బ్రాంచియందు అన్ని విధములైన బ్యాంకింగ్ వ్యాపారములు చేయబడును.

ఎన్. హెచ్. పణిక్‌దార్,
సెక్రటరీ & ట్రెషరర్.

మైసూరు ఫారెస్టు డిపార్టుమెంటు,

సౌత్ కూర్గు డివిజన్, హుణ్సూరు.

తేది 2 ఏప్రిల్ 1964

నోటిఫికేషన్

ఇందువలన యీవిషయమందికి తెలియజేయునది యేమనగా, ప్రభుత్వ కలప డిపోలో యీ క్రింద వివరించిన రకములు, పరిమాణముల కలపను, బహిరంగవేలములో డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, సౌత్ కూర్గు డివిజన్, హున్సూరు, వారిచేగాని, లేక వారి అధికారము పొందిన యితర అధికారిచే గాని, విక్రయింపబడును.

డిపో వుండే స్థలము	వేలము తేదీ, కాలము	వేలమునకు లభించే పరిమాణము
కూర్గు టింబరు డిపో, హున్సూరు	27 సోమవారం,	1. బిటి Rd ... 8,000 ఘ. అ॥
		2. టేకు Rd ... 20,000 ,,
—do—	28 మంగళవారం	3. హాల్మి Rd 15,000 ,,
		4. పైజన్ ... 10,000 ,,
		5. ఇతర రకములు 15,000 ,,
—do—	29 బుధవారం	6. నంది Rd ... 15,000 ,,
		7. మాతి Rd ... 20,000 ,,
2. మతిగోడ్ సెంట్రల్ టింబర్ డిపో, తితిమతి	గురువారం 30-4-64	సుమారు 20,000 ఘ. అ॥ ల హాల్మి నంది, మాతి, జె. ఉడ్, స్పేసిస్, మరియు టేకు స్థంభములు.
3. కొలంగోర్ సెంట్రల్ టింబర్ డిపో, కలిపాల్లా	శుక్రవారం 1-5-64	సుమారు 20,000 ఘ. అ॥ ల హాల్మి, నంది, సుద్ది, అడవికొయ్య, మరియు టేకు స్థంభములు.

అమ్మకము ప్రతిదినము ఉదయము 10 గంటలకు ప్రారంభ మగును.

గమనిక :— బిటి షిప్‌మెంటురకము 27-4-1964 ఉదయము 10 గంటలకు విక్రయింపబడును.

గమనిక :—

1. పై పరిమాణములు యించుమించుగా వుండును.
2. అమ్మకము షరతులు, నిబంధనలు యథాప్రకారమే వుండును. పూర్తి వివరములు గల నోటిఫికేషన్ కాపీ కావలసినవారు డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, సౌత్ కూర్గు డివిజన్, హున్సూరువారికి దరఖాస్తుచేసి, ఆఫీసు దినములో, ఆఫీసువేళలో పొందవచ్చును.
3. డిపాల్టర్లు కలప మరల విక్రయింపబడును.
4. డిపాల్టర్లు మరల వేలములో పాల్గొనుటకు అనుమతింపబడరు
5. మొదటి డపాసేలములో పాల్గొనేవారు, తాము సమర్పించిన లేక తమకు అప్పగించిన ప్రాంతముపై అధికారముగల తహశీల్దారు, గ్రామ పంచాయితీ చైర్మన్, తాలూకా బోర్డు ప్రెసిడెంటు, మునిసిపల్ చేర్మన్‌ద్వారా పొందిన ఎలిజిబిలిటి సర్టిఫికేటును వేలము జరుపు అధికారి లేక వారి అధికారము పొందిన అధికారియందు వాటాలువర్తించి వేలములో పాల్గొనవలెను.
6. వేలము అమ్మకము జరుపు ఆఫీసరుచేత వేలముపాట అమోదింపబడగానే, పాట మొత్తములో (1/4) నాలుగవవంతును అతని డిపాజిట్టులో మీరు చెల్లించవలెను. మిగిలిన (3/4) మూడుభాగముల వంతును, వేలము ముగింపుకు 4 క్యాలెండరు నెలలు లేక సామగ్రి లభించిన పిమ్మటనే పాలుపడు దూరప్రదేశాలలోపల మైసూరు అధికారప్రాంతములోగల ప్రధాన బ్రాంచిలోగాని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాలోగాని, స్టేట్ బ్యాంకు ఆఫ్ మైసూరు నందు గాని చెల్లించి పొందిన రసీదు చలానాను డివిజనల్‌ఫారెస్టు ఆఫీసరు, సౌత్ కూర్గు డివిజన్, హున్సూరు లేక అసిస్టెంటు కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, సిటిడి హున్సూరు వారికి చేరునట్లు పంపవలెను.
7. ఇతరులు తరపున వేలములో పాల్గొను విషయమున అమ్మకపు నిర్వహణాధికారి వద్ద లీగల్ పవర్ ఆఫ్ అటర్నీని దాఖలు చేయవలెను.

(సం) టి. జి. పి. ఎస్ పి,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్.

తగుపాళంలో ఎరువుల వాడకంద్వారా అధికోత్పత్తి

స్వరణ్‌సింగ్ సూచన: విచక్షణారహితంగా వాడరాదు వ్యవసాయ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం

భువనేశ్వర్, ఏప్రిల్ 22: వ్యవసాయోత్పత్తి అధికం చేయడానికి తగుపాళంలో ఎరువుల వాడకం చాలా లాభదాయకమని కొన్ని క్షేత్రాలలో సాగించిన పరిశోధనలవల్ల తేలిందని కేంద్ర ఆహార-వ్యవసాయ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు ఉత్కళ వ్యవసాయ-టెక్నాలజీ విశ్వవిద్యాలయ ప్రథమ స్నాతకోత్సవ ప్రసంగం గావిస్తూ వెల్లడించారు. కాల్పులు ముప్పగుపాటితో సాగుచేయ 680 లక్షల ఎకరాల భూములకు, సర్వాధారంగల ప్రాంతాలలోని 820 లక్షల ఎకరాల భూములకు ఇది ముఖ్యంగా వర్తించగలదని చెప్పారు.

"వ్యవసాయ లక్ష్యాన్నిచేరుట తగుపాళంలో ఆ మిశ్రమంగల ఎరువులను వాడితే, ప్రతిఒక్క పౌండు నత్రజనికి 9 పౌనుల ధాన్యం, 11 పౌనుల గోధుమ, పండించబడినట్లు తేలింది" అని వివరించారు. కనుక ఎరువులవాడకం వాస్తవల్ల చెప్పుకోదగిన అధికోత్పత్తి కనుపించినా, వాటిని విచక్షణారహితంగా వాడరాదని కూడా శ్రీ స్వరణ్ సింగ్ హెచ్చరించారు. ఇంకా ఇలా ప్రసంగించారు.

"వ్యవసాయోత్పత్తి పెరగాలంటే రైతులు వంటకు తగిన మార్కెట్ సౌకర్యాలు, లాభసాటిధర కల్పించాలి. అధికోత్పత్తి ఒక్కటే మన లక్ష్యం కారాదు. వ్యవసాయం బాగా వృద్ధిచేసుకోదలచే రైతుకు ఈ మార్కెట్ అనేది చాలా ముఖ్యం."

"వ్యవసాయరంగ పుష్టి వ్యవస్థీకరణకు మూలం పాంతేతికమార్పు, సంప్రదాయ సిద్ధంగావచ్చే మన వ్యవసాయం విధానం బాగా శక్తిని పుంజకోవాలి. ఇది మన ఉద్దేశ్యం ముఖ్యం. మనం కలుగనే దాకరావన నిర్మాణానికి అవసరం. నూతన పట్టుభద్రతలు తగు కృషిలో మంచి పట్టుదలతో పాల్గొనాలి."

"ఉత్పత్తిపద్ధతులు,మూలవ్యవస్థనిరువేలు ఇనప్పిడ్డిక్షిలో సెట్టుబడుచూనే, వ్యవసాయం ఇంకా వెనుకబడివున్న ప్రాంతాలలో పనిచేయు అవసరమే మార్పును తీసుకురావాలి."

"పరిశ్రమ, కెమిస్ట్రీ, ఇంజనీరింగ్, రసాయనశాస్త్రం రంగాలలో పరిశోధనల్లో వ్యవసాయ సాంకేతిక రంగంలో అద్భుతమయిన అభివృద్ధి పద్ధతులు రూపొందించబడినవి. క

కాశ్మీరు వివాదంలో అత్యంత క్లిష్టదశ

చేసుకున్నట్లు భుట్టో ఉద్ఘాటన : కాశ్మీరీలకు పాక్ సహాయంపై హామీ

కరాచీ, ఏప్రిల్ 22 :

నేడు కాశ్మీరు వివాదం 'అత్యంత క్లిష్టమైన' ఘట్టంలో ప్రవేశిస్తున్నదని నా విదేశాంగమంత్రి శ్రీ జడ్. ఏ. భుట్టో నిన్న ఇక్కడ పత్రికాగోష్ఠిలో ఉద్ఘాటించారు.

కాశ్మీరీలకు వారి హక్కులను సంపాదించి పెట్టడానికి పాకిస్తాన్ ఎటువంటి త్యాగమైనా చేయడానికి ఉద్యుక్తమయిందని అన్నారు.

కాశ్మీరు సమస్యలో పాక్ గాఢం శ్రద్ధను ప్రదర్శించటానికి సమర్థించుకుంటున్నదని ఆయన అన్నారు.

తామిటీవల ఇండోనేషియాలో పర్యటించినప్పుడు అచటి నాయకులు తమ నాలుగు సమర్థించారని, అనేకదేశాలలో పర్యటించి వచ్చిన రెండు 'అనధికార' పాకిస్తాన్ ప్రతినిధివర్గాలు కూడా నాలానుకు విజయాన్ని సాధించాయని ఆయన తెల్పారు.

కాశ్మీరువివాదంలో మధ్యవర్తిగా వ్యవహరించవలసిందిగా భారత్, పాకిస్తాన్ కోరాయని టర్కీప్రధాని తెల్పినట్లు ఒక వార్తాసంస్థ ప్రకటించిన వార్తపై వ్యాఖ్యానించటానికి ఆయన నిరాకరించారు.

భారత్ ఈ వార్తను ఖండించిందని ఒక పత్రిక ప్రతినిధి తెల్పగా "శ్రీభుట్టో" అందులో నేనుకూడా కాదనాలా?" అని ప్రశ్నించారు.

పాక్ వాదాలకులో చర్చలకు షేక్ అబ్దుల్లా అధికారిత్వం అప్పగించ సంపాదించ అని ప్రశ్నించగా ఆయన అధికారిత్వం ఆయనతో ఉన్నదా ప్రత్యుత్తరాలు సరిపడం తమకు కష్టసాధ్యమని, అయితే అబ్దుల్లా పాక్ అప్పగించిన గూర్చి వ్యాఖ్యానించినందున తాము మామూలుగా యిచ్చిన అప్పగించడం ఆయనకు చేరివిట్టు తెలుసుకున్నామని చెప్పారు.

కాశ్మీరు సమస్యపై భద్రతామండలి మే 5 వ తేదీన సమావేశమవుతుందని, ఆ కార్యక్రమంలో ఎటువంటిమార్పు లేదని ఆయన తెల్పారు.

పరిస్థితులు వీలిస్తే షేక్ అబ్దుల్లా శ్రీ అయూబ్‌ను కలుసుకోవటంవల్ల ప్రయోజనం ఉంటుందని శ్రీ భుట్టో చెప్పారు. కాశ్మీరు ప్రజలు తమ భవిష్యత్తు తామే నిర్ణయించుకోవాలని పాక్ భావిస్తున్నదని, వారుసరియైన నిర్ణయం తీసుకోగలరని పాకిస్తాన్ నమ్ముతున్నదని ఆయన అన్నారు.

"భారత ప్రజలయందు మాకు గొప్ప గౌరవం ఉన్నది. వారితో నాకు ఎట్టి తగాదా లేదు. ఇబ్బందిగా ఉంటున్నది, పెంకెగా ఉంటున్నది భారత ప్రభుత్వం మాత్రమే." అని ఆయన తెల్పారు.

ఏ. ఎఫ్. పి. విలేకరి ఇంకా యిలా వ్రాస్తున్నారు:

పాకిస్తాన్ కాశ్మీరు సమస్యలో రోడ్డు చికరకువచ్చి నిలబడిందని, కాశ్మీరులో న్యాయం జరిగేట్లు చూడటానికి పాకిస్తాన్ ఇదివరలో కన్నా అప్రమత్తతతో మెలగాలని శ్రీ భుట్టో అన్నారు.

పాకిస్తాన్ కాశ్మీరు ప్రజలకు స్వయం నిర్ణయాధికారం ఉండాలని గట్టిగా కోరుతున్నదని, ఈ తగాదాను పరిష్కరించుకోవటానికిది అత్యంత గౌరవప్రదమైన మార్గమని భారత్ గుర్తించగలదని ఆశిస్తున్నామని ఆయన తెల్పారు. కాశ్మీరీలు ఏమని నిర్ణయిస్తారో అటువంటి సంబంధాన్నే వారితో ఉంచుకోవటానికి పాకిస్తాన్ సమ్మతిస్తుందని ఆయన చెప్పారు. అవకాశంలో పాకిస్తాన్ కాశ్మీరును అదుకుంటుందని ఆయన హామీ యిచ్చారు.



ఈ నెల 17 వ తేదీన క్రెమ్లిన్‌లో రష్యా ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్ 70 వ జన్మదినోత్సవాలు జరిపిన సందర్భంగా తూర్పుజర్మనీ 'కౌన్సిల్ ఆఫ్ స్టేట్' అధ్యక్షుడు శ్రీ వాల్టర్ ఉల్బ్రిక్ట్ శ్రీ క్రుశ్చేవ్‌ను అభినందిస్తున్నప్పటి చిత్రం.

సర్‌టాక్స్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

ఎస్. పి. టి. కన్నా ఈ పన్ను న్యాయమైనదని టి. టి. కే.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 :

1964-65 కు కేంద్రప్రభుత్వ ఆర్థిక ప్రతిపాదనలకు లోక్‌సభ నేడు తన ఆమోదముద్ర వేసింది. గత సంవత్సరం ప్రవేశపెట్టిన సూపర్ ప్రాఫిట్స్ పన్ను స్థానే కంపెనీల లాభాలమీద ఒక సర్‌టాక్సును ఆమోదించటం ద్వారా లోక్‌సభలో ప్రతిపాదనలకు తన ఆమోదాన్ని తెలిపింది. ఈప్రతిపాదనలపై మూడుగంటల సేపు చర్చజరిగింది.

ఇప్పుడు ఈ సర్‌టాక్స్ బిల్లును ఆమోదించడంలో "వార్షిక బడ్జెట్ల వ్యాయామం" పూర్తి అయినట్లు ఒక సభ్యుడు చమత్కారంగా అన్నారు.

బిల్లుపై జరిగిన చర్చలో కమ్యూనిస్టులు కంపెనీ లాభాలమీద పన్నులను పెంచవలసిందిగా ఎంతమాత్రం తగదని విమర్శించారు. స్వతంత్ర పార్టీవారు కంపెనీల లాభాలు చెప్పుకోతగిన స్థాయిలో పుండటంలేదని, అందువల్ల ఈ పన్నును ఇప్పుడు విధించడం తగదని వాదించారు.

దేశం అభివృద్ధికోసం, రక్షణ అవసరాలకోసం, శరణార్థుల పునరావాసంకోసం డబ్బు అవసరం గనుక, ఈ దేశంలో ఆర్థిక వ్యవస్థ అంతా కార్పొరేట్ రంగం చేతుల్లో వున్నది గనుక, కంపెనీలపై ఈ పన్నును విధించడం నవ్యమైన పనయేనని కాంగ్రెస్ సభ్యులు పేర్కొన్నారు.

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ మసాని మాట్లాడుతూ ఎస్. పి. టి. కంటే సర్‌టాక్సు విధింపు బాగా వున్నప్పటికీ, ఇప్పుడు ఈ పన్నును కంపెనీల లాభాలపై విధించడలో అర్థం ఏమిటని ప్రశ్నించారు. దేశం "నాటు ఆర్థిక క్షేత్రాల" చేతుల్లో పడి బాధపడిపోతున్నదన్నారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ మొరార్కా స్వతంత్రపార్టీ వాదాన్ని ఖండించారు. వ్యాపారాన్నులకు తగిన రాయితీలు చూపించబడలేదని శ్రీ మసాని చేసిన వాదాన్ని ఆయన నవాలు చేశారు. ఇప్పుడు ఇచ్చిన ఈ ఒక్క రాయితీవల్ల తాను ఎదిగిన ఒక పెద్ద కంపెనీకి కోటి రూపాయలు కలిసివస్తుందని చెప్పారు.

చర్చకు సమాధానం ఇస్తూ ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి ఇట్లా అన్నారు. "ఈ సర్‌టాక్స్ ప్రతిపాదనను పృథక్కరించి చూడకూడదు. మొత్తం పన్నుల వ్యూహాన్ని దృష్టిలో పెట్టుకు చూడాలి. ఆ మొత్తంలో ఇది ఒక భాగం. కొంతమంది సభ్యులు సర్‌టాక్స్ అంటే షేమంపేన సూపర్ ప్రాఫిట్స్ టాక్స్ అని అంటున్నారు. వారితో నాకు తగాదా లేదు. అధిక లాభాలను రద్దు చేయడం ప్రభుత్వం విధానంకాదని తిరస్కరించడం నావని కాదు కాని ఈ సర్‌టాక్స్ అన్నది ఎస్. పి. టి. కన్న న్యాయమైనదని మాత్రం చెప్పదలచుకున్నాను."

ఆఫ్రేసియా రాజ్యాల సభ: భుట్టో వివరణ

కరాచీ, ఏప్రిల్ 22 : ద్వితీయ తటస్థరాజ్య మహాసభ ముందుగా జరిగినప్పటికీ ద్వితీయ ఆఫ్రేసియా మహాసభ చారిత్రిక ప్రాముఖ్యతను తగ్గించజాలదని పాక్ విదేశాంగమంత్రి శ్రీ జడ్ ఏ. భుట్టో నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

జకర్తాలో జరిగిన ద్వితీయ ఆఫ్రేసియా మహాసభ తాలూకు ప్రాథమిక సమావేశాన్ని గూర్చి అయన పత్రికా ప్రతినిధులకు తమ అభిప్రాయాలను వెల్లడిచేశారు. ఆ సమావేశంలో పాల్గొన్న పాక్ ప్రతినిధి వర్గానికి ఆయన నాయకత్వం వహించారు.

ప్రపంచంలో నేడు ప్రచ్ఛన్నయుద్ధం దాదాపు తొలగింపబడిన దృష్ట్యా తటస్థ రాజ్యాలు నిర్వహించవలసిన పాత్ర చాలావరకు తగ్గిందని, ఆఫ్రికా—ఆసియా రాజ్యాల సమైక్యతాభివృద్ధి అవసరం ఎక్కువగా కనబడుతున్నదని ప్రాథమిక సమావేశంలో అంతా అంగీకరించారని శ్రీ భుట్టో తెల్పారు. ఈ కారణంవల్ల ద్వితీయ తటస్థరాజ్య మహాసభ ముందుగా జరిగినా అది ద్వితీయ ఆఫ్రేసియా మహాసభ ప్రాముఖ్యతను తగ్గించజాలదని ఆయన వివరించారు.

ద్వితీయ తటస్థ రాజ్య మహాసభ, ద్వితీయ ఆఫ్రేసియా మహాసభ స్థానాన్ని ఆక్రమించుకోలేదని, ఈ రెండు మహాసభలు రాజకీయ స్వరూపంలోను, దర్శనీయాంశాలలోను విభిన్నమైనవని ప్రాథమిక సమావేశం అత్యధిక సంఖ్యాబలంతో తీర్మానించిందని ఆయన తెల్పారు.

భారత్‌లో వచ్చిన తగాదాల పరిష్కారానికి అవసరమైతే యూనైటెడ్ ఆఫ్రేసియా రాజ్యాల సహాయాన్ని కోరటానికి వీలుగా ద్వితీయ ఆఫ్రేసియా మహాసభ లక్ష్యాలు, తాత్కాలిక ఎజెండా రూపొందించబడినాయని ఆయన తెల్పారు.

ఈ మహాసభకు రష్యాను ఆహ్వానించాలని భారత్ పేసిన ప్రతిపాదన, మలేసియాను ఆహ్వానించే సమస్యపై తీవ్రమైన అభిప్రాయ భేదాలు తలెత్తాయని ఆయన చెప్పారు.

భారత ప్రతిపాదన ప్రాథమిక సమావేశ సభ్యులకు ఆశ్చర్యాన్ని కల్గించిందని, వివిధంగా చూసినా రష్యాకు ఇందులో పాల్గొనే అర్హత లేదని అనేకమంది సభ్యులు భావించారని, స్థిరా రష్యా సామ్రాజ్యవాదానికి మద్దతు తెలపడం విషయం ఆలోచించి చేసినదానగా కానిదని భావించబడ్డదని ఆయన వెల్లడిచేశారు. ఈ విషయమై ఎటువంటి అంగీకారం కుదరనందున భారతప్రతిపాదన తిరస్కరించబడిందని ఆయన తెల్పారు.

మలేసియాను ఆహ్వానించే విషయం మే ఏప్రిల్ 25 వ తేదీన మలేసియా ఎన్నికలు జరిగేంతవరకు, మలేసియా, సింగపూర్, ఇండోనేషియా త్రైపాక్షిక చర్చలు సార్వత్రికంగా అంగీకరింపబడేంతవరకు మలేసియాను ఆహ్వానించటం వాయిదావేయాలని ఇండోనేషియా అభిప్రాయపడింది.

పాక్ ప్రతినిధివర్గం పాకిస్తాన్ మలేసియాను గుర్తించినప్పటికీ, ప్రస్తుతం పరిస్థితులలో మలేసియాను ఆహ్వానించటం ఇండోనేషియా కోరుకున్నదని ఇష్టపడటంలేదని శ్రీ భుట్టో వెల్లడిచేశారు.

కంపెనీల స్థాపనలో ఆంధ్ర అధ్వాన్న స్థితి

సంఖ్య, మూలధనాల్లో మద్రాసు ముందంజ : కంపెనీ-లా అధ్యక్షుని వివరణ

మదరాసు, ఏప్రిల్ 22 :

ఈ నెల మొదటి తేదీన దక్షిణాది రాష్ట్రాలలో పని చేస్తున్న కంపెనీల సంఖ్య వాటి మూలధనము, 1963-64 లో రిజిస్టరు చేయబడిన కొత్త కంపెనీలు-లో మొదలైన వివరాలను పరిశీలించినప్పుడు ఆంధ్రప్రదేశ్, పాటి రాష్ట్రాలవంటి కంటే వెనుకబడినున్నదీ స్పష్టపడుతుంది.

కంపెనీలాబోర్డు అధ్యక్షుడు శ్రీ ఆర్. సి. దత్, నిన్న సాయంత్రం ప్రెస్ ఇన్‌ఫర్మేషన్ బ్యూరోవద్ద, పత్రికాప్రతినిధుల గోష్ఠిలో తెలిపిన సమాచారం ప్రకారం, ఏప్రిల్ 1 వ మదరాసు, 752 పబ్లిక్ కంపెనీలు, 2261 ప్రైవేటు కంపెనీలో (మొత్తం 3013) రు 70563 లక్షల మూలధనముకలిగి ప్రథమస్థానాన్ని ఆక్రమించగా, ఆంధ్రప్రదేశ్, 468 కంపెనీలతో-151 పబ్లిక్, 317 ప్రైవేట్ రు12401 లక్షల మూలధనంతోకలిగి ఆఖరు స్థానంలో ఉంది. మైసూర్, కేరళలు మధ్యస్థంలో ఉన్నాయి.

ఇక ఏప్రిల్ 63 మార్చి 64 మధ్య దక్షిణాదిరాష్ట్రాల్లో రిజిస్టరుకాబడిన మొత్తం కంపెనీల సంఖ్యనుమాత్రమే ఆంధ్రలో పోలిచేయబోరపడుతుంది. 1962-64 లో మద్రాస్‌లో 30 పబ్లిక్ కంపెనీలు, 125 ప్రైవేటు కంపెనీలు రిజిస్టరుకాగా, ఆంధ్రలో 5 పబ్లిక్ కంపెనీలు, 22 ప్రైవేటు కంపెనీలుమాత్రం రిజిస్టరు అయినాయి.

కంపెనీలసంఖ్య మూలధనం విషయంలో కలకత్తా (పశ్చిమబెంగాల్) ప్రథమస్థానాన్ని బొంబాయి, (మహారాష్ట్ర) రెండవ స్థానాన్ని, మదరాసు మూడవస్థానాన్ని ఆక్రమిస్తున్నట్లు శ్రీ దత్ చెప్పారు.

కంపెనీ లా పరిరక్షణ పేరిట ఏర్పాటు చేసలచిన ట్రిబ్యునల్ సమారు ఒక సంవత్సరంలోల్లో ఏర్పడవచ్చునని ఆయన తెలిపారు.

ఈ ట్రిబ్యునల్ కేవలం వాటాదారుల ప్రయోజనాలను మాత్రమే కాకుండా ప్రజాశ్రేయస్సును భంగకరంగా పరిణమించగల పద్ధతులనుగూడా పర్యవసరిస్తుందన్నారు.

బోర్డు విధానానికి సంబంధించిన ఒక ప్రశ్నకు సమాధానంగా విధాయం, మంత్రిమండలి మంత్రిత్వశాఖచేత నిర్ణయింపబడుతుందని అంతమాత్రంచేత అది ఒకరి అధికారానికి లోబడిగానీ లేదా స్వతంత్రంగానూ పని చేస్తుందని చెప్పటం సరికాదని ఆయన చెప్పారు.

సిబ్బంధి పన్నుతూ సంస్థలు సభ్యులుగూడా లయిన శ్రీ దత్, ఆ సంస్థ కార్యకలాపాలను గురించి ప్రస్తావించారు.

రాజ్యాంగం సవరణ బిల్లు

ప్రధానికి సుప్రీంకోర్టు బార్ సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 : రాజ్యాంగం (18 వ సవరణ) బిల్లును పూర్తిగా ప్రతిఘటిస్తూ సుప్రీంకోర్టు బార్ తాలూకు 77 మంది సభ్యులు ప్రధానమంత్రికి ఒక ఉత్తరం వ్రాశారు.

"ఈ సవరణ జరిగితే తీవ్రమైన పరిణామాలు సంభవించగలవు గనుక, దీనినిగూర్చి పునరాలోచించవలసిందిగా మిమ్మల్ని కోరుతున్నాము" అని వారు ఇందులో ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు.

వారు ఈ ఉత్తరంలో ఇంకా ఇట్లా అన్నారు: "రాజ్యాంగంలో 359 వ అధికరణం వున్నదంటే మూలహక్కులను గురించి కోర్టులకు ఎక్కగల అవకాశాన్ని తాత్కాలికంగా నిలుపుదలచేయడంకోసం మాత్రమే వుంది. తాత్కాలికమైన ఇట్టి నిలుపుదల పద్ధతి నుంచి తప్పినడిచి, రాష్ట్రపతి ఉత్తర్వు మాత్రంచేత మూలహక్కులను రూపుమాప మాడటం, ప్రజాస్వామ్య భావాలకు విరుద్ధమేనని చెప్ప సాహసిస్తున్నాము. ఇందుల్లో ప్రజల హక్కులు భంగపాటుచెందగల వివరీత ప్రమాదము ఏర్పడే అవకాశం వుంది."

ఈ వ్యవహారంలో ప్రధానమంత్రిని కలుసుకొని మాట్లాడగల అవకాశాన్ని కల్పించవలసిందిగా గూడా వీరు ఆయనను అర్థించారు.

ఒక రోజుకు ఒక రూపాయి

కనీసకూలి: ముఖ్య మంత్రులకు ఆదేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 : కూలి రేటు కనీసం రోజు 1 కి రూపాయి పుంచటమో చూడవలసిందని వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులను కేంద్ర కార్మికమంత్రి శ్రీ సంజీవయ్య అర్థించారు.

ఏ సందర్భంలోను కూలి రేటు రోజుకు రూపాయి తగ్గరాదని కూడా ఆయన వారికి సూచించారు.

గత మాసంలో కార్మికశాఖ పద్దులపై పార్లమెంటులో చర్చ జరిగినప్పుడు కొంతమంది సభ్యులు కొన్నికొన్ని సందర్భాలలో కూలిరేట్లు రూపాయికి అగ్గువగుట్టుట్టు పేర్కొని వున్నారు. శ్రీ సంజీవయ్య వారి అభిప్రాయంలో ఏకీభవించి, ఈ వ్యవహారం ఇట్లా వున్నందుకు ఆందోళనను అభివ్యక్తం చేశారు. రూపాయికన్నా తక్కువగా కూలి రేట్లు వున్నాయంటే, ఆ కూలి గిట్టుబాటు కాదని, చాలా తక్కువ అని అన్నారు.

అప్పుడు పార్లమెంటుకు ఇచ్చిన హామీని అనుసరించి శ్రీ సంజీవయ్య రాష్ట్ర ముఖ్యమంత్రులకు ఈ విషయాన్ని గురించి ఉత్తరాలు వ్రాశారు.

ప్రణాళికలు సాఫీగా అమలు జరగాలి

వాణిజ్య వర్గాలకు దత్తు సలహా

మద్రాసు, ఏప్రిల్ 22 : ప్రణాళికలను విజయవంతము చేయవలసిన బాధ్యత మనందరిపై నవుంది. ఆర్థికాభివృద్ధికి అవాంతరము కలిగించేవని దీనిచేయకూడదు. కంపెనీలు సక్రమంగా పనిచేయుటయే శాసనముయొక్క ఉద్దేశ్యము అని కంపెనీ లాబోర్డు అధ్యక్షుడు శ్రీ ఆర్. సి. దత్తు అన్నారు.

శ్రీ దత్తు నిన్న సాయంత్రము ఆంధ్ర వాణిజ్యమండలిని సందర్శించారు. మండలి ఉపాధ్యక్షుడు శ్రీ పి. జయ్యయ్య స్వాగతము చెప్పి కొన్ని సూచనలు చేస్తూ ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

సన్మానమునకు కృతజ్ఞతలు తెలుపుతూ మేనేజింగ్ ఏజన్సీ విధానమును కూడా మోనాపలీ కమిషన్ పరిశీలించవచ్చని అన్నారు.

కమిషన్ పరిశీలన పూర్తి అయిన తరువాతనే పెద్ద మార్పులుగూర్చి ఆలోచించవలసి వుంటుందని శ్రీ దత్తు చెప్పారు.

మేనేజింగ్ ఏజన్సీ విధానమును నిరుత్సాహపరచడము ప్రభుత్వ విధానమని అన్నారు. ఏడు సంవత్సరాలలో మేనేజింగ్ ఏజన్సీలు నగము తగ్గాయని చెప్పారు.

కంపెనీల శాసనము సవరించునప్పుడు మండలి చేసిన సూచనలను జాగ్రత్తగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

మరొక ఉపాధ్యక్షులు శ్రీ వి. జి. ఎస్. పి. ప్రసాద్ వందన సమర్పణ చేశారు.

తరువాత హిందూస్తాన్ వాణిజ్యమండలిలో మాట్లాడుతూ ఈ ప్రాంతములో కంపెనీల అభివృద్ధికి తమ సంపూర్ణ సహకారము వుండగలదని అన్నారు.

"నిజానికి కంపెనీలు ఈ ప్రాంతములో బొంబాయి, కలకత్తాల స్థాయికి వస్తాంది. మనము అందరం ఒక లక్ష్యముకోసము కృషి చేస్తున్నాము. అది ఆర్థికాభివృద్ధికోసము. కంపెనీ వ్యాపారము వృద్ధికావాలి కంపెనీల శాసనము సరళము చేయాలని సూచించారు ఈ సూచనతో నేనుకూడా ఏకీభవిస్తున్నాను. అయితే ఎంతవరకు సరళము చేయవచ్చునో, ఎంతవరకు సరళము చేయబడుతుందో ప్రవీణులు పరిశీలించవలసిన విషయం. మీరుచేసిన సూచనలు సమగ్రముగా, జాగ్రత్తగా పరిశీలించబడుతాయి" అని శ్రీ దత్తు చెప్పారు.

ప్రారంభములో మండలి తరఫున శ్రీ భువల్కా స్వాగతము చెప్పారు. శ్రీ బి యల్. శర్మ వందన సమర్పణ చేశారు.

కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం సమావేశం

3) న చర్చకువచ్చే అంశాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 : కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీబోర్డు ఏప్రిల్ 30 వ ఇక్కడ సమావేశం అవుతుంది. ఆ సందర్భంలో వీరు సంతానం సంఘం నివేదికను గూర్చి, కేరళ, పంజాబు, బీహార్‌లో రాజ్యసభకు ఎన్నికల సందర్భంలో కల్గిన అవజయాలనుగూర్చి, వివిధరాష్ట్రాల సంయోజక సంఘాలు పంపిన నివేదికలనుగూర్చి చర్చించగలరని తెలుస్తున్నది.

మే మొదటివారంలో కార్యవర్గం సమావేశం

పోతే కాంగ్రెస్ కార్యవర్గం మేనెల మొదటి వారంలో సమావేశం కాగలదని, అప్పుడు భువనేశ్వర్ తీర్మానాల అమలుకు తీసుకోవలసిన చర్యలనుగూర్చి పరిశీలన చేస్తుందని తెలియవస్తున్నది.

బొంబాయిలో జరగనున్న అఖిలభారత కాంగ్రెస్ సంఘంలో చర్చకు రావలసిన అంశాలనుగూడా ఈ సందర్భంలోనే కార్యవర్గం నిర్ణయం చేయవచ్చు.

భువనేశ్వర్ తీర్మానాల అమలుకు ఎటువంటి చర్యలు గైకొనేటానికి సూచించేందుకు శ్రీ గేల్ అధ్యక్షతను ఒక ఉప సంఘం నియమించబడింది. ఆ ఉపసంఘం నేడు సమావేశమై, ఈ వ్యవహారంపై శ్రీ మొరార్జీ, శ్రీ ఎస్. కె. పాటిల్, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు అభిప్రాయాలు సేకరించింది.

వీరి నివేదిక ఈ నెలాఖరు అంటానికి సిద్ధం కాగలదనుకుంటున్నారు.

అబ్దుల్లా ధోరణిపై రాజ్యసభలో విమర్శ

కఠిన వైఖరి అవసరమని ప్రభుత్వానికి సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 : భారత అఖండత్వానికి షేక్ అబ్దుల్లా తెచ్చిపెట్టిన సవాలు పట్ల ప్రభుత్వం దృఢ కఠిన వైఖరి అవలంబించవలెనని నేడు రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులిద్దరు శ్రీ ఏ. బి. వాజ్‌పాయ్ (జనసంఘం), శ్రీ ఏ. డి. మణి (స్వతంత్రుడు) కోరారు.

కేటాయింపుల బిల్లుపై చర్చలో ఎక్కువగా రాజకీయ దృక్పథంతో వారు మాట్లాడుతూ కాశ్మీర్ భారత్ అంతర్భాగమని 17 సంవత్సరాల క్రితమే తేలిపోయిందని, ఇప్పుడు దానిస్థితి మార్చడానికి ఎవరెట్టి ప్రయత్నం చేసినా భారతీయులు సహించజాలరని వక్కాణించారు.

షేక్‌అబ్దుల్లా నెహ్రూను కలుసుకొనబోతున్నందుకు శ్రీ వాజ్‌పాయ్ అభ్యంతరం చెప్పలేదు కాని పరిమిత విశేష ఆలోచనను మాత్రం ఆయన వ్యతిరేకించారు.

అబ్దుల్లా ధోరణి మారనంతవరకు లయనకు నెహ్రూ దర్శనమివ్వరాదని శ్రీమణి నొక్కి చెప్పారు. అబ్దుల్లాతన స్వేచ్ఛకు భంగకరంగా ప్రవరిస్తున్నారన్నారు.

భరపరలు, పంటలు, రక్షణ సంసిద్ధత, ప్రణాళికా సంఘం భూమిక, కుటుంబ నియంత్రణం మొదలైన విషయాలు కూడా నేటి చర్చలో ప్రస్తావనకు వచ్చినవి.

బోనస్ కమిషన్ నివేదికపైన శీఘ్ర చర్య తీసుకోవలసిందని మాజీ కార్మికమంత్రి శ్రీ ఖండూభాయ్ దేశాయ్ కోరారు. అనిశ్చిత పరిస్థితివల్ల పారిశ్రామిక రంగంలో అశాంతి ప్రజ్వరిల్లగలదన్నారు.

ధరలుపెరిగి పేద ప్రజలవద్దుం విరగగొట్టుతున్నవి ప్రొఫెసర్ రత్నస్వామి (స్వతంత్ర పార్టీ), శ్రీ ఎమ్. పి. షా (కాంగ్రెసు) అన్నారు.

శ్రీ నెహ్రూ చెప్పినట్లు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వ్యవసాయశాఖ తీసుకోనందుకు శ్రీ దేశాయ్, శ్రీ షా నివారం వెలిబుచ్చారు.

భారత్ జలాంతర్గాములు కొన్ని సంపాదించుకోవాలని కొందరుసభ్యులన్నారు.

దేశంలో ఆర్థిక వ్యత్యాసాలు

అనధికారపు బిల్లుపై చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: దేశంలో ఆర్థిక వ్యత్యాసాలను లగ్గించవలసిన అవశ్యకతను గూర్చి శ్రీ బి. పి. యాదవ్ ప్రతిపాదించిన అనధికార బిల్లుపై నేడు అసంపూర్ణమైన చర్చ నడిచింది.

దేశంలో ఈ వ్యత్యాసం 1 : 30 నిష్పత్తిలో వున్నట్లు ఈ బిల్లులో పేర్కొనబడింది.

గ్రామాలలోను, పట్టణాలలోనుగూడా కనీస పోషకత్వం ఆర్థిక కేంద్రీకరణాన్నిగూర్చి శ్రీ యాదవ్ తమ బిల్లుపై ప్రతిపాదిస్తూ ఆందోళన ప్రకటించారు.

గ్రామాలలో జనాభాలో అత్యల్పశాతం చేతుల్లో సేద్యపుభూమి కేంద్రీకృతమైవున్నదని, అట్లాగే పట్టణాలలో కొన్ని వ్యాపార సంస్థలు మాత్రమే రోజురోజుకు అధికంతంలవుతున్నాయని, ఈ కేంద్రీకరణాన్ని అరికట్టాలని ఆయన కోరారు.

రవీంద్రుని గేయాలు: తమిళ అనువాదం

కలకత్తా, ఏప్రిల్ 19 రవీంద్రనాథ్ ఠాగూరు రచించిన 120 గేయాలకు తమిళ అనువాదం నేడిచట శ్రీ ప్రమోదనాథ్ లిపిచేత విడుదల చేయబడినది. ఈ సందర్భంలో ఆయన దీనిచినవారు. శ్రీ శ్రీనివాసరాఘవన్ (తూత్తుకుడి కళాశాల ప్రిన్సిపాలు) తమిళ రచయితల సమాఖ్య అధ్యక్షుడు ప్రత్యేక సభలో ఈ ఆవిష్కరణ జరిగింది.

సంతోషం కావాలా?

అద్భుత హస్తకళలు: బ్రహ్మాండంగా నవ్వించే కొన్నితరం దిల చిన్నకథలన్నీ గొప్పపుస్తకం వెల రూ. 3-50.

జేబిత్తమ్మలు: పరిమళాలు, ఫలాన వస్తువులు, విలువ మందులు ఎన్నో రకాలు సులభంగా చేసే మార్గాలు వెల రూ. 3-50.

శ్రీలక్ష్మి రత్నమాలలు: మీ జాతకాలు, శుభాశుభాలు తెలుసుకోవడానికి వెంటనే వెలువడు కొన్ని అనేక కామామాత్రాలు రూ. 3-50. పోస్టుఖర్చులుతప్ప క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే మీకు కావలసినవి వి. పి. పోస్టులో పంపబడును.

దేశసేవ ప్రచురణలు, ఏలూరు-ఆంధ్ర

మద్రాస్-ప్రభాత్‌లో నేడే చూడండి

జగపతి పిక్చర్స్

ఆత్మబలం

నిర్మాత : రాజేంద్రప్రసాద్

డైరెక్షన్ : పి. మధుసూదనరావు

మహత్‌లాల్ గ్రూప్

పాప్లిన్‌లు

షర్టింగులు

"జెనిత్" క్వాలిటీలో కూడా లభించుచున్నవి.

న్యూ కోరస్ (కోరస్) అహమదాబాద్ • న్యూ కోరస్, సికింద్రాబాద్ • ఫ్రాండర్స్, బొంబాయి ఫ్రాండర్స్ (న్యూ ఢిల్లీ), బొంబాయి • ఫ్రాండర్స్ రేవన్ • పాప్సన్ బొంబాయి • పాప్సన్ (న్యూ యూనియన్) బొంబాయి • సూపర్ కాటన్, సూరత్ • టాప్‌లాల్ ఫైన్, నవసారి.

Alyais MGSP-459-TEL

తప్పక చూడండి!

(అత్యంత ఆకర్షణీయమైన చిత్రం

ఇప్పుడు... పసందైన 5 వ వారం

పబ్లిసిటీ: శేషుమహాల్ - పబ్లిసిటీ: నాజ్ లిటిల్ బిగ్ థియేటర్ - పబ్లిసిటీ: విజయ టాకీస్



దిలీప్‌కుమార్ వైజయంతిమాల నటించిన

ఎస్. ముఖర్జీ నిర్మాత

లీడర్

సంగీతం నౌషాద్

దర్శకత్వం రామ్ ముఖర్జీ

టెక్నికలర్ & ఫిల్మాలయా ప్రొడక్షన్ పూర్ణాంకిత

నాయకులను నడిపించే చాతుర్యం

విజయకుమారి సౌందర్య రహస్యం

"నాచర్మసౌందర్యం కోసం రోజూ లక్స్ వాడుచున్నాను"



లక్స్ టాయిలెట్ సబ్బు సినిమాతారలకు ఇంపుగా వుండేటి సబ్బు

LUX TOILET SOAP

హిందుస్థాన్ లివర్ ఉత్పత్తి

LTS. 177-75 TL

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P.SriRamulu. Phone: Madras:22244 & 21747 Hyderabad: 42703.